★ ఆంధ్రప్రదేశ్ సమైక్యత

★ డా. బూర్గుల రామకృష్ణారావు

★ టంగుటూరి ప్రకాశం పంతులు

★ గ్రామీణ విద్యుదీకరణ

ఆంధ్రప్రదేశ్

డిసెంబరు, 1972 50 పై.

ఆంధ్రకేసరి కథ


కోత మొదలు పెట్టారు —
దొంగలు! దొంగలు!
నలుగురూ లేచి, చుట్టు ముట్టారు —
అల్లరి చిల్లరిగా తిరుగుతున్నా, ప్రకాశం చదువులో మాత్రం ఏ లోపం వచ్చేది కాదు. ఫోర్త్ ఫారం పరీక్ష ప్యాస్ అయ్యాడు —

ఆంధ్ర ప్రదేశ్

సంపుటి : 17 | డిశెంబరు, 1972 | సంచిక : 2
మార్గశిర-పుష్య 1894 శా. శ.

ప్రధాన సంపాదకులు : పెండ్యాల వామనరావు

దేశమును ప్రేమించుమన్నా
మంచియన్నది పెంచుమన్నా
వట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్

సాలు చందా ఆరు రూపాయలు

వెల : 50 పైసలు

రిజిస్టర్డు నెం : 133

రెండవ అట్ట :- } ప్రకాశంగారి జీవితకథ
మూడవ అట్ట :- } బొమ్మల సీరియల్

చివరి అట్ట

సంచికలో

పేజీ

ప్రధాన మంత్రి

పంచ సూత్ర పథకం

సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరాలనూ ప్రజల ఆకాంక్షలనూ, విద్యావకాశాల విషయంలో ఉభయ ప్రాంతాలలోని ప్రజల న్యాయబద్ధమైన ప్రయోజనాలనూ దృష్టిలో వుంచుకుని చేసిన కొన్ని నిర్ణయాలు ప్రధాని పంచసూత్ర పథకంలో పొందుపరచబడినవి.

రాష్ట్రాల సరిహద్దులు చీటికీ మాటికీ మారుస్తూ వుండే దేశాభివృద్ధి కుంటు పడుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజల బాధ్యత మాత్రమే కాదు: అది యావత్ భారత దేశ ప్రజల బాధ్యత కూడా. ఎందుకంటే, యీ రాష్ట్ర భవిష్యత్తు మీద యితర రాష్ట్రాలలోని వ్యవస్థల భవిష్యత్తు ఆధారపడి వున్నది.

సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 16 సంవత్సరాలయింది. లోపాలు ఏవైనా వున్నా, వివిధ రంగాలలో సమగ్రంగా సమైక్యతా భావం ఏర్పడింది. కీర్తిశేషులు సర్దార్ వల్లభాయి పటేల్ అనుసరించి, అమలుపరచిన రాష్ట్రాల సమైక్యతా విధానానికి ప్రాతిపదిక — దేశంలోని స్వదేశ సంస్థానాలను సాధ్యమైనంతవరకు, పూర్వపు బ్రిటిష్ ఇండియా భూభాగాలలో కలిపివేయడమే. జాతి ప్రజల అభీష్టానికి అనుగుణంగా, యీ సంలీనోద్యమంలో సర్దార్ పటేల్ వదలి వెళ్ళిన కార్యక్రమాన్ని పూర్తిచేసి పండిత గోవింద వల్లభ పంత్, సుస్థిరమైన సమైక్య భారత దేశానికి పునాదులు వేశాడు.

సమైక్య రాష్ట్ర పరిధిలోనే సమస్యలకు పరిష్కారం సాధించడంగానీ, అమలు పరచడంగానీ అసాధ్యమేమీకాదు. ప్రధానమంత్రి పంచసూత్ర పథకం ఉభయ ప్రాంతాల ప్రజలను సంతృప్తి పరచడానికి ఉద్దేశించబడింది. మన స్వార్థ ప్రయోజనాల ప్రవాహంలోపడి కొట్టుకు పోతూ ఎంతో ప్రాధాన్యంగల, సుస్థిరమైన, విశాలమైన ఒక ఏక భాషారాష్ట్రాన్ని విభజించి భారత రాజకీయ పటం నుంచి దానిని తుడిచి వేయడం న్యాయంకాదు లోకసభలో ముల్కీ బిల్లు చర్చ సందర్భంగా ప్రసంగిస్తూ ప్రధానమంత్రి యీ అభిప్రాయాన్ని ప్రకటించి, వేలాది సంవత్సరాలుగా తెలుగు ప్రజల సాంస్కృతిక సమైక్యతను గురించి నొక్కి వక్కాణించారు.

ఏదో కొద్దికాలంపాటు మినహా, తెలుగు ప్రజలందరూ చారిత్రకంగా, సాంస్కృతికంగా, సాంప్రదాయికంగా సమైక్యతతో జీవించారు. చరిత్ర కాలప్రమాణాల దృష్ట్యా చూస్తే, ఆ కొద్దికాలం పరిగణించ నవసరం లేనంత స్వల్పమైనది. ఎక్కడ వున్నాసరే వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి గట్టిగా కృషి జరగడం ఒక్కటే అత్యవసరమైన విషయం. భారత ప్రభుత్వం కూడా యీ విషయానికే ప్రాధాన్యం యిచ్చి పనిచేస్తున్నది.

విశాలమైన, సుస్థిరమైన భాషాధారక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడడం భారత రాజకీయ చరిత్రలో ఒక ప్రధానమైన సంఘటన. 1956 నుండి, వివిధ రంగాలలో అతిక్లిష్టమైన సమైక్యతా సమస్యలను పరిష్కరించుకోవడంలోనే కాక, ముందడుగు వేసి, ఆర్థికాభివృద్ధిని సాధించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవంతమైనది. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి మొదలగు అభివృద్ధిరంగాలలో 1956 నాటి పరిస్థితినీ నేటి పరిస్థితినీ పోల్చి చూచినట్లయితే, రాష్ట్రంలో విశేషమైన అభివృద్ధి సాధించబడినట్లు స్పష్టంగా తెలుస్తుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో లభ్యమయ్యే వనరులను, రాష్ట్రం మొత్తానికీ, ఆయాప్రాంతాలకూ ప్రయోజనకరంగా సముచితమైన రీతిలో ఉపయోగించు కోవడం వల్లనే యీ అభివృద్ధి సాధ్యమైంది. గడచిన సంవత్సరంలో యీ అభివృద్ధి మరింత వేగంగా జరిగింది.

నాలుగున్నర కోట్ల తెలుగు ప్రజల భవిష్యత్తు వివిధ ప్రాంతాలమీద పరస్పరాధారకంగా వున్నది. సమిష్టి క్షేమం కోసం అందరూ కలిసిమెలిసి పనిచేసుకోవడం ప్రజలందరి ప్రయోజనాలకు అనుగుణంగా వుంటుంది. తెలుగు ప్రజల ఐక్యతయే వారి బహుముఖాభివృద్ధికి శ్రీరామరక్ష. తెలుగు ప్రజలందరూ ఐక్యంగా వున్న సమయాలలోనే వారి కీర్తి ప్రతిష్ఠలు అత్యున్నత శిఖరాలను అందుకున్నాయనీ, చీలిపోయివున్న సమయాలలో వారి గౌరవప్రాభవాలు సన్నగిల్లినవనే యథార్థాన్ని నిర్ద్వంద్వంగా చరిత్ర ఋజువు చేస్తున్నది.

— పి. వి. ఆర్.



నే నెరిగిన డా. బూర్గుల రామకృష్ణారావుగారు

పి. వి. నరసింహారావు

స్వర్గీయ డా. బూర్గుల రామకృష్ణారావు గారి ౫ వ వర్ధంతి సందర్భంలో వారిని గురించి వ్యాసమేదైనా యివ్వవలసిందిగా మిత్రులు కొందరు నన్ను కోరారు. డా. రామకృష్ణారావు గారి పేరు వినగానే గత స్మృతులెన్నో ముప్పిరిగొని భావోద్రేకంతో నా మనస్సు ఉక్కిరిబిక్కిరై పోతూ ఉంటుంది. నా భావాలన్నింటిని యీ వ్యాసంలో వివరించడం ఎలాగ ? అవన్నీ వ్రాస్తే ఒక పెద్ద గ్రంథమే అవుతుంది. అందుకని లేఖా మాత్రంగా నా భావాలను యిక్కడ పొందుపరుస్తాను.

కీ. శే. డా. రామకృష్ణారావుగారిని గురించి చరిత్రకారులు ఏమి వ్రాస్తారో మనం తేలికగానే ఊహించుకోవచ్చు. "డాక్టరు రామకృష్ణారావుగారు ఫలాన తేదీన ఫలాన గ్రామంలో పుట్టారు. పూనాలోని ఫెర్గూసన్ కాలేజి నుండి పెర్షియన్ భాష ఐచ్ఛిక విషయంగా తీసుకొని పట్టభద్రులయ్యారు. పర్షియన్ ట్యూటరుగ కొంతకాలం పనిచేశారు. తరువాత న్యాయవాద పట్టా పొంది ఫలానా సంవత్సరంలో న్యాయవాదిగ నమోదు అయ్యారు. ఇన్ని సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసారు. ఇన్ని ప్రజా ఉద్యమాలలో ఇన్నిసార్లు సత్యాగ్రహం జరిపి జైలుకు వెళ్లారు. హైదరాబాదు స్టేటు కాంగ్రెసులో వారొక ప్రముఖ నాయకులు. మంత్రిగాను, ముఖ్యమంత్రిగాను, రెండు రాష్ట్రాలకు గవర్నరుగాను పని చేశారు. కొంతకాలం రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. అనేక కమిటీలకు, కమీషన్లకు అధ్యక్షులుగా ఉన్నారు. గుండెపోటువలన 1967 సెప్టెంబరు 14 వ తేదీన కన్నుమూశారు" మొదలయిన అంశాలు వ్రాస్తారు. అవును, చారిత్రికంగాను, కాలక్రమప్రకారంగాను అది అంతా నిజమే. కాని, అంతమాత్రంచేత డా. రామకృష్ణారావుగారి అసలు వ్యక్తిత్వం మనకు అవగతంకాదు.

ప్రతి మానవునిలోను సాధారణంగా ఉన్నదానికంటె ఘనంగా తనను గురించి చిత్రించుకొనే స్వభావం ఉంటూ ఉంటుంది. దానిని గురించి వాని అంతరాత్మ బోధిస్తూనే ఉంటుంది. అయినప్పటికీ తాను చిత్రించుకొన్న ఆత్మచిత్రపు ఘనతను యితరుల ముందు ప్రదర్శించి యితరులకంటె తాను అధికుడ ననిపించుకోవాలనే ఉబలాటం, పెనుగులాట ప్రతినిత్యం ఉంటూనే ఉంది. తత్ఫలితంగా ఒకరినొకరు కించపరుచుకొంటూ తమ శక్తిసామర్థ్యాలను, అమూల్య సమయాన్ని వ్యర్థపరుచుకొంటూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. కాని యిందుకు డా. రామకృష్ణారావుగారి మాత్రం అరుదుగా కనవచ్చే ఒక చక్కని మినహాయింపు అని చెప్పవచ్చు. వారెల్లప్పుడు అన్ని విషయాలు ఆఖరికి తమలోని లోపాలను కూడా ఉన్నవి ఉన్నట్లుగా చెపుతూ ఉండేవారు. ఎంత ఉంటే అంతే. వీసం ఎడు ఎక్కువాలేదు, వీసం ఎత్తు తక్కువా లేదు.

వారి పొట్టితనం కొంతవరకు వారిని మరుగు పరుస్తూ ఉండేదని కొంతమంది అంటారు. కాని అంతకంటె సత్యదూరమైన విషయం మరొకటి లేదని నా భావన. నిజానికి ఒడ్డూ పొడుగూ ఉన్న చాలమందికంటె కూడ వారు అతి చక్కగా గుర్తింపబడుతూ ఉండేవారు. తమ వామన రూపాన్ని గురించి స్నేహపూరితమైన ఎన్నో పరిహాసాలను వారే స్వయంగా చక్కటి భావనిర్లిప్తతతో చెపూ ఉండేవారు. లోగడ మన దేశంలో అమెరికా రాయబారిగా పనిచేసిన ప్రొఫెసర్ గాల్‌బ్రెత్ అసాధారణ పొడగరితనం కంటె డా. రామకృష్ణారావు గారి పొట్టితనం వారిని ఏ మాత్రం మరుగు పరచలేదు. పూర్వపు హైదరాబాదు సంస్థాన ముఖ్యమంత్రిగా ఉంటున్న రోజులలో డా. రామకృష్ణారావుగారు బేగంపేట విమానాశ్రయంలో అరేబియారాజు ఇబన్‌సౌఉద్‌ను పుష్పమాలాంకృతునిగా చేసిన సందర్భంలో అతిథి ఆతిథేయు లిద్దరు పరస్పర సౌజన్య సౌహార్ద్రాలతో ఎటువంటి ఫీటు చేయవలసి వచ్చిందో ఆ వినోదకర దృశ్యం యిప్పటికీ చాలా మందికి జ్ఞాపకముండే ఉంటుంది. అలాగే ఒక విందు సందర్భంలో ప్రొ. గాల్‌బ్రెత్, డా. రామకృష్ణారావుగార్ల ఫోటో తియ్యడం ఫోటోగ్రాఫర్ల కళా

నైపుణ్యానికొక గీటురాయి అయి ఆ సందర్భానికొక చక్కని వినోదాన్ని చేకూర్చింది.

అవసరమైతే విరాట్ రూపం......

వారు గుర్తించబడడానికి, గుర్తించబడకపోవడానికి వారి శరీరాకృతి కారణం కానేరేదు. అంతకన్న గహనమైన దేదో వారి వ్యక్తిత్వంలో ఉండి ఉండాలి. ఏదో నిత్య నైమిత్తికంగా (routine) వారు గుర్తించబడడంకాని, గుర్తించబడకపోవడం గాని జరుగలేదు. అవసరం వచ్చినపుడు వారు అలనాటి వామన మూర్తి వలె ఇంతింతై ముల్లోకాలు ఆక్రమించి తమ విరాట్ రూపాన్ని ప్రదర్శించేవారు. పని పూర్తి అయిన వెంటనే తిరిగి తమ వామన రూపంలో యిమిడిపోతూ ఉండేవారు, మరొక అవసరం వచ్చేవరకు. అందుచేత వారు కావాలని నిరాడంబరంగా తెరమరుగున ఉండడం జరుగలేదు. అసలు రహస్యం ఏమిటంటే చిన్న మూర్తిలో యిమిడిఉన్న వారి బహుముఖ ప్రతిభాయుత మూర్తిమత్త్వం అవసరం వచ్చినపుడు తమ మహోన్నత రూపంలో ప్రదర్శితం కావడం, అవసరం తీరగానే తిరిగి స్వరూపంలో యిమిడిపోవడం అనేది వారి స్వభావంలోనేఉంది. విచిత్రం ఏమిటంటే డా. రామకృష్ణారావుగారి వ్యక్తిత్వపు మహోన్నత శిఖరాలు దాని అగాధపు లోతులలోనే పరిలక్షితమౌతూ ఉండేవి.

న్యాయవాదిగా

న్యాయవాదిగా వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలుండేవి. వారి ప్రాక్టీసు roaring practice అని చెప్పడానికి వీలులేదు. అలా అని వారికి కేసుల కొరత ఎప్పుడూ ఉండేదికాదు. కాని వాటిలో ఎక్కువ కేసులు రాజకీయాలకు సంబంధించినట్టివి. ఫీజు లేనట్టివీను. ప్రజాహిత జీవితం కొందరు న్యాయవాదులకు ఫైలు పెరగడానికి, ధన సంపాదనకు, ఉపకరిస్తే, డా. రామకృష్ణారావు గారి విషయంలో మాత్రం అది తారుమారైంది. వారి వద్దకు వచ్చే క్లయింట్లలో చాలమందికి ఒక రకమైన మిశ్రిత భావం ఉంటూ ఉండేది. డా. రామకృష్ణారావుగారి శక్తి సామర్థ్యాలు, ప్రజ్ఞా ప్రాభవాలలో సంపూర్ణ విశ్వాసానికి తోడు వారు రాజకీయ వ్యక్తత్వలన కేసులమీద ఎక్కువ ధ్యానముంచలేరేమో అన్న అనుమానంకూడా ఆ క్లయింట్ల మనస్సులలో ఉంటూ ఉండేది. నిజానికి రామకృష్ణారావుగారికి కేసును క్షుణ్ణంగా చదివి తయారవడానికి అవకాశమే ఉండేదికాదు. కేసు చేపట్టినప్పుడే వారు విషయమంతా శ్రద్ధగా విని ఆ కేసు తాలూకు ఫైలుయొక్క వెనుక అస్పష్టమైన నోట్సు కొన్ని రేఖా మాత్రంగా వ్రాసిపెట్టుకొనే వారు. అంతే. నిజానికి వాటిని కేసుకు తయారీ అనడానికి వీలు లేదు. కాని కోర్టులో ఆ రేఖామాత్రపు నోట్సే డా. రామకృష్ణా రావుగారి జాజ్జ్వల్య మానమైన ప్రతిభా విశేషంతో ఎదుటి న్యాయవాదుల వాదనా ఘాతములకు దుర్భేద్యమైన కంచు గోడలుగా నిలవడం నేను స్వయంగా చూచాను. న్యాయవాద వృత్తిలోనిష్ణాతమైన సునిశిత మేధా సంపత్తిని వారు ప్రదర్శిస్తున్నారా అన్నట్లుగా ఉండేది వారి అనన్యమైన వాదనా పటిమ.

ప్రోత్సాహం

సీనియర్ న్యాయవాదిగా వారిదొక ప్రత్యేక తరహా. నేను వారివద్ద అందరికంటె జూనియర్‌గా ఉండేవాడిని. కాని తల్లికి తన కడగొట్టు బిడ్డపై ఎటువంటి విశేష మమకారం ఉంటుందో అటువంటి మమకారమే డా. రామకృష్ణారావుగారికి నామీద ఉంటూ ఉండేది. చొరవతోను, నిరాఘాటంగాను, నేను వారి ఆఫీసును ఒక న్యాయవాద కాఫీ పానశాలగా పరిగణించి నాకు కావలసిన కేసులను-ముఖ్యంగా జూనియర్లకు కొరుకు పడని చిక్కు కేసులను-స్వయంగా ఏరుకొని చదువుతూ ఉండేవాడిని. నా యీ చొరవ వారి సీనియర్ గుమాస్తాకు కోప కారణమై ఆయన నామీన కారాలు మిరియాలు నూరుచూ ఉండేవాడు. ఒకసారి రామకృష్ణారావుగారు దానిని గమనించి నా చేష్టపై తమ ఆమోద ముద్ర వెయ్యడం. అంతటితో కారాల మిరియాల ప్రకరణం ముగియడం జరిగింది. అప్పటినుండి మా యిరువురి మధ్య సీనియర్, జూనియర్ సంబంధం పోయి నిష్కాపట్యంతో కూడిన సమాన స్థాయి చర్చా సంబంధం ప్రారంభమైంది. నేను అంచనా వేసుకొన్న దానికంటె ఎక్కువగానే నాలో శక్తి సామర్థ్యాలున్నాయని స్వయంగా గుర్తించ గలిగేలా నన్ను రూపొందించిన డా. రామకృష్ణారావుగారి విశేష నైపుణ్యానికి నే నెల్లపుడూ జోహారు లర్పిస్తూనే ఉంటాను. వారు నాలో పూరించిన ఆ ఆత్మ విశ్వాసమే నాకు శాసన సభలలోను, యితర చోట్లనుకూడ శ్రీరామ రక్షగా ఉంటూ వస్తూంది. ప్రాతః స్మరణీయులైన నా సీనియర్ రామకృష్ణారావుగారి విశిష్ట వ్యక్తిత్వ మట్టిది.

రాజకీయాలలో వారి సమ్యక్ దృష్టి కోణం సంకుచిత సైద్ధాంతిక అరలకు తావివ్వలేదు. వారు పుట్టింది జాగీర్‌దారీ కుటుంబంలో అయినప్పటికి వారు పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో తరతరాల నుండీ వస్తూ ఉన్న జాగీర్‌దారీ వ్యవస్థను రూపుమాపడానికి వెనుకాడలేదు. వారి స్నేహ కోటిలో పెద్ద పెద్ద భూస్వాములు చాలమంది ఉండేవారు. అయినప్పటికిని వారు పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో దున్నేవానికి భూమి హక్కు నిచ్చే కౌలుదారీ చట్టాన్ని తయారుచేసి, దేశంలో సమాజవాద వ్యవస్థకు మార్గదర్శకులైనారు. ఆ చట్టాన్ని అమలు పరచడానికి వారు ఎంపిక చేసిన జిల్లాలో ఎక్కువగా నష్టపోయిన భూఖామందులు వారి బంధువులూ, రాజకీయ సహచరులే.

పూర్వపు హైదరాబాద్ సంస్థాన విచ్ఛిత్తి తన రాజకీయ ప్రాబల్యానికి స్వస్తివాచకం పలుకుతుందని వారికి ముందే తెలుసు. అయినప్పటికీ వారు సంస్థాన విచ్ఛిత్తిని ప్రతిపాదించి, సమర్థించడమే కాకుండా తద్వారా చతుష్కోటి ఆంధ్రుల ఏకీకరణకు విశాలాంధ్రావతరణకు ప్రధాన కారకులైనారు. తనకు నష్టం యితరులకు మేలు చేకూర్చే నిర్ణయాలు తీసుకొంటూ తన రాజకీయ జీవితాన్నంతా ఆత్మ పరిత్యాగానికి, చివరకు సక్రియ రాజకీయాలనుండి తన నిష్క్రమణకు దారితీసే పరిస్థితులకు పీఠికవలె అంకితం చేసుకొనే రాజనీతి విశారదులు బహు అరుదు. రామకృష్ణారావుగారు ఏ నిర్ణయం తీసుకొన్నా దానిని అన్నివిధాలైన జాగ్రత్తలతోను, మంచి వ్యవహార దక్షతతో తీసుకొనేవారు.

ఒకసారి నిర్ణయం తీసుకొన్నారంటే ఆరు నూరైనా దానిమీద స్థిరంగా నిల్చేవారు. ఇదీ డా. రామకృష్ణారావుగారి సంక్షిప్త రాజకీయ చరిత్ర.

సౌజన్యానికి మారుపేరు

వారి విశిష్ట వ్యక్తిత్వానికి సంబంధించిన మరో ముఖ్యాంశం ఉంది. గత తరంలోని అన్ని సుగుణాల మూర్తిత్వమే శ్రీ రామకృష్ణారావుగారు. శరాఫత్ అంటే సౌజన్యానికి మారుపేరే వారు. మతదురాభిమాన్ని పెంపొందిస్తూ రాజ్యమేలుతున్న నాటి నిజాంకు బద్ధ వ్యతిరేకి అయినప్పటికినీ రాష్ట్రంలోని ముసల్మానులందరికీ వారు పరమమిత్రులు, ఆప్తులూను. అతి నిరాడంబరముగా వారు మతాతీతస్థితిని పాటించేవారు. వారి డ్రాయింగు రూం ఒక సంస్కృతీ ప్రదర్శనశాలలా ఉండేది. నాటి హైద్రాబాద్ ప్రభుత్వ పెద్దలు, కుచ్చుటోపిల మౌల్వీలు, గడ్డాల ముల్లాలు, తలపాగాల పండితులు, మహామహోపాధ్యాయులు, గాంధీ టోపీల వారు, ఖద్దరుధారులు, అధునాతన టెరిలిన్ యువకులు_ఒకరేమిటి, అన్ని రకాలవారు, వారిని ఆహ్వానించడానికి అక్కడ హాజరు అయేవారు. ఒక్కమాటలో చెప్పాలంటే డా. రామకృష్ణారావుగారు మూడు విభిన్నతరాల చివరి వారధిలా కన్పించేవారు. ఇంతటి విశాల వ్యక్తిత్వంతో వారు ఆనాటి ప్రజాజీవితాన్ని తీర్చిదిద్దారు.

నాటి హైదరాబాద్ రాష్ట్ర శాసనసభలో శాసనసభా నాయకులుగా వారు సునిశితమేధ, పరిమార్జిత భాష, వ్యవహార దక్షతలను మేళవించి ఏర్పరచిన ఉన్నత ప్రమాణాలను, నేటికి_ముఖ్యంగా యీ రోజులలో_ఎంతో గౌరవంతో చాలమంది స్మరించుకొంటూ ఉంటారు. అవసరమైనపుడు వారు ప్రత్యర్థులను చీల్చి చెండాడేవారు. కాని అలా చేయడంలో ప్రత్యర్థులనుండి రక్తపుబొట్టుమాట అలాఉంచి, ఒక్క కన్నీరుబొట్టు పడడంగాని, వారి హృదయాలకు రవ్వంత నొప్పి తగలడంగాని జరిగేదికాదు. పార్లమెంటేరియన్‌గా డా. రామకృష్ణారావుగారి అద్వితీయ కళాకౌశలమట్టిది.

బహు భాషావేత్త

వారు చాల ప్రతిభావంతులైన భాషావేత్తలనే విషయం అందరికీ తెలిసినదే. వారు చదువుకున్న చాల భాషలు వాటియందలి అభిరుచులచే ప్రయిపేటుగా చదువుకొన్నవే. ముఖ్యమంత్రిగా ఉంటున్న రోజులలో డా. రామకృష్ణారావుగారు ప్రతిరోజూ అర్థరాత్రివరకు ఆఫీసుఫైళ్లు చూచుకొని, ఆ తర్వాత నమ్మశక్యంగాని ఉత్సాహంతో సంస్కృత ప్రాచీన కావ్యాలు చదవడంలో ఎలామునిగి పోయేవారో నాకిప్పటికీ స్పష్టంగా జ్ఞాపకం ఉంది. బహుముఖ ప్రతిభావంతులైనప్పటికీ, డా. రామకృష్ణారావుగారు ప్రధానంగా సాహితీ జగత్తుకు చెందినవారని నా నమ్మకం. ఇది చాల వింతగానే తోచవచ్చు. ఎందుకంటే వారి సాహిత్యవ్యాసంగం జరుగవలసినంత ఎక్కువగా జరుగలేదు.

బహుముఖ ప్రజ్ఞతోవచ్చిన చిక్కేయిది. డా. రామకృష్ణారావుగారు ముట్టని, పెంపొందించని క్షేత్రం ఏదీలేదంటే అందులో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. కాని ఏం లాభం? ఏ సాహిత్య క్షేత్రానికైతే వారి సునిశిత మేధాసంపత్తి ఎక్కువ అనుకూలంగా ఉండేదో, ఆసాహిత్య క్షేత్రంలో చెప్పుకోదగ్గ రచనలు చేయడానికే వారికి అవకాశం కలుగలేదు. రాజకీయవేత్తగా కూడ వారు తమ కాలంనాటి అంటే దేశచరిత్రలో చాల ప్రధానమైన, ఉత్తేజకరమైన దశాబ్దాలకు సంబంధించిన స్మృతులను గ్రంథస్థం చేసి ఉండవలసింది. నాబోటి హితైషులెంత చెప్పినప్పటికీ వారా పనులు చేయలేకపోయారు. ఆ విధంగా వారు తమ జీవిత కాలంలో ఎంతో విలువైన పనులు చేసినప్పటికీ, చేయకుండా వదిలివేసింది కూడ అంతకన్న ఎక్కువ విలువైనదే అని నా అభిప్రాయం. ఎందుకంటే ఆ పనులు చేయడానికి యితరులెవరికంటె కూడ వారే మిక్కిలి సమర్థులు. ఇందుకు నేనూ, నాలాగే యితరులు చాలమంది కూడ ఎప్పుడూ బాధపడుతూనే ఉన్నాం.

వారి ఔదార్యం, ఉపకారబుద్ధి ఎంతవరకు ఉండేదంటే, ఒక్కొక్కపుడది ఒక దోషంగా పరిణమించేది. అసాధ్యమైన కోరికలు కోరినపుడు కూడ వారు నెమ్మదిగా నచ్చచెప్తూ ఓపికగా చాలసేపు కూర్చొనేవారు. అపుడు వారి స్థానంలో మరొకరెవరైనా ఉండిఉంటే ఒక్క చీదరింపుతో దానిని వెంటనే పరిష్కరించి ఉండేవారు. కాని డా. రామకృష్ణారావుగారి ఔదార్యం అలా చేయనిచ్చేదికాదు. వారి ఉదార ప్రకృత్తి వలన న్యాయముగా ఎక్కువ ధ్యానముంచవలసిన పనులకంటే, శక్తిని, సమయాన్ని వ్యర్థపరిచే పనులకు అపుడపుడు వారు ప్రాధాన్యమివ్వడం జరుగుచుండేది. ఏమైతేనేమి? వారావిధంగా మలచబడ్డారు. అది అంతే.

ఉపకారశీలి

డా. రామకృష్ణారావుగారిది పెద్ద కుటుంబం. ఆ కుటుంబానికి వారొక ఆత్మీయులైన తండ్రి. ఆ కుటుంబానికే కాదు, ప్రతిచోటా ఆత్మీయుడైన తండ్రిగానే ఉంటూ ఉండేవారు. వారు ఎక్కడైనా బయలుదేరితే దారిలో వారిని ఎవరైనా ఎక్కడైనా ఆపి కష్టసుఖాలు చెప్పుకోవచ్చు అందుచేత వారు ప్రతిదానికి ఆలస్యంగా రావడానికి పేరుబడ్డారు. అయినప్పటికీ మిత్రులు, సహచరులు, ప్రజలుకూడ ఎంతో ప్రేమతోను, ఓర్మితోను, గంటల తరబడి వేచిఉంటూ ఉండడం, వారు రాగానే_"సోదర సోదరీ మణులారా; నేను అలవాటు ప్రకారం నేడుకూడ ఆలస్యంగానే వచ్చాను" అంటూ ఉండడం పరిపాటి అయిపోయింది.

వారి సామాజిక యాత్ర ఎప్పుడూ సాఫీగా జరుగలేదు. రకరకాలైన ఒడుదుడుకులను వారు ఎదుర్కొనవలసివచ్చేది. చాల సందర్భాలలో విపత్కర పరిస్థితులు సేనావాహినిలావచ్చి చుట్టుముట్టేవి. అయినప్పటికీ వారు చలించేవారుకాదు. మనస్థైర్యాన్ని సమచిత్తతను వారు ఎన్నడూ విడనాడేవారుకాదు. విజయాలు లభించినప్పుడు సంతోషంతో ఉప్పొంగనూ లేదు కష్టాలు సంభవించినపుడు అధైర్యంతో క్రుంగిపోవనూ లేదు. స్నేహితులు ద్రోహం తలపెట్టినప్పుడు కాని, ప్రత్యర్థులు దూషించినపుడుగాని వారనేదల్లా ఒకటే_"సరే_అవన్నీ ఆటలో ఉండేవేగా" అని

డాక్టరు రామకృష్ణారావు గారిని గురించి ఎంతైనా వ్రాయవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే వారు పూర్ణపురుషులు. ★

ప్రకాశం గారితో నా అనుభవాలు

స్వామి సత్యప్రకాశ్ ఉదాశీన్

పరిచయకర్త : సత్యం శంకరమంచి

సత్యం : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి శతజయంతి వుత్సవాలు యిపుడు దేశమంతటా జరుగుతున్నాయి కదా, మీరు ప్రకాశం పంతులు గారితోటి ఒక ఇరవై సంవత్సరాలపాటు వారి సహచరులుగా వుండి వారు చేస్తున్న, చేసిన వుద్యమాలనన్నీ ప్రత్యక్షంగా వీక్షించారు. వారి యొక్క ప్రతిభా విశేషాలు. దేశభక్తి పూరితమైన వారి కార్యక్రమాల గురించి కొంచెం చెప్తారా ?

స్వామి : చాలా సంతోషమైన విషయం. యీ ఉత్సవాల్లో యీ విధంగా పాల్గొనడం కూడా భాగ్యంగా తలపెట్టేవాడిని. అందులో అనేక ఘట్టాలు యావత్తు ఆంధ్రులనే గాకుండా భారత దేశాన్ని కూడా జలదరింపజేసినవి వున్నాయి. అందుచేతనే 'ఆంధ్ర కేసరి' అనేటప్పటికి, యీనాటికి ప్రజలకి ఆయనంటే యింకా భక్తి విశ్వాసాలున్నాయి. ఆయన అసాధారణమైనటువంటి వ్యక్తిత్వం ఏమిటంటే మహాధైర్యశాలి. మహా సాహసుడు. దాన్ని మించి ఆయనకు త్యాగం అనేది సహజలక్షణం. జీవితం ఆయన చాలా కడు బీదవాడుగా ప్రారంభించాడు. ఆయన చరిత్ర చదివిన వారికి తెలుస్తుంది. తండ్రి ఎప్పుడో చిన్నప్పుడు పోయాడు. తల్లి హోటల్ పెట్టి యీ బిడ్డలను పెంచి, చదువు చెప్పిస్తుంది. అనంతరం ఆయన, హనుమంతరావు నాయుడు గారని – రాజమండ్రి, ఆయన యొక్క ప్రేమచేత, ఆయన యొక్క వాత్సల్యం చేత, రాజమండ్రి వచ్చి చదువుకుని విద్యార్థిగా పైకొచ్చాడు. చిన్నప్పుడు నాటకాలలో చూపించినటువంటి ప్రత్యేకమైన నైపుణ్యం–అందులో ఆయన స్త్రీ పాత్ర వేసేవాడట–చాలా ఆశ్చర్యం వేస్తుంది. ప్రకాశం గారు ఆ వేషంలో ఎట్లా వుంటారో మనం వూహించడం కష్టం, చాలా ఆకర్షణీయమైనటువంటి స్త్రీ పాత్ర. యీ అనుభవాలన్నీ వారికి రాజకీయాలలో బాగా రాణించాయి. విశేషమైనటువంటి పట్టుదల, సాహసమూ, అందులో రాజమండ్రిలో జడ్జిగా వున్నటువంటిది పాశ్చాత్యులు – ఆయన ఫస్టు గ్రేడు ప్లీడరు – అయినా ఏదో ఒక కేసులో ఎప్పియరు అయితే, అవతలవాళ్లు అబ్జక్టు చేశారు. కోర్టులో ఆయన జడ్జి ముందు అప్పియరు అవడానికి అధికారం లేదని...ఆ



కేసు వాయిదా వేయించి అప్పటికప్పుడు ఇంగ్లాండు వెళ్లి బార్ఎట్లా అయివచ్చి–మళ్ళీ అదే కేసులో ఆర్గ్యూ చేశారు.

సత్యం : బావుంది.

స్వామి : నెగ్గారు. అందువల్ల ఆయనకి ప్లీడరీతో వచ్చేటటువంటి ప్రఖ్యాతి ఇంతాఅంతా కాదు. ఒక్క కేసులో నలభై వేలు ఆరోజుల్లో ఆయన ఫీజుపుచ్చుకున్నారంటే మీకు ఆశ్చర్యమేస్తుంది. ఆయనకి ప్లీడరు వృత్తిలో నున్నటువంటి ఆ నైపుణ్యం వున్నదే, చాలామందికి తెలియదు. ఆయన అట్టే మేధావి కాదని, బండ ఆలోచననీ, బండతనమనీ అంటారు. కాదు–చాలా సునిశితమైనటువంటి బుద్ధి. ఆ సమయానికి ఏ విషయాన్ని గ్రహించి ఎలా ప్రదర్శించాలో ఆయనకున్న నైపుణ్యం చాలాపెద్ద వకీళ్లలో కూడా చాలా మందికి తక్కువ. తరువాత హైకోర్టులో ప్రాక్టీసు పెట్టడం–విశేషమైన ధనం ఆర్జించారు– ఆ రోజుల్లో లక్షలు లక్షలు... అంత ఆస్తిపరులు. కాని రాజకీయ జీవితం వచ్చింతర్వాత దాన్ని యావత్తును వొడ్డి, సర్వమూ కూడా అర్పితము అయిపోయి, తనూ తన శరీరమూ, బిడ్డలను లోకానికి వదిలేసేసినటువంటి మహావ్యక్తి–అరుదు.

సత్యం : ప్రకాశం పంతులుగారితోటి మీకు మొట్టమొదటి సారిగా పరిచయం ఎక్కడ కలిగింది ? మీరు వారి సహ

చరులుగా మారిన సంఘటన. కొంచెం వివరించి చెప్తారా.?

స్వామి : ఆ సంగతి నాకే నవ్వొస్తుంది. అదొక అద్భుతమైనటువంటి గారడీ మనిషాయన. యిపుడేదో చెపుతారే. యోగులు చేతో టి యిలా తీసి నోటితో తీస్తారు అలా చేస్తారు. వీభూతి యిస్తారు అన్నట్లు. ఆయన మహత్తేమిటంటే ఆంధ్ర దేశంలోకి కారు వేసుకొని ఆయన వెళ్ళితే ఆయన, వెళ్లినటువంటి ఏరియాలో కేవలం ఆయన చెప్పిన ప్రకారం వచ్చేసేవారు_అపుడు పార్టీతో నిమిత్తం లేదు గాంధీగారి మాట కూడా అపుడు అలా చలామణీ కాలా. అందులో కౌన్సిల్ ఎంట్రీ, కోళ్లలా దెబ్బలాడేటువంటి నోఛేంజర్స్ అలా వుంటే అందరిని ధిక్కరించి ఆరోజున చిత్తరంజన్ దాస్, మోతీలాల్ వీళ్లు సాహసం చేసి పార్టీగా ఏర్పడ్డారు. గాంధీవి కూడా కాదని, ఆ రోజుల్లో జరిగిన ఎన్నికలో కుర్రాళ్లగా జెండాలు పుచ్చుకొని తిరిగామన్నమాట. ఆ తరువాత నుంచి నేను ఆశ్రమ స్వీకారం చేసేవరకు వారితోటి ఆంతరంగికమైన కార్యకర్తగా వున్నాను.

సత్యం : అంటే 1930 నుంచి 1950 దాకా.

స్వామి : 1951 లో ఆశ్రమ స్వీకారం చేసాను. అదికూడా ఒక ఘట్టం చెబుతా. ఆఖరున ముఖ్యమైనటువంటిది ఏమిటంటే ఆంధ్రదేశానికి ఆయన ఎటువంటి నాయకుడు అంటే ఏ ఒక్కరూ ఆయనను కాదనడానికి భయపడేవారు. ఆయన కాదంటే మనం దేశంలో మారమని. మహా నాయకులున్నారు. మహా త్యాగులు నాగేశ్వరావుపంతులు గారు, మహామేధావి పట్టాభి సీతారామయ్యగారు, అంతకంటే త్యాగమూర్తులుగా వున్నటువంటి వారు వెంకటప్పయ్య పంతులుగారు, సీతారామశాస్త్రిగారు ఆరోజుల్లో అంతా మహాయోధులే — బులుసు సాంబమూర్తిగారు. ఏ ఒక్కరుగాని ప్రకాశంగారు చెప్పినది కాదనడానికి ధైర్యం వుండేది కాదు. ఎందువల్ల — ఆయన చెప్పింది యావన్మంది ప్రజాసీకము అంగీకరించేవారు. ప్రజలే నేను. నేనే ప్రజలు అనే విశ్వాసంతో వుండేవారు. అది రాజకీయానికి చాలా పట్టుకొమ్మయై యావత్తు ఆంధ్రదేశం కూడా యీ నాటికి వున్నత స్థితికి రావడానికి ఆయన త్యాగం కారణమని నేను మనవి చేస్తాను. యిహ కొన్ని ఘట్టాలు చెప్పవలసి వస్తే—

సత్యం : ఆయన జీవితమంతా ఒక వుద్యమంలాగా నడిపి ప్రజల సేవకి అంకితం చేశారు కదా. అందులో చాలా విచిత్రమైన—చాలా సాహసోపేతమైనవి అనేకమైన ఘట్టాలు న్నాయి.

స్వామి : ఆయన మొట్ట మొదట అంకితమైపోయి నటువంటిది ప్రకాశం గారి పిచ్చి అని పేరు. గోపాలకృష్ణయ్యగారు అనేవారు 'ఇంగ్లీషు పిశాచి' అని. ఆయనకి ఇంగ్లీషులో పేపరు పెట్టాలని. పేపరుంటే గాని ప్రజానీకానికి సేవ చేయలేమని స్వతంత్రమైన అభిప్రాయాలు దేశానికి కలగాలన్నా, ప్రజలకు కలగాలన్నా పేపరు కావాలన్ని-అందువల్ల 'స్వరాజ్య' పేపరుపెట్టారు. 'స్వరాజ్య' పేపరంటేనే ప్రకాశంగారు. ప్రకాశంగారంటేనేస్వరాజ్యపేపరు. అయితే ఆయనకి వ్యాపార స్వభావం లేదు. మన నాగేశ్వరరావు పంతులు గారిలాగో, పట్టాభి శీతారామయ్య గారిలాగో ఆ భాగంలోటు. అయితే దానికి ఆయన చేసినటువంటిది ఏమిటంటే తన సర్వస్వమూ, తనకుండే వ్యక్తిత్వమూ, తనకుండేటటువంటి ప్రజా పలుకుబడినీ దానికి వినియోగించేవారు. అద్భుతమైన ఘట్టాలేమిటంటే ఆ పత్రికకి దిన దిన గండమూ నూరేళ్ళఆయుర్దాయమూ అన్నట్టు వుండేది. ప్రజానీకము యొక్క అభిప్రాయము ప్రకటించడమూ, ప్రభుత్వాన్ని ధిక్కరించడమూ ఆ పేపరుకు సాటిగా ఎవరూ లేరు. ఆరోజుల్లో ఆపేపర్లు భుజాన వేసుకొని, రైలుస్టేషన్ వెంట, వూళ్ళమ్మట తిరిగి అమ్మడం ఓ గర్వ పడేవాళ్లం మేము కార్యకర్తల్లాగా. యిహ ఆఫీసుకువచ్చి చూస్తే ఖాసా సుబ్బారావు గారు, యింకా కొంతమంది ఉండేవారు యిపుడు శుద్ధానంద భారతి అని యిపుడు సన్యాసిగా వున్నాడాయన. ఆయన కూడా వీళ్లలో వుండేవారు. వీళ్లంతా కూడా బెస్ట్ ఎడిటర్స్, కెపాసిటీ వున్నవాళ్లు ఆయన శిష్యులుగా వచ్చేవారు. వస్తే వాళ్ళకి జీతం వుందా లేదా? ఏం తింటున్నారు? యీప్రశ్న ఆయనకి ఎపుడూ వుండేదికాదు.ఆఫీసు ఎలారన్ అవుతోంది. దీనికి పేపరుకి మెటీరియల్ వుందా? లేకపోతే మిషనరీ ఎంత వుంది? ఆయన వెళ్లి దేశం మీద పడ్డం, డబ్బు పంపిస్తూ వుండడమూ, టెలిగ్రాం మనియార్డరులు కొన్ని వేలు కావలిస్తే_ టెలిగ్రాం మనియార్డర్లు, ఎడిటోరియల్ టెలిగ్రాం చసేవారు. యిక్కడ చూస్తే అద్భుతమైన విషయం ఏమిటంటే ఆయన మీదుండేటటువంటి గౌరవమే కాకుండా దేశభక్తి అట్లా వుండేది. యిప్పటి రోజుల్లోలా ప్రతి దానికీ విలువలు చూసుకుని క్యాష్‌చేసుకునే అలవాట్లు లేవు.

ఆ ఖాసా సుబ్బారావు ముఖ్యంగా చూస్తే యింటి దగ్గర నుంచి భోజనం తెప్పించుకుంటే_లింగరాజుగారని యిపుడున్నాడూ, ఆయన ఆఫీసు మానేజరు. నేనూ కూడా వుండే కార్యకర్తని. మాముగ్గురికీ భోజనం వుందా లేదా అని ఆయన అడిగేవాడు కాదు. ఆయనకు భోజనంవుందో లేదో మాకు తెలిసేది కాదు. అంత గాంభీర్యం. యింటి దగ్గర నుంచి క్యారేజితో భోజనం వస్తే అది సర్దుకు తినేసి వాళ పనివాళ్లు చేసుకొనేవాళ్ళ ఆయనతో కూడా ట్రావెలింగ్‌కి నేను వెళ్లిపోయేవాణ్ణి యికసాయంకాలం 4 గంటలకి పేపరు డిస్‌పాచ్ కావడం. అనేపూచి, అక్కడ రన్‌చేస్తున్న వాళ్లదే. ఆవేళ ఎలా వె లో వెళ్లవలసిందే. అటువంటి ఘట్టాలు లోకానికి

విరుద్ధంగా వుంటాయి. ఆర్థిక శాస్త్రానికి అనుకూలం కాదనుకుంటాం. రెండోది విశేషమైనటువంటి లోటేమిటంటే, ముఖ్యంగా ఆరోజుల్లో ఆయనకున్నటువంటి ధన సహకారం ప్రజానీకం తప్ప ఎక్కువ ధనికులది కాదు. అయితే ఆయన కుండేటటువంటి సాహస ధైర్యాలే నడిపిస్తూ వచ్చాయి. ఆస్తి మాత్రము అస్తమయం అయి హారతి కర్పూరం అయిపోయింది. అందువల్ల రాజకీయాల్లో ఆయన ఎక్కువ దెబ్బతిన్నాడు.

సత్యం : స్వాతంత్ర్యోద్యమంలో ఆయన చూపించిన సాహసం— దాన్ని గురించిన ఘట్టాలేమైనా చెప్తారా ?

స్వామి : ముఖ్యంగా నీలి సత్యాగ్రహంలో వారు చూపిన సాహసం ప్రజానీకానికి సంబంధించినటువంటిది. ప్రజా నాయకుడు అనిపించుకున్నటువంటిది అది. తుపాకులు పెట్టి కాల్చేసి గుఱ్ఱపు రౌతులను పెట్టి తొక్కించి మద్రాసులో చేస్తున్నటువంటి భయానక దృశ్యాల్లో జలియనువాలా బాగ్ లోకి మన ఎరగం. దీనికి ఒకేఒక సాహసం. తానుగా, ఆ వాలంటీర్లు ముందుకు వెళ్లిపోయి ముందుగా నన్ను కాల్చండి అని శాసించారు. ఆ అధికారులు తప్పక ఫైర్ చేయడం తప్ప రెండోది ఏం చేయవలసింది లేదు. కాని ఫైర్ చేయలేకపోయారు. ఆగిపోయారు. అయితే దాని తోటి యిది ఒక పాఠం నేర్పింది—ప్రభుత్వానికి ప్రజానీకానికి ఓ ధైర్యాన్ని యిచ్చింది. ఎవరిని కాల్చడానికి వీలులేదు. ఆరోజున గాంధి గారి యొక్క వుద్యమాన్ని పట్టు జరిగింది కాదది. కాకపోయినప్పటికి కూడా ఆ ప్రజానీకం ఆయనకి అంత హంగు అయ్యారు. అప్పట్నుంచీ ఆయిన ఆంధ్ర దేశంలో కూడ అత్యంతమైనటువంటి ప్రేమను చూరగొన్నారు.


సత్యం : మన ప్రకాశం పంతులుగారు ఆంధ్రరాష్ట్రం కోసం చాలా కాలంపాటు పోరాడి తెలుగువారికి ప్రత్యేకమైన రాష్ట్రం కావాలని ఆయన విశేషమైన కృషిచేశారు. మనం యిప్పుడువున్న ఆంధ్రరాష్ట్రం నిర్మాణానికి వారు చేసిన దాని తాలూకువివరాలేమైనా చెప్తారా !

స్వామి : నిజానికి ఆ కృషి విషయమంలో ఎక్కువ చేసింది బులుసు సాంబమూర్తిగారు. కాని సాంబమూర్తిగారు తానుగా త్యాగమయిపోయాడు ప్రకాశంగారికి—సరెండర్ ఎంతవరకు అంటే సంపూర్ణంగా అంకిత మయి పోయాడు, అటువంటి భక్తి శ్రద్ధలతో ఆయన వుండబట్టి యీ మాత్రం కార్యమన్నా జరిగింది. రాజగోపాలాచారిగారు ప్రత్యర్థి అయిపోయారు. గాంధీగారు ప్రకాశంగారినే అసలు నాయకత్వం కూడద్దూ, మళ్లవలసిందీ, రాజకీయం వదలిపెట్టవలసిందీ అనేటటువంటి స్థితికి వచ్చారు. అది విచిత్రమైన ఘట్టం. ఈ రోజుల్లో నమ్మలేం అది. ఎందువల్లనంటే జైలునుంచి ప్రకాశంగారు వచ్చిన తర్వాత, ఆయనకు ఒక వీక్నెస్ వుంది. ఏమిటీ—అప్పు. ప్రజానీకం ఆయనకు ఏభై వేల రూపాయలు వసూలుచేసి యిచ్చి—యీయన ముఖ్య మంత్రి కావాలంటే అప్పులేకుండా వుంటేనేకాని కాదని సన్మానించి యిచ్చారు. గాంధీగారికి అది కష్టం తోచింది. కొంతమంది ఎవరో వుంటారు కదా, ఎప్పుడూ కథలు చెప్పేవాళ్లు ...పిలిపించి అడిగారాయన ఏమిటిది ? నీవిలా ఎందుకు పుచ్చుకున్నావని అంటే ప్రజలు ప్రేమపూర్వకంగా, కానుకగా యిచ్చారు. యిది కాంగ్రెసు కమిటీతరఫున యివ్వలేదు. యింకోవిధంగా యిచ్చింది కాదు. కాన నువ్వట్లా తీసుకొని వుండవలసింది కాదు అన్నారు. కమిటీ అంతా వున్నారు. పటేలు వాళ్లు అంతా చూస్తున్నారు. ప్రకాశంగారు ఎవరిని లక్ష్యపెట్టే స్వభావంకాదు. వాళ్లు చెప్పిన సలహా బావుంది. కాని పట్టాభిగారు దాని కంగీకరించలా. తమాషా ఏం జరిగిందంటే యీ మద్రాసు ఏక రాష్ట్రంగా వుంది. ప్రకాశం గారిని, రాజగోపాలాచారి గారిని, పట్టాభిగారిని, ముగ్గురు కలసి ప్రభుత్వం ఏర్పాటుచేస్తే బావుంటుందని హైకమాండు సలహా యిచ్చారు. ప్రకాశం గారిలో గొప్ప త్యాగబుద్ధి ఏమిటంటే ఎంత భిన్నాభిప్రాయం వున్నా రాజకీయంగా చటుక్కుని తాను సర్దుకుంటారు. వెంటనే అంగీకరించారు. కాని ఏమంటారు పట్టాభి అన్నారు— పట్టాభి గారంగీకరించలేదు. యిది సర్కస్ కంపెనీయా. పులి మేక ఏకం చేయడానికి కాదన్నారు. రాజగోపాలాచారి గారన్నారు. పట్టాభిగారు సొంతంగా పరిపాలించాలని వుంది వారిని చేయించండి అలా చేద్దాం అన్నారు. తుదకు ఏం జరిగిందంటే అది రాజీలేకపోయింది. తరువాత జరిగినటువంటి రాజకీయాలయొక్క ఫలితమే యీనాడు రాజకీయాల యొక్క స్వరూపాలు.

సత్యం : ప్రకాశం పంతులుగారి జీవితంనుంచి ఈనాడు యువతరం నేర్చుకోవలసిన ముఖ్యమైన విషయాలు.


స్వామి : అది చాలా ప్రధాన విషయమే. ఆయన దగ్గరనుంచి నేర్చుకోవాలీ అంటే నేర్చుకోడం వీలులేనటువంటి విషయాలవి. ఎందుచేతనంటే సహజ లక్షణంగా వున్నటువంటి త్యాగం, ధైర్యమూ, సాహసమూనూ. యివి నేర్చుకుంటే రావు నాటకంలో వేషంలాగా. కాని అలవర్చుకోవడానికి ఆదర్శంగా పెట్టుకుని ఆ పని చేయాలి. ఆయన ఆస్తినిగాని, కుటుంబాన్నిగాని, తన సన్నిహితులను గాని, ఎప్పుడు పైకి తీసుకురావాలని ప్రయత్నం చేయలేదు. ఎటువంటివాడు తనకు దొరికినా సరే వీడు పనికివస్తాడు. ఉద్యమానికి దేశానికి అంటే ఆ విధంగా ఎత్తాడు. వుదాహరణకి మన బ్రహ్మానంద రెడ్డిగారు—నాకు వారితో కలిగినటువంటి పరిచయం

(తరువాయి 27 వ పేజీలో)



నవంబరు 3 వ తేదీన శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభోత్సవం చేశారు

ఢిల్లీలో
ఆసియా 72
ప్రదర్శనం



ప్రదర్శనలో ఆంధ్ర ప్రదేశ్ స్టాలు



ఆంధ్రప్రదేశ్ సమైక్యత రక్షించాలి

వావిలాల గోపాలకృష్ణయ్య

ఓరుగల్లు రాజధానిగా కాకతీయుల వంశంలో రుద్రమదేవి, ప్రతాపరుద్రులు పాలించిన కాలంలో ఆంధ్ర సంస్కృతి, ఆంధ్రుల ప్రాదేశిక సమైక్యత, సాహిత్యం మహోజ్వల దశలో వున్నాయి. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌గా వున్న ప్రాంతం అంతా, ఆనాడు ఆంధ్రుల పాలనలో వుంది. నెల్లూరు నుండి శ్రీకాకుళం వరకు మచిలీపట్నం నుండి ఆదిలాబాదు-జగదల్‌పూర్ వరకు కాకతీయుల చల్లని పరిపాలన విలసిల్లింది.

అటుపై ఈ ప్రాంతం నైజాం వశం కావడంవల్ల ఆంధ్ర జీవితం అంధకారబంధురం అయింది. నైజాం పాలనపై సామంతులు సాగించిన తిరుగుబాటులలో తనకండగా నిలిచిన కుంఫిని దొరలు తమకైన సైనిక వ్యయం క్రింద పరిహారం ఇయ్యమనినపుడు నైజాం చెల్లించలేక ఉత్తర సర్కారుల జిల్లాలను ఒకసారి, టిప్పుసుల్తాన్-ఇంగ్లీషువారల మధ్య జరిగిన పోరాటాలలో తనకండగా వుండి తన రాజ్యాన్ని తన కప్పగించినందుకు అయిన ఖర్చుల క్రింద దత్తమండలాలు ఒకసారి ఇంగ్లీషు దొరల పెత్తనానికి అప్పగించాడు. కాకతీయులనాడు సమైక్యంగా వున్న ఆంధ్రప్రదేశం ఈ విధంగా తరతరాల భేదాలతో విభిన్న వ్యవస్థల క్రింద ఛిన్నాభిన్నం అయింది.

విభిన్న రాజకీయ పాలనలలో తెలుగుజాతి విడిపోయింది

తెలుగు జాతి చీలక లైంది

సర్కారు జిల్లాలలోని ఆంధ్రులు దత్తమండలాలలోని ఆంధ్రులు భూస్వామ్య పాలననుండి సామ్రాజ్యపాలన క్రిందికి పోయారు. ఆర్థిక రాజకీయ విధానాలలో వైవిధ్యం పొందారు. మిగిలిన ఆంధ్ర ప్రజలు ఆంధ్ర భూభాగం–తెలంగాణా ప్రాంతం నైజాం భూస్వామ్య పాలన క్రింద వుండిపోయింది. బస్తరు సంస్థానం జగదల్‌పూర్ రాజధానిగా ఒంటరిగా మిగిలిపోయింది. ఆంధ్ర ప్రజలు, వారి ప్రదేశం ముక్కచెక్కలైపోయింది.

కాకతీయ వంశ పాలనవరకు సాంస్కృతికంగా ప్రాదేశికంగా సమైక్యంగా ఒకటిగా వున్న తెలుగుదేశం ముక్కలు ముక్కలుగా, తెలుగు ప్రజలు ముక్కలు ముక్కలుగా అయిపోయారు. తెలుగు ప్రజల జీవితంలో అగాధాలు దాపరించాయి. ఎవరి పాలన ఆర్థిక విధానం రాజకీయ సంబంధాలు వారివైపోయాయి. హైదరాబాదు సంస్థానంలో నైజాం పాలన క్రింద వున్న తెలుగు ప్రజలు రాజధాని చుట్టు ప్రాంతంలో వున్నా ఉర్దూ రాజభాషగా మహారాష్ట్ర కర్ణాటక ప్రజలతో కలిసి తమ సంస్కృతులు పెంపొందకుండా ఉర్దూ భాషతో ముస్లిం సంస్కృతితో క్రుంగిపోయారు. సర్కారు జిల్లాలు, దత్తమండలాల్లోని తెలుగు ప్రజలు ఇంగ్లీషు రాజభాషగా ఒరియా, తమిళ, కర్ణాటక, మళయాళ ప్రజలతో ఆంగ్లేయుల సంస్కృతితో వుండి క్రుంగిపోయారు. బస్తరు సంస్థానంలో సంస్థానాధీశుడు ఒరియా రాజకుటుంబాలతో సంబంధాలు పెట్టుకోవడంవల్ల ఈ ప్రాంతం మధ్యప్రదేశ్‌కు సంబంధంగా హిందీతో వుండడంవల్ల బస్తరు తెలుగు ప్రజలు తమకొక వ్యక్తిత్వం కూడా లేకుండా అణగి మణగిపోయారు. ఆయా అధికార భాషల ప్రభావంవల్ల, రాజరికం వారి సంస్కృతుల ప్రభావంవల్ల, రాజకీయ వ్యవస్థల విభిన్నత్వం వల్ల తమతమ రాజకీయ అవసరాల, కారణాలవల్ల ఈ విభిన్న ప్రాంతాల సరిహద్దులు పెట్టని గోడలవలె ప్రజలను దూరదూరం చేసివేసినవి. రాజకీయ పాలన ప్రభావం వల్ల సన్నిహితత్వం దూరమైంది. దీనితో కేంద్ర ప్రభుత్వ సంబంధాలు

ఆంధ్రలో తెలంగాణాలో చైతన్యం వెల్లుబుకింది

కూడా ఒకరి కొకరికి లేనందున, కేంద్రం, రాష్ట్రం — అంతా సంస్థానం అవడం వల్ల వారంతా హైద్రాబాదులోనే సరిపోవడం వల్ల. ఆరకి ప్రాంతం బ్రిటిషు ప్రభుత్వం క్రిందవుంటి కేంద్రం ఢిల్లీలో, రాష్ట్రం మద్రాసులోవున్న రాజకీయ వ్యవస్థలోవున్న భిన్నంలు పెట్టని గోడలై సంబంధాలే అవసరంలేకుండా పోయినవి. ఒకరి అధికార భాష ఉర్దూ, మరొకరి అధికార భాష ఇంగ్లీషు. అయి ఎక్కడా సన్నిహితత్వం లేకుండాపోయింది. ఆ విధంగావున్న శతాబ్దాల ఎడబాటు ఫలితంగా ఆంధ్రప్రజల జీవనంలో తీరని లోటుపాట్లు సంభవించాయి. ఆంధ్రులలో పరస్పర ఎడబాటునకు నైజాం నవాబు శాశ్వత పునాదులు వేశాడు.

స్వాతంత్ర్య ఉద్యమ ఫలితంగా ప్రజాస్వామ్య సమాలోచనం ఫలితంగా భారత దేశంలో వెలుగు జాడలు ప్రసరించిన సాంస్కృతిక జీవనానికి విఘాతంగా లార్డ్ కర్జన్ భాష ప్రాతిపదికగా వున్న బెంగాలును మత ప్రాతిపదికమీద రాజ్యపాలన జరుపుటకు పునాదులు వేద్దామని విభజించడంతో భారత దేశంలోని ప్రజానీకాన్ని నిజంగా జాగరితం చేశాడనవలె. వందేమాతరం స్వదేశీ మాతృభాషలతో దేశం జాగరితమైంది బెంగాలు విభజనను త్రిప్పికొట్టి భాషా ప్రాతిపదికమీద మరల బెంగాలు రాష్ట్రాన్ని ఒకటిగా చేయడంవల్ల జాతీయాశయాలు గలవారి ఆశలు సంతరించినవి. 1913లో బ్రిటిషు పాలన క్రిందవున్న తెలుగు ప్రజలు ఆంధ్రోద్యమం ప్రారంభించారు. 1930లో భారత దేశాన గాంధీజీ పూరించిన స్వాతంత్ర్య శంఖారావం ప్రభావంగా 1930లో నిజాం ఆంధ్ర మహాజన సంఘం ప్రారంభించారు.

ఉద్యమాలు

ముస్లిం సంస్కృతి నుండి అధికార ఉర్దూ భాషా ప్రభావం నుండి విముక్తి చెందటానికి యిక్కడ ఉద్యమం ప్రారంభం అయితే అంతకుముందు బ్రిటిషు ప్రాంతంలో ప్రారంభించిన ఆందోళనను ఇంగ్లీషు అధికార భాష ఇంగ్లీషు సంస్కృతి నుండి స్వీయ సంస్కృతుల అభివృద్ధి ఆశయంతో ప్రారంభించారు. బ్రిటిషు ఇండియా ఆంధ్ర ప్రాంతంలో ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమాలు 1920 నాటి రాజకీయోద్యమాలకు ఎలా పునాదులైనాయో, ప్రజలలోనికి చొచ్చుకు పోవటానికి తెలుగు భాష సాధనం అయిందో, మహాపురుషులను సృష్టించినవో, నాయకులను ప్రసాదించినవో అట్లే నైజాం ఆంధ్రోద్యమం–గ్రంథాలయోద్యమాలు దేశభక్తులను, రాజకీయనాయకులను సృష్టించి ప్రజల కందుబాటులోకి తెలుగు భాషను తెచ్చి విస్తృతి పరిచినవి. జాతీయోద్యమ ప్రభావం పెరిగిన కొలది పాలక వర్గాలకు ప్రజలయెడ విశ్వాసం సడలి తమకు కావలసిన వారిని అధికారాలు ఉద్యోగాలకు తీసుకురాజొచ్చారు. పాలకులకు పరమ విధేయులుగా వుండేవారినే ఏరుకొని తీసుకురావడం ప్రారంభం అయింది. ప్రజలకు పాలనలో అధికారం యివ్వవలెనని, ఆంధ్రేతరులను తెలుగు భాష రాని వారిని అధికారాల్లో వుంచవద్దని బ్రిటిషు ఇండియాలోని ఆంధ్రోద్యమం అంటే ఆంధ్రోద్యమాన్ని అధికారాలకోసం, ఉద్యోగాలకోసం ప్రారంభించిన ఉద్యమం అని సంకుచిత దృక్పథం కల్పించటానికి బ్రిటిషు ప్రభుత్వం, అట్టి అధికారాలకుగాని వ్యక్తి జీవనానికిగాని ఆ ప్రాంతానికి వచ్చినవారు అనసాగారు. అందుకే అప్పటి రాయలసీమనాయకులు శ్రీ కేశవపిళ్లెగారు ప్రథమంలో ఆంధ్రోద్యమాన్ని ఈసడించారు. 1920 పల్నాటిఉద్యమప్రభావానికి భయపడిన రెసిడెంట్ ట్రెంచ్ అక్కడనుండి రాజకీయ ప్రభావం వస్తుందేమోనని శ్రీ ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావు గారిని పిలిచి నైజాం ఆంధ్రజన సంఘంకు ఆంధ్ర అనే పేరుమార్చితే తన కభ్యంతరం లేదన్నాడు. కాని ఆంధ్రపితామహులు ప్రతిఘటించారు. ఆ పేరు అట్టేవుంచారు ఇటు సంస్థానంలో కూడా పరిసర జాతీయోద్యమాల ప్రభావం కనబడుతున్న కొలది, కొంత చైతన్యం ముస్లింలలో రావడంతో అందుకు వ్యతిరేకంగా పరరాష్ట్రం నుండి ఉద్యోగాలకు ముస్లింలను అధికంగా బయటవారికి యిస్తున్నారు. స్థానికముస్లింలు కొంత అసమ్మతి ప్రకటించటం జరిగినపుడు. బయటవారు అమాంతంగా రాకుండదని, ఒకవేళ వారు వచ్చినా 15 సంవత్సరాలు యిక్కడే నివసించి వుండాలెనని ఆ విధంగా స్థానికులుగా వుంటాలెనని ఉద్యోగాల సంబద్ధంగా నైజాం నవాబు హైద్రాబాదు సంస్థానంలోని ఉద్యోగస్థులకు ముల్కీ నిబంధనలు 50 సంవత్సరాల క్రితం అంటే 1927 (1338 ఫసలీ అమరదాద్ 18 వ తేదీ) లో జారీచేసారు. అందులో బయటనుండి వచ్చి నివాసం యేర్పడి 15 యేండ్లు వుండి నైజాం సంస్థానంలో ఉద్యోగం చేయగలవారు మరల తమ

ప్రదేశానికి వెళ్తారని అట్లాంటివారికి అవకాశం లేకుండా నైజాం సంస్థానంలో 15 సంవత్సరాలు వుండి ఉద్యోగానికి దరఖాస్తు చేసిన వారు తిరిగి తమ పాత ప్రదేశానికి వెళ్లము అని ధృవ పత్రం వ్రాసి యివ్వాలి అని ఖరాఖండిగా నియమం పెట్టడం జరిగింది. అది స్థానిక ముస్లింలకు సంతృప్తి నివ్వడమే కాకుండా దొరాథారంగా బైటివారినే తేవడం తగ్గింది. అది అన్ని తరగతుల ఉద్యోగాలకు అన్వయింపబడింది. అంటే అపుడు సంస్థానం స్వతంత్ర రాజ్యం క్రిందే వుంది కదా.

రాజకీయ చైతన్యం

నిజాం సంస్థానంలో ఆంధ్రోద్యమ గ్రంథాలయోద్యమాల ఫలితంగా రాజకీయ చైతన్యం ప్రజాస్వామిక భావాలు, ఉద్యమాలు, వికసించి విజృంభించినవి. ఆంధ్రోద్యమం బ్రిటిషు ఇండియాలో కాంగ్రెసు ఉద్యమంగా పరిణతి చెందితే, నిజాం సంస్థానంలో నిజాం ఆంధ్రోద్యమం సంస్థాన కాంగ్రెసుగా రాజకీయ పార్టీగా పరిణతి చెందింది. మహోద్యమాలు నడిపారు. వేలాది మంది త్యాగాలు చేశారు. ఉద్యమాలల్లో ప్రతిఘటనలో బలి అయ్యారు. చివరకు భారతదేశంలో అంతర్భాగంగా నైజాం రాజప్రముఖుడుగా 1948 సెప్టెంబరు నెలలో సంస్థానపు స్వతంత్రం రద్దుఅయి నిజాంసంస్థానం స్వతంత్ర భారత దేశంలో ఒక రాష్ట్రంగా అవతరించింది నిజాం రాజ ప్రముఖుడుగా మిగిలి పోయాడు.

భారతదేశం 1950 జనవరి 26 న రిపబ్లిక్‌గా అవతరణ చెందింది. నైజాం సంస్థానంలోని తెలుగు ప్రజలు మహారాష్ట్ర ప్రజలు, కర్ణాటక ప్రజలు ఎవరి భాషా సోదరులతో వారు కలిసిపోయి నైజాం వ్యవస్థ పోవాలని సాగించిన ఉద్యమములు విజయ మొందాయి. భూస్వామ్య విధానాన్ని భారతదేశంలో తుడిచి పెట్టుటకు తెలంగాణా విప్లవం నాయకత్వం వహించింది. 1950 లో యేర్పడిన హైద్రాబాదు రాష్ట్రంలో ప్రథమముగా ఆదర్శవంతమైన భూసంస్కరణల శాసనం చేయబడింది. ఈ భూస్వామ్య వ్యతిరేక విప్లవం ఫలితంగా, ఉద్యమం ఫలితంగా భూస్వామ్యరాజ్యపాలనే పోవలెనని ఉద్యమం సాగింది. శ్రీ రామానందతీర్థనాయకత్వంలో విశాలాంధ్ర, బృహన్మహారాష్ట్ర, ఐక్య కర్ణాటక ఉద్యమాలు పరిణామంగా ఆయా భాషా ప్రాంతాలలో ప్రజలు – ప్రదేశాలు కలిసి పోవడం నైజాంగిరి రద్దు కావడం చివరకు జరిగింది

ప్రత్యేక రాష్ట్రావతరణం

అప్పటికే శ్రీ పొట్టిశ్రీరాములు ఆత్మ బలిదానంతో, అక్కడి ఆంధ్ర ఉద్యమ ప్రభావంతో 1953 అక్టోబరు 1 వ తేదీ భారత రిపబ్లిక్‌లో భాషా రాష్ట్ర ప్రాతిపదికలు వేయడానికి ప్రథమంగా మొదటి భాషా రాష్ట్రం—ఆంధ్రరాష్ట్రం కర్నూలు రాజధానిగా యేర్పడింది.

ఆంధ్రరాష్ట్రం నిర్మాణంలో దేశవ్యాప్తంగా విస్తరించి ఉజ్వలంగావున్న భాషా రాష్ట్ర ఉద్యమాలు మహారాష్ట్రంలో, కర్ణాటక్‌లో, కేరళలో ప్రజల ఆందోళనవల్ల వెల్లువలైనవి. చివరకు 1956 నవంబరు ఒకటవ తేదీ హైదరాబాద్ రాజధానిగా అప్పటి ఆంధ్ర రాష్ట్రంలోని పదకొండు జిల్లాలతో, హైద్రాబాద్ రాష్ట్రంలోని 9 తెలంగాణా జిల్లాలను కలిపి ఆంధ్ర ప్రదేశ్‌గా నామకరణం చేయడం జరిగింది. ఇది ప్రజల విజయం. భాషా రాష్ట్రాల వాదానికి విజయం. జాతీయ ఉపజాతీయోద్యమాలకు విజయం. కాకతీయుల కాలంలో కలిసి ఉన్న ఆంధ్రులు భారత ప్రజాస్వామిక రిపబ్లిక్‌లో మళ్ళీ కలిశారు.

పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం

భాషారాష్ట్రాల నిర్మాణం రాష్ట్రాలు యేర్పడడానికి మాత్రమే కాదు. ఆ యా భాషలు ఆ రాష్ట్రాలలో అధికారభాషలుగా, బోధనాభాషలుగా అమలు జరిగి సామాన్య జనం కూడా ఆ ప్రజాస్వామ్యంలో అధికారంలోనేగాక నిత్యపరిపాలనలో కూడా సరాసరి భాగస్థులుగా వుండడం అవసరం. అపుడే ప్రజాస్వామ్యం అట్టడుగున ఉన్న ప్రజల రాజ్యం అవుతుంది. అయితే ఆంధ్రరాష్ట్రం యేర్పడి కర్నూలులో ఒక మూడు సంవత్సరాలలో తెలుగు అధికార భాషగా చేయటానికి శాసన సభ తీర్మానం చేయడం జరిగిందే గానీ ఇంగ్లీషుస్థానే తెలుగు పరిపాలనలోకి రాలేదు. ఈ లోగా,

భాషారాష్ట్ర ఉద్యమాల విజయం కారణంగా నైజాం గిరి రద్దయింది

ఆంధ్రప్రదేశ్‌గా, కొన్ని తరాలనాడు నైజాం విభజించిన ఫలితంగా విడిపోయిన ఆంధ్రులు – కాకతీయుల పాలనలో కలిసివున్న ఆంధ్రప్రజల ప్రాదేశిక ఐక్యత – బస్తర్ వగైరాలు వేరైపోయినా – సాధించడం జరిగింది. నిజంగా ఆంధ్రులు మహదానందం పొందారు. భారత రాజకీయ జీవనం ప్రజాస్వామ్యం అయితే దాని సమాజం భాషా ప్రాతిపదిక గల జాతీయ స్వరూపం అనడానికి తగిన పునాదులు వేయటం సాగింది.

తరతరాలు విడిపోయి వుండి చిన్న పాలనల క్రింద భిన్న ఆర్థిక విధానాల క్రింద భిన్న భాషల పాలనలో మిగిలిపోయిన జనం కలిసేటప్పుడు కొందరికి కొన్ని అరమరలు ఏర్పడినవి. వాటిని పరిష్కారం చేసుకోవటానికి ఆనాటి కాంగ్రెసు పెద్దలు – వారేగా అధికారంలో వుండి – పరస్పరం సుహృద్భావం కలిగివుండటానికి ఒక ఒడంబడిక చేసుకున్నారు.

పెద్దమనుషుల ఒప్పందం

ఆ ఒడంబడిక ప్రకారం (1) చిన్న (సబార్డినేట్) ఉద్యోగాలు, 300 రూపాయల జీతం అంతకు లోపుగావున్న జీతాల ఉద్యోగాలు తెలంగాణావారికే యివ్వబడవలెనని, (2) తెలంగాణా శాసనసభ్యులతో ఒక ప్రాంతీయసంఘం వుండాలని తెలంగాణానిధులు తెలంగాణాకు వాడాలని మున్నగు వివరాలతో ఒడంబడిక వ్రాసుకొన్నారు. అది అయిదు సంవత్సరాలు అమలుజరగవలెనన్నారు.

రాజ్యాంగంలో ఉద్యోగాలలో కుల, మత, ప్రాంత విభేదాలుండగూడదని వున్నందున ఉద్యోగాల విషయంలో పార్లమెంటు 1957లో ఒక శాసనం చేసింది. ఈ ప్రాంతీయ, భాషా లింగ బేధాలు వుండకూడదన్న విషయం 1927 సంవత్సరపు నిజాం ఫర్మానాకు అడ్డు వస్తుందేమోనని ఈ ఫర్మానాలోని (1) (ఎ) (సి) (డి) నిబంధనలకు చెందిన (1) జననం (2) తండ్రి (3) తల్లి వగైరాల వల్ల యిబ్బందివస్తుందని నివాసం మాత్రమే వివరిస్తూ హైద్రాబాద్ ప్రభుత్వం ది 9-11-1955 న జి. ఎ. డి. వారు 279 ప్రకటన జారీచేసి దానిని 17-11-55 గెజిటులో ప్రకటించారు. ఈ ఒడంబడిక మొదట 5 సంవత్సరాలు వుండాలన్నారు. ఆ విధంగా పార్లమెంటు శాసనంచేసింది. మరల అయిదు సంవత్సరాలు పొడిగించారు. మరల శాసనాన్నికూడా పొడిగించారు.

ఒడంబడికలోని షరతులు అమలు జరగలేదనేది, దేశంలోవున్న యువజనులలోవున్న నిరుద్యోగం అధికారవర్గంలో రాజకీయనాయకులలో యేర్పడిన పరస్పర వైరుధ్యాలు ఉద్యోగులలో వున్న అసంతృప్తి అన్నీ కలిసి ఒక వేర్పాటు తత్వం అలజడిరూపంలో పెల్లుబికింది. ఇది ఒక వంక సాగుతుంటే ఎవరికి అసంతృప్తి వచ్చినా, వారంతా రాజ్యాంగహక్కులు తేల్చుకుంటామంటూ కోర్టులకు ఎక్కారు. ఈ అలజడి హడావుడి సమయంలోనే ఈ కోర్టుతీర్పులు అయిదురకాలుగా రావడంతో మరింత అసంతృప్తికి దారి తీసింది. ఆవేశాలు పెరిగాయి.

ఇంగ్లీషు మీద మమకారం

ఆంధ్రరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అయి యిప్పటికి 16 సంవత్సరాలు అయింది. ఆంధ్రులకు రాష్ట్రం యేర్పడి 19 సంవత్సరాలు. ఉద్యోగాలు పదవులు మూరాలుగా నడిచిందేగాని ఆంధ్ర ప్రజలకు తమ భాషలో పరిపాలన వచ్చిందనే ఆలోచనకే చోటు లభించలేదు. సర్కారు రాయలసీమ ప్రజలు ఇంగ్లీషునుండి బయటపడి తమ తెలుగు రాజభాషగా వుంటుందని ఆశిస్తే నామకః తాలూకాస్థాయిలో వుందంటారేగాని స్వతంత్రం రాకపూర్వం ఇంగ్లీషు మీదఉన్న మమకారంకన్నా అదేమి దురదృష్టమో స్వాతంత్ర్యం లభించిన తర్వాత ఇంగ్లీషు మీద మరింత మమకారం పెరిగింది. రెండు మూడు సంవత్సరాలనుండి యిది మరింత ఎక్కువయింది. తెలుగు ప్రజానీకానికి తెలుగు రాజ్యంవచ్చినట్లు గుర్తేట్లా ? ఇది ఇటులుండగా హైద్రాబాదు సంస్థానంలో ఉర్దూ నెత్తిన రుద్దారు అని ఆంధ్రోద్యమంనడిపి ఆంధ్రప్రదేశ్‌గా పరిణితిచెందిన తర్వాత ఉర్దూ బదులు ఇంగ్లీషు పెత్తనం చేయడం సాగింది. ఎరగని మిత్రుడికన్నా ఎరిగిన శత్రువునయం అన్న సామెతగా వుర్దూ స్థానంలో ఇంగ్లీషు రావడం సమైక్యతకు సహాయ పడకపోగా భాషారాష్ట్రాల ఆశయమే 19 సంవత్సరాలు

> పెద్దమనుషుల
> ఒడంబడికతో
> తెనుగుజాతి
> చిరకాల వాంఛ
> ఈడేరింది

అయినా అసలు జరగలేదు. ఇంగ్లీషు, దానికోసం వున్న పెద్దలు, భారత రాష్ట్రభాష హిందీకి దగ్గరగా వున్న ఉర్దూ—ఒక తెలుగు జాతి భావ సమైక్యత ఎక్కడ? జాతీయత ఎక్కడ? అందువల్ల ఆంధ్రప్రదేశ్ ఏర్పడినా భావసమైక్యత సృష్టించనందున ఆర్థిక అసమానతలు దినదినం పెరిగి పోవడం వలన ఏ వైపుచూసినా అసంతృప్తి తాండవం ఆడుతున్నది. ఈ పరిస్థితిలో ఆవేశాలు కలిగించే సమస్యలలో పొరపులు లేచి అవి ఉచ్ఛస్థాయికి పోతవి. వాటిని సమన్వయం చేసుకొనడం సమగ్రతకు కృషిచేయడం జరగాలి కదా.

ఈనాడు సుప్రీంకోర్టు తీర్పుఫలితంగా ఉద్యోగావకాశాల శాసనం చెల్లదని చెప్పిన కారణంగా అంతకుముందున్న నైజాం ఫర్మానాయే చెల్లుతుంది అన్నారు. సుప్రీంకోర్టు బెంచి 3–10–72న ఇచ్చినతీర్పువల్ల ఇదివరకు చిన్న (సబార్డినేటు) ఉద్యోగాలవంకే అనువర్తించాలెనని పెద్దమనుష్యుల ఒప్పందం ఉంటే ఈ రోజు ముల్కీ కానివాడు ప్రభుత్వఉద్యోగాల్లో అసలు వుండడానికి వీలు లేదని తేలిపోయింది.

ముల్కీలు కానివారెవరూ తెలంగాణా ప్రాంతంలో వుండకూడదు. అంటే ఆంధ్రప్రదేశ్ రాజధానిలో వున్న ముల్కీ కానివారంతా వెళ్లిపోవలసిందే. వెళ్లిపోతే మరి ప్రదేశ్ ఎట్లా నిలుస్తుంది. అనేది సమస్య. సుప్రీంకోర్టు తీర్పురావటంతో చేయగలిగింది యేమిలేదని అనుకోవలసిన పనిలేదని, పార్లమెంటు ఆ విషయం పరిశీలనచేసి తమకుతోచిన పద్ధతిన నడుచుకోవచ్చునని సుప్రీంకోర్టు జడ్జిమెంటులోనే చెప్పివున్నారు.

ఇపుడు ఆంధ్రప్రదేశ్ ఉనికికి ఒక సమస్యవచ్చింది? ఎంతమంది వీరయోధుల త్యాగాలతో ఎంతమంది మహానుభావుల సేవలతో, ఎన్నో సంవత్సరాల తపస్సుతో సాధించిన ఆంధ్ర సమైక్యత నైజాం ఫలితంగా విచ్ఛిన్నమై అతని తొలగింపుతో యేర్పడిన ఆంధ్రుల సమైక్యత అతను ఏనాడో చేసిన ఫర్మానాతో చీలిపోవలసిందేనా? అట్లెన్నటికి జరుగకూడదు. కోర్టులవారు తమకు అందచేసిన సమాచారంతో ఏమి నిర్ణయంచెప్పినా ప్రజాప్రతినిధులకు ఏమైనా చేయటానికి సర్వాధికారంవుందన్నారు.

సమైక్యత రక్షించాలి

అందువల్ల ఈనాడు పార్లమెంటు ఆంధ్ర సమైక్యతను రక్షించాలె. ఆంధ్ర ప్రజలు రక్షించాలి. 1956 జరిగిన ఒడంబడికను మన్నించాలి. అందులో చెప్పిన విధముగా చిన్న (సబారినేట్) ఉద్యోగాలు తెలంగాణా ప్రాంతంలో 15 సంవత్సరాలు నివాసం ఉన్నవారికే యివ్వవలెనన్నది. అమలుజరుగాలెనని, 4 కోట్ల తెలుగుప్రజలు హైద్రాబాద్ తమ రాజధాని అని, అక్కడ పరాయివారుగా బిక్కు బిక్కు మంటూ వుండడం కాకుండా అక్కడ ఉద్యోగావకాశాలల్లోనూ, విద్యాసము పార్జనలోను. ఇది నారాజధాని అనుకోగల అవకాశం. మనోనిబ్బరం కలగాలి. ఏమైనా ఆంధ్రప్రదేశ్ విచ్ఛిన్నం కారాదు. ఆంధ్రప్రదేశ్ విచ్ఛిన్నం అయితే ఇంకా మిగిలే రాష్ట్రం ఏది? అన్నిచోట్ల భారతదేశంలో భాషారాష్ట్రాలు కావలెనని ఆందోళన చేసినవారు ప్రథములు ఆంధ్రులు, ఆంధ్రోద్యమం. నిజాం సంస్థానంలో ప్రజాఉద్యమాల నిర్మాణానికి పునాది వేసినవి నిజాం సంస్థానంలోని ఆంధ్రమహాసభ ఆంధ్రోద్యమం.

భారతదేశం స్వాతంత్ర్యం సాధించినతర్వాత భాషారాష్ట్రం సాధించిన వారు ఆంధ్రులు. అంతే కాదు భారతదేశంలో రాష్ట్రాలు భాషాధారకంగా యేర్పడ్డానికి మహారాష్ట్ర, కేరళ, కర్నాటక మరి యితర భాషాధారక రాష్ట్రాల సాధనకు మార్గదర్శకులు ఆంధ్రులు. భాషాధారక రాష్ట్రంకాదని బెంగాలు దేశ్‌ను రాక్షసకృత్యాలతో ఆహుతిచేయ ప్రయత్నించితే పాకిస్థాన్ విఫలమయి రాజ్యనిర్మాణానికి మతం ప్రాతిపదికగాదు భాష ప్రాతిపదికఅని రుజువుచేసింది బెంగాలుదేశ్. రాజ్యాల నిర్మాణం భాషాప్రాతిపదికమీద. రాజ్య వ్యవస్థ ప్రజాస్వామ్యం మీద ఆర్థిక విధానం సోషలిజం మీద నిర్మింపబడిన రాజ్యాలు సుస్థిర రాజ్యాలని రుజువవుతున్న రోజులలో ఆంధ్రప్రదేశ్‌ను విచ్ఛిన్నంచేయటానికి ఎవరుపూనుకున్నా అన్యాయం. రాష్ట్రం నాదనే భావన వెనుకబడినందువల్ల రక్షణ లభించిందనే భావన కలిగి నాలుగు కోట్ల ప్రజలు తమ భాషను తమ సంస్కృతిని తమ భావసమైక్యతను సుస్థిరంచేయవలె. జారిన జాతిగౌరవము పునర్నిర్మించుకొని శ్లాఘనీయముగ పాలన చేయవలె.

పార్లమెంటూ

ప్రజలూ

కలిసి

సమైక్యతను

రక్షించాలి

వదలవలసిన తెనుగుదనం

—సోమంచి యజ్ఞన్నశాస్త్రి

ముప్ఫయి సంవత్సరాల క్రితం, ఉద్యోగం వెతుక్కుంటూ పరరాష్ట్రానికి వెళ్ళి అక్కడి వ్యక్తులనీ సంస్థలనీ చూసిన తరువాత, నన్ను అప్పట్నించి, ఇప్పటిదాకా, కలత పెడుతూ వున్న అంశం, మనమూ, మన సంస్థలూ, మన శక్తిసామర్థ్యాలకి తగినంతగా అభివృద్ధిచెందకుండా వుండిపోవడం. తెలుగు సంస్థలు కనుబొమ్మల మీద వెంట్రుకల్లా, ఎదుగూ, బొదుగూ లేకుండా వుంటాయని ఒకాయన చమత్కరించారు. స్వానుభవాన్ని బట్టి ఇది సత్యదూరమే ననిపిస్తోంది. కనుబొమ్మలమీద వెంట్రుకలు, కత్తిరించి, ట్రిమ్ చేస్తే తిరిగి యథా స్థానానికి పెరిగిపోతాయి. తెల్గు సంస్థలకి ఆ మాత్రం ఎదుగు వుండక పోవడం చాలా మంది అనుభవంలో వున్న విషయమే.

కాని తెలుగువాడు చాలా మంచివాడు. స్నేహశీలి, పరోపకారి, అతిధ్యానికి అవధులు లేవు. వాడికి ప్రేమకాని, జాలికాని పుడితే భార్య పుస్తెలు అమ్మి సహాయం చేయగలడు. ఒక్కమాటలో చెప్పుకోవాలంటే. తెలుగువాడు 'చాలా గొప్పవాడు.' అయినా పైకిరాడు. పైకిరాకుండా ఎవరో అపేశారని, ఎవరిమీదనైనా విరుచుకు పడటమో లేకపోతే ఇంట్లోనే కూర్చుని అఘోరించడమో అతనికి అలవాటు. మన అందరి నెత్తిమీద ఎక్కికూర్చున్న బ్రిటిషువాడు పాతికేళ్ళ క్రిందట తొలగిపోయాడు. ఇంట్లో భాగం ఆక్రమించుకున్న, అరవ సోదరుడూ ఇరవై ఏళ్ళ క్రితం తప్పుకున్నాడు. ఇచట మనమే మిగిలాం, మనకి మనమే తుమ్మి దీవించికోవలసిన పరిస్థితిలో వున్నాం. పరాయి రాష్ట్రానికి వెళ్ళినప్పుడు ఇతరులకి ఎంత అవకాశముందో, మనకి అంతే వుంది. నిజానికి ఇప్పుడు ఎవరిని తిట్టడం? ఎవరిమీద కారాలూ, మిరియాలు నూరడం?

భూతద్దం పెట్టి వెతికి మన కర్మకి కర్తలెవరో వెతకడం తెలివి తక్కువ, చేతకానితనం కాదూ? మనం పైకి రాకుండా వుండటానికి కారణాలేమిటో మనమే శోధించి కనిపెట్టి దిద్దుకోవద్దూ? మనల్ని వెనక్కి లాగుతున్న తెలుగు తనమేదో కనిపెట్టి వొదల్చుకోవద్దూ. మన పెద్దలకి కాశీలో కొన్ని ప్రియమైన వస్తువులని వొదలేసి, విసర్జించి, రావడం పరిపాటి. అలా మనమూ కొంత తెలుగు తనాన్ని ప్రయత్నించి వొదిలేస్తే నే మనకి మేలు కదూ? మనం ముందుకి రాకుండా నిరోధిస్తున్న అవరోధాల్లో మొదటిది, కొట్టొచ్చినట్టు కనిపించేది, కించిత్తు ముక్కుమీద కోపం.

కబుర్లు చెప్పుతూ సరసాలాడుకుంటూ వుంటారు. చటుక్కున ఏమిటో పట్టేస్తుంది. ఆహోరాత్రులు నిద్రాహారాలు మాని ఉత్సాహంతో పేక ఆడుతూ వుంటారు. ఏమాటో, ఏచేతో, బెడిసి కొడుతుంది. ముక్కలు కలిపేసి, శిగపట్ల పర్వానికి దారితీస్తారు.

తెలుగువాడిలో అంతర్యం తెలిసి మెలగడం కొంచెం కష్టమని పరాయివాళ్ళు, నిజానికి, మనలో మనవాళ్ళే అనుకుంటారు. తెలుగువాళ్ళతో అట్టే కలవమండీ అని చెప్పుతూ తప్పించుకు తిరిగే తెలుగు పెద్దలు, పరరాష్ట్రాలలో చాలా మంది వున్నారు. స్నేహం ఎప్పుడో అకస్మాత్తుగా తేలిపోవచ్చు. అంతటితో పూరుకోదు. కక్ష ప్రారంభమవడం చాలా సహజం. ఆ పరిస్థితుల్లో స్వంతంగా క్షవరమయి పోయినా, అవతలవాడు దుంప నాశనమయితేనేగాని విశ్రమించడు గదా తెలుగువాడు!

ముక్కుమీద కోపం

మన బోలా తనంలో ఓ భాగం ముక్కుమీద కోపం గొంతుకలోకి తెచ్చుకొని వెంటనే కక్కేయడం. మనజీవితంలో వ్యక్తుల జీవితంలోనూ, సంస్థల పురోగమనంలోనూ కూడా ముప్పాతిక అనర్థాలకి ఇదే కారణం. కోపం దిగమింగుకు, కడుపులో దాచుకోవాలి. మరీ అవసరమైనప్పుడు కాని వెలి రానివ్వకూడదు. శివుడు గరళం మింగి కడుపులో దాచినట్టు, మనమూ కోపం దిగమింగి వ్యవహరించడం అలవాటు చేసుకోవాలి. అప్పుడుగాని నలుగురితో కలిసి మెలిసి పని చెయ్యడం కుదరదు బాగుపడాలంటే వొదలవలసిన తెలుగు తనంలో ముక్కు మీద కోపం మొట్టమొదటిది.

తెలుగు నాట సన్మాన సభలు, బిరుదు ప్రదానాలు, చాలా జాస్తి. ఏ శాఖలో ఎవరు ఏ కొంచెం ప్రతిభ చూపించినా, వారిని సమావేశాల్లో సత్కరించి, మాటల ప్రవాహాల్లో ముంచెత్తి ఆకాశాని కెత్తెయ్యడానికి వెనుదియ్యరు. రంగ సూర్యులూ, అభినవ సరస్వతులూ, తెలుగు రాష్ట్రంలో వున్నంత మంది మరే రాష్ట్రంలోనూ లేరు. ఆహా! తెలుగువారికి ప్రతిభ

కనిపెట్టి సత్కరించడంలో ఎంత ఉత్సాహం! తెలుగు గడ్డలో పుట్టిన మనిషికి ఎంత ప్రోత్సాహం లభిస్తుంది? ఎంత అదృష్టవంతులు వాళ్ళు అనిపిస్తుంది పరాయివాళ్ళకి. కాని మనకు తెలుసు. తెలుగు గడ్డలో పుట్టి పెరిగిన ఏ ఒక్కడూ సత్యంగా పైకి రాలేదు రాడు. తల కొంచెం ఎత్తగానే బొప్పెలు కప్పేలా మొట్టికాయలు తగులుతూ వుంటాయి. ఆ దెబ్బలకి కిందికి అణగారిపోతూనే వుండాలి. తెలుగువాడు నిజంగా పైకి రావాలంటే "చచ్చి" అన్నా పోవాలి. అథవా రాష్ట్రం విడిచిపెట్టి పైకిపోవాలి. రాష్ట్రంలోనే పెరిగి, ప్రతిభావంతుడయి, ఆ స్థానం నిలుపుకోడానికి ఎవడూ నోచుకోడు. లోకం సృష్టించిన బ్రహ్మ స్వయంగా దిగివొచ్చినా, తెలుగువాడై ఈ కార్యం సాధించలేడు.

ఈ పరిస్థితికి కారణం తెలుగువాడిలో నఖశిఖ పర్యంతం జీర్ణించిపోయిన ఓర్వలేనితనం, ఈర్ష్యేనని నా నమ్మకం. సహృదయుడు, విశాల హృదయుడు, పరోపకారి, తెలుగువాడికి ఈర్ష్యేమిటనిపించవచ్చును. కాని ఇది ప్రతివాడి జీవితంలోనూ, సాక్షాత్కరించిన, కాదనలేని సత్యమే. తెలుగుదేశంలో అరమరికలు, మినహాయింపులు లేకుండా, పూర్ణహృదయంతో "ముందుకు రండి" అని ఆహ్వానించేది ఒక్క జట్కా బండీవాడేనని శతావధాని చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు ఏనాడో చమత్కరించారు. ఇప్పుడు జట్కాలుపోయి, సైకిలు రిక్షాలు రావడం వల్ల ఆ మాత్రం ప్రోత్సాహము లభించడం కరువయిందా అనిపిస్తోంది. ఎవడైనా పైకి వొస్తూవుంటే, ఏడిశాడు, వాడికేం తెలుసు. ఎవరినో వలలో వేసుకుని లేకపోతే 'మేపి' పైకి వొస్తున్నాడని చప్పరించెయ్యడం ఈ అసూయలో ప్రథమ ఘట్టం. ఒక మూల సన్మాన సభ జరుగుతూ వుంటుంది. మధ్య మధ్య మాత్రం 'ఏడిశావు' అఘోరించు, కొయ్యకు అన్న వ్యాఖ్యానాలు వినిపిస్తూ వుంటాయి.

తెలుగు తెగులు

మనకంటె మన పక్కవాడు పైకి వెళ్ళిపోతే మనం కుంగి దిగజారిపోయినట్టేరోయ్ అని ఏడుస్తాడు హాస్యబ్రహ్మ భమిడిపాటి కామేశ్వరరావుగారు వ్రాసిన 'ఎప్పుడూ ఇంతే' నాటికలో ఓ పాత్ర. ఇదీ నిజమైన తెలుగు తెగులని వారి ఉద్దేశం. నిత్య జీవితంలో మనకి అనేక నిదర్శనాలు. ఎవడో పైకి వొస్తున్నాడు. దాని వల్ల మనకి ప్రత్యక్షంగా జరిగే హాని ఏమీలేదు. అయినా మనలో తహ తహ పుట్టుకొస్తుంది. కడుపులో చెయ్యి పెట్టి కలిపేసినట్లు అవుతుంది. బుర్ర తిరిగిపోతుంది. పక్కవాడు పైకొస్తే మనం ప్రత్యక్షంగా దిగజారిపోయినట్లేనన్న ఊహ లేదా భ్రమ, పెను భూతంలా పట్టుకుంటుంది. మరో రాష్ట్రంలోనయితే ఇది వాడితో బాటు మనమూ పైకి రావాలన్న పట్టుదల పుట్టించి కృషికి పురికొల్పుతుందేమో కాని, ఈ భావన తెలుగు దేశంలో మాత్రం అత్యాచారాలకే ముందుకి నడిపిస్తుంది తెలుగువాడిని. తను పైకి రావాలన్న ధ్యాసే వుండదు అప్పుడు తెలుగు వాడికి. పక్కవాడిని తనకంటె నాలుగు అంగుళాలు కిందికి దిగలాగుతే, తను పైనే వున్నట్లేగా. అదీ పురోగమనమేగా. కనక ఇక పక్కవాడిని దిగలాగడానికి వినియోగమవుతుంది కృషి అంతా— ఆంధ్రదేశంలో సాధారణంగా జరుగుతున్న మహాకృషి అంతా యిదేననిపిస్తుంది. ఎవరి మటుకు వారు శక్త్యానుసారం ఒకరినో ఇద్దరినో కిందికి దిగలాగడంలో నిమగ్నులై వుంటారు. 'తాము స్వతహాగా పైకి రావడానికిగాని, మరొకరిని పైకి తీసుకురావడానికిగాని అవకాశమేదీ? రాజకీయాల్లోనేగాదు ఇతర రంగాల్లో కూడా కోకొల్లలుగా ఉదాహరణ లివ్వవొచ్చును.

ఓర్వలేని తనం

ఇవి కేవలం వ్యక్తులకే పరిమితం కాలేదు. సంస్థలు కూడా ఈ పనికే పూనుకుని విచ్ఛిన్నమయి పోతున్నాయి. నిజానికి కొందరు వ్యక్తులేకాదు. కొన్ని సంస్థలు కూడా పరులని కబళించడానికే పుట్టి పెరుగుతున్నాయి. నా ఎరికనే బొంబాయిలో, ఆంధ్ర మహాసభకి పోటీగా మరో సంస్థ వుండేది. దాని కార్యక్రమమంతా ఏ రోజున మహాసభ మీటింగు పెడుతుందో, ఆ రోజునే మరో మీటింగు పెట్టడం, ఎవరినైనా మహాసభ ఆహ్వానిస్తే, ఆ సభ వొట్టి వెధవ సభ, మీరు అక్కడికి వెళ్ళకండి. వాళ్లు గౌరవం చెయ్యలేరు. మీ మీటింగుకు మనుష్యులు రారు అని ప్రచారం చెయ్యడమే. ఇది మహా కలుషితమైన వాతావరణం. ఈ వాతావరణంలో ఏ పుష్పమూ వికసించదు. వాడి నశించవలసిందే. తెలుగువాడి పురోభివృద్ధికి తెలుగుతనంలోని, ఈ ఓర్వలేనితనం, ఈర్ష్యా, గొడ్డలిపెట్టు, దుంపనాశనంచేసే వేరు పురుగు. ప్రత్యేక కృషి చేసి దానిని నిర్మూలించుకుంటేగాని, తెలుగువాడికి, ముందు బ్రతుకు మంచి బ్రతుకులేదు. తెలుగు సంస్థలకి ఎదుగు, పుష్టి లేదు. ఓర్వలేనితనం వొదలవలసిన రెండో తెలుగుతనం.

తెలుగువాళ్ళందరూ ఉప్పుకారం విసర్జించి ధర్మరాజులో, సన్యాసులో అవాలని నా వుద్దేశం కాదు. కాని, అతి సర్వత్ర వర్జయేత్ అన్న సూక్తి అన్వయించుకుని, మోతాదుని మించిన తెగుళ్ళలాటి తెలుగుతనాన్ని వొదిలేసుకు ముందుకు పోగల బాట నిర్మించుకోవాలని నా మనవి.



అప్పరాయ కవీంద్రులు

వర్లపాలెం కుటుంబశాస్త్రి

ఆకులందున నణగి మణగిన
కోకిలవు – నీ కూజితంబులె
గొప్ప కవితగ మెప్పు వడసెను
అప్పరాయ కవీ !!

హాయిగా ముత్యాల సరములు
తీయగా నవగేయ రాజము
లంద జేసితి వాంధ్రవాణికి
అప్పరాయ కవీ !!

తేటమాటల, సూటిగా, వలు
పాట లల్లిన ధాటి:లిగిన
అభ్యుదయ కవితాది మూర్తివి,
అప్పరాయ కవీ !!

గిడుగు పంతులు కృత్రిమాంధ్రికి
పిడుగు – నీవోగాడుగు వైతివి
ఆంధ్రమున వ్యవహార భాషకు
అప్పరాయ కవీ !!

మున్ను వేల్పులు వెన్నడీయగఁ
గొన్న యమృతము కన్న రుచియం
దమలములు నీ అమరవాక్కులు
అప్పరాయ కవీ !!

ప్రజల కన్నను ప్రజల భాషకు
వచ్చినది నీ వలన స్వాతం
త్ర్యమ్ము ముందుగ – అమరజీవీ!
అప్పరాయ కవీ !!

గాంధిజీ రాకకును పూర్వమె
కలలుగంటివి గాదుటయ్యా,
హరిజనుల శ్రేయమ్ము గోరుచు
అప్పరాయకవీ !!

ధన్యుడవు, వైతాళికుడవు, స్వ
తంత్ర, నవకవితా ప్రభాతము
అగిచూపిన వేగుఁ జుక్కవు
అప్పరాయ కవీ !!

మంచి యన్నది పెంచు మంటివి
మనసులొకటై మనుజులందఱు
హాయిగా కృషి చేయుడంటివి
అప్పరాయ కవీ !!

మంచి, గతమున, కొంచమే కద
మఱచి పొమ్మా, జరిగినట్టిది
అనుచు, ముందుకు, నడుగుమంటివి
అప్పరాయ కవీ !!

వట్టి మాటలు కట్టిపెట్టుచు
గట్టి మేల్ తల పెట్టుమంటివి
ఆర్య గుణుడవు, కార్యవాదివి
అప్పరాయ కవీ !!

కొయ్య బొమ్మలు కోరువారికి
కోమలుల సౌరేమి యెక్కును
అనిన సౌందర్యార్థ విదుడవు
అప్పరాయ కవీ !!

స్వార్థమును కొంతైన మానుచు
పరునికొఱకై పాటుపడవలె
అనిన జనసేవాభిలాషివి
అప్పరాయ కవీ !!

గొప్పలూరక చెప్పుకొనకయె
కూర్చు యొకమేల్ కొంతమందికి
అనిన సంఘహితైషివయ్యా
అప్పరాయ కవీ !!

మందగించక, ముందుకేగుట
మంచిదని బోధించినాడవు
అగుదువయ్యా ప్రగతి గామివి
అప్పరాయ కవీ !!

గ్రామ్య గ్రంథ గ్రామణి అగు నీ
"కన్యా శుల్కము", కానుకగా, గొని
ఆంధ్ర సరస్వతి ఆనందించెను
అప్పారాయ మహాపురుషా !

(నవంబరు 30వ తేదీ గురుజాడ వర్ధంతి)

ఈ సంవత్సరము ఢిల్లీలో వుండే అసెంబ్లీ సభకు నవంబరులో యెన్నికలు జరుగనున్నవి. అందు కాంగ్రెసువాదులు అధిక సంఖ్యాకులుగా ప్రవేశించి స్వరాజ్యప్రణాళికమును జరుపవలెనని కౌన్సిళ్ళకు కాంగ్రెసు ఆదేశించియున్నది. అసెంబ్లీలో స్వరాజ్య వాదులును, స్వతంత్ర పక్షమువారునుకూడ కలిసి దేశమునకు కావల సిన కనీసపు స్వతంత్ర హక్కులను గవర్నమెంటువారికి తీర్మాన రూపముగా నివేదించిరి. దానినే కాంగ్రెసు కూడ ఆమోదించెను. గవర్నమెంటువారు తగు కాలములో ప్రజల కోర్కెలను సంతృప్తి పరుపని యెడల శాసన సభలలో నుండి స్వరాజ్య పక్ష సభ్యులు లేచి రావలసినదని శాసించినది. ప్రజలలోనికి వచ్చి ప్రచారము చేసి, యింక నెక్కువ సంఖ్యలతో కాంగ్రెసు సభ్యులు శాసన సభలలోనికి పోయి, తాము నివేదించిన స్వరాజ్య ప్రణాళిక ప్రజల ఆమోదమును పూర్తిగా బడసినదనియు, యింత ప్రజాశక్తి వెనుక గల కోర్కెను గవర్నమెంటువారు తృణీకరింప వీలులేకుండ జేయ వలసినదనియు కాంగ్రెసు తీర్మానించినది. గవర్నమెంటువారు ఆసెంబ్లీ సభ్యుల కోర్కెలను తిరస్కరించిరి. కాంగ్రెసు తీర్మా నానుసారముగ అసెంబ్లీ సభనుండి సుమారు 40 మంది స్వరాజ్య

టంగుటూరి ప్రకాశం పంతులుగారు

—కీ॥ శే॥ శనివారపు సుబ్బారావు



సభ్యులు మిగిలిన కలకత్తా, బొంబాయి, మదరాసు, నాగపురం మున్నగు శాసన సభలలోని స్వరాజ్య సభ్యులు సభలను వదలి లేచి వచ్చిరి. లేచివచ్చుచు దేశము కాంగ్రెసు వెనుక నున్నదని రుజువుచేయుటకు రాబోవు యెన్నికలలో మేము పనిచేయుచున్నా మనియు, ప్రజాశక్తిని నిర్లక్ష్యము చేసి గవర్నమెంటువారు యెంతో కాలము రాజ్యము చేయజాలరనియు స్వరాజ్య పక్షనాయకుడగు పండిత మోతీలాలు నెహ్రూగారు ఢిల్లీ అసెంబ్లీ సభలో చెప్పిరి.

అప్పుడు ఇండిపెండెంటులమని పేరు పెట్టుకొనిన జిన్నా రామచంద్రారావు మున్నగు ప్రముఖులు తమ స్థానములను వదలక అసెంబ్లీలో నింకను గవర్నమెంటువారితో ఉష్కాలాపములు చేయుచుండిరి. ఈ యిండిపెండెంటు పక్షము స్వరాజ్య పక్షము

(ఈ వ్యాసము కీ. శే. శనివారపు సుబ్బారావుగారు 18–8–1926 న పుస్తకరూపములో కీ. శే. టంగుటూరి ప్రకాశం పంతులు గారిని 8 వ నవంబరు 1926 న జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థిగా బలపరచుచు వ్రాసినది.)

చేయుపనికి అసెంబ్లీలో చాల అంతరాయము కల్పించినది. స్వల్ప సంఖ్యాకులయ్యు సమయమునకు గవర్నమెంటు వైపు మ్రొగ్గుచుండుటచే స్వరాజ్య పక్షమువారి కార్యము భగ్నమగుచుండెను.

ఇప్పుడు కాంగ్రెసు కార్యక్రమమును ఆమోదించి గవర్నమెంటువారి ఉద్యోగము నంగీకరింప ఒక తెగకు లోబడి స్వరాజ్య విషయమై గవర్నమెంటువారు రాజీకి వచ్చునంతవరకు సర్కారుగ మాటవరుసగ మహనీయులగు ప్రతినిధులను మనము శాసన సభలకు పంపవలసిన సమయమేతెంచినది. అంతేకాని ఇండియా గవర్నమెంటుతో ముఖాముఖి పోరాడగల ధైర్యశాలురు కావలసియున్నారు.

ఢిల్లీ అసెంబ్లీకి, తూర్పు, పశ్చిమ గోదావరులు కృష్ణా జిల్లాల పక్షమున ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము వారు తమ అధ్యక్షులగు టంగుటూరి ప్రకాశంపంతులుగారిని అభ్యర్థిగా నిలిపియున్నారు. ప్రకాశంపంతులుగారి వంటి నిష్కళంక దేశాభిమాని స్వార్థ త్యాగి, ధైర్యవంతుడు అసెంబ్లీలో నుండుట ఆవశ్యకము. వారు పది సంవత్సరముల నుండియు చేయుచున్న సేవ వోటరు సోదరులకు తెలియవలసిన అవసరమున్నది గనుక క్రమానుగతిని తెలుపుచున్నాను.

ప్రప్రథమముననే జాతీయవాది

1916 సంవత్సరమున హోము రూలు లీగు అను (స్వరాజ్య సమితి) ఆందోళన దేశమునందు బయలుదేరినది. 1916 వ సంవత్సరము శ్రీ దేశభక్త వెంకటప్పయ్య పంతులు, దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగార్లు మున్నగు వారియొక్క నిరంతరాందోళన వలన కలకత్తాలో శ్రీమతి అనిబిసెంటమ్మగారి అధ్యక్షత క్రింద జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము నిచ్చిరి. జాతీయ వాదులగు శ్రీ బాలగంగాధరతిలకు మహారాజు, శ్రీ అరవిందయోగి, దేశబంధు లాలాలజపతిరాయి మున్నగువారి నిరంతరాందోళనమున 1909 లో మార్లేమింటో సంస్కరణలు వచ్చినవి. ఆ సంస్కరణలు సంతృప్తికరముగ లేవని పైన వివరించిన హోమురూలు లీగు ఆందోళనను జాతీయవాదులు 1916 లో లక్నోలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలో లేవదీసిరి.

నూతన సంస్కరణములు

యీ ఆందోళనవల్లనున్ను ఐరోపా మహా సంగ్రామమునందు మన భారతీయులు రమారమి 150 కోట్ల రూపాయలనుచితముగాను మరి 150 కోట్ల రూపాయలు అప్పు పత్రములుగాను వెరశి 300 కోట్ల ధనమున్నూ రమారమి 12 లక్షల మంది సైనికులుగను జేరిరి. సైనికులలో రమారమి 1 లక్షకు పైగా యుద్ధములో చనిపోయిరి. పై సంగ్రామమునందు పైరీతిగ భారతీయులు తోడ్పడినందులకన్ని 1917 మాంటేగు చెమ్సుఫర్డు సంస్కరణ లను (ప్రస్తుత శాసనసభలు) యిచ్చెదమని ప్రకటించిరి. యీ సంస్కరణలు దేశమందెవ్వరికి సంతృప్తికరముగ నివ్వలేదు. అందువల్లనే 1917 నుంచి యీ సంస్కరణలను గురించి దేశీయులు విముఖతను వెల్లడించుట ప్రారంభించిరి. ఈ ఆందోళనలో ప్రకాశంపంతులుగారు జాతీయవాదిగ జేరి దేశసేవకు గడంగిరి.

టంగుటూరు సభ

ప్రకాశం పంతులుగారి జాతీయ తత్వము

1918 ఆగస్టులో గుంటూరునందు శ్రీయుత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి అధ్యక్షత క్రింద అఖిల ఆంధ్ర రాష్ట్రీయ సభ జరిగె. ఆ సభను శ్రీ ప్రకాశం పంతులుగారు వచ్చి జాతీయ వాదుల తరఫుననే సంస్కరణలను గూర్చి మాట్లాడిరి.

బొంబాయి అవసర దేశీయ మహాసభ

1918 వ సం॥ననే ఆగస్టున బొంబాయిలో అవసర దేశీయ మహాసభ శ్రీ హసన్ ఇమాముగారి అధ్యక్షతన జరిగినది. ఆంధ్రులకు రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ యిచ్చిన తరువాత నిదే ప్రథమమున జరిగిన దేశీయ మహా జనసభ గనుక ఆంధ్రులలో ప్రముఖులు కొందరీ సభకు వెళ్ళిరి. ఈ సభకే శ్రీ ప్రకాశం పంతులుగారున్నూ వెళ్ళిరి. ఈ సభలో ఆంధ్రులెట్లు పాల్గొనినది శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు ఆంధ్రపత్రికకు 6 సెప్టెంబరు 1918 లో వ్రాసిన వ్యాసములోని యీ దిగువ అంశములను పొందుపరచుచుంటిని

"ఆంధ్రులలో ముఖ్యముగా సి.ఆర్. దాసుగారి యొక్కయు, తిలకుగారి యొక్కయు ఆవరణ క్రింద జరిగిన సభకే బోయి వారి అభిప్రాయములను గ్రహించి వారితో చర్చించి తమ శక్త్యానుసారము వారికి తోడ్పడిరి. ప్రకాశంగారు తీసికొనిన శ్రమయు జూపిన పట్టుదలయు ప్రశంసనీయము."

యీ వ్యాసములోనే శ్రీ రామదాసు పంతులుగారు శ్రీ మోచర్ల రామచంద్రరావుగారి గూర్చి యిటుల వ్రాసిరి.

"శ్రీ మోచర్ల రామచంద్రరావుగారు మితవాదులగు మన చెన్నపురి వాసులగు గోవింద రాఘవయ్యలు, నటేశన్ గార్లను అనుసరించిరి."

యీ సందర్భము లెందులకు వ్రాయవలసి వచ్చినదన శ్రీ ప్రకాశం పంతులుగారు దేశసేవకు గడంగిన నాటినుండి సంపూర్ణ స్వాతంత్ర్యము కావలెనను జాతీయ వాదులనే అనుసరించుచున్నారని తెలుపుటకే యీ ఉదాహరణ నిచ్చితిని.

రౌలట్ శాసనము

1919 సం॥రము ఫిబ్రవరిని దేశములో జరుగుచున్న స్వరాజ్య ఆందోళనవల్ల ఏవిధమైన విచారణయుగాని ముందుగా తెలుపుట లేక ఎవరినిబడితే వారిని అరెస్టుచేయుటకు వీలుగా నుండేటందులకు "రౌలట్టు" ఆక్టు అనుపేరిట ఒక చట్టము ప్రభుత్వము వారు ఆమోదించిరి. యీ సందర్భములో యీ ఆక్టు అక్రమమైన

దని తెలుపుటకుగాను శ్రీ గాంధీ మహాత్ముడు, తిలకు, సరోజినీ దేవి మున్నగు జాతీయవాదులు దేశమందన్ని ప్రాంతములలోను పర్యటన మొనర్చుచుండిరి. ఇట్టి పర్యటన సందర్భములో శ్రీమతి సరోజినీదేవిగారు చెన్నపురికి గాంధీ మహాత్ముడు వచ్చుచున్నాడని తెలుపుటకున్ను ఆమె సభలు గావించుటకున్ను విచ్చేసిరి. 1919 మార్చి 17 వ తేదీన చెన్నపురిలో సముద్రపు ఒడ్డున గొప్ప బహిరంగసభ జరుగ ఆ సభకు శ్రీ ప్రకాశం పంతులుగారిని అధ్యక్షులుగా నుండమని హిందూ పత్రికా సంపాదకులగు శ్రీ కస్తూరిరంగ అయ్యంగారు కోరగా అధ్యక్షత వహించిరి. వారి అధ్యక్షోపన్యాసమునందు "రౌలటు" శాసనమును తొలగించుటకు ప్రజలు సత్యాగ్రహోద్యమము నుపయోగించవలెనని నుడివిరి. ఆ రోజులలోనే మహాత్మాగాంధీ గారిని బొంబాయి రాష్ట్రము దాట గూడదని ఆజ్ఞయిచ్చిరి. అట్టి ఆజ్ఞ అక్రమమని చెన్నపురిలో సముద్రపుటొడ్డున శ్రీ యస్. కస్తూరి రంగఅయ్యంగారి అధ్యక్షత క్రింద సభ జరుగ శ్రీ ప్రకాశం పంతులుగారు ఆ సభలో స్వాతంత్ర్యమును గూర్చియు మహాత్మాగాంధీగారి పట్ల ప్రభుత్వము వారు జూపిన చర్య బహు అక్రమమైనదనియు గంభీరోపన్యాస మిచ్చిరి.

కృష్ణా మండలం సభ

1919 సం॥ ఏప్రియలు 21వ తేదీన 28వ కృష్ణా మండల సభ గోదావరి తీరమున నున్న కొవ్వూరునందు జరిగెను. ఆ మండల సభకు శ్రీ ప్రకాశం పంతులుగారిని అధ్యక్షునిగా నెన్నుకొనిరి. శ్రీ ప్రకాశం పంతులుగారు నాటి రోజుననే బొంబాయి పట్టణమున జరుగు అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభకు హాజరు కావలసి వచ్చినందుకు బొంబాయి కేగిరి. అందువల్ల ఆ సభకు అధ్యక్షత వహించలేక పోయిరి.

1919 సం॥ అనంతపురం సభ : స్వాతంత్ర్యం

1919 సం॥ ఆగస్టు 23, 24 తేదీలలో అనంతపురంలో జరిగిన ఆంధ్రరాష్ట్రీయ సభలకు వెళ్లి ఆ సభలలో సంస్కరణములను గూర్చియు, స్వాతంత్ర్యమును గూర్చియు మాట్లాడిరి. వారి మాటలలో స్వాతంత్ర్యము కోరుటలో వారు ధైర్యముగా మాట్లాడిన ఆ శక్తిమాత్రమందు పొందుపరచుచున్నాను. "స్వాతంత్ర్య పదమగుటకు గడగడ వణకి నెత్తిమీద పిడుగుపడునని భయపడుట ఎందులకు ? మనకు సంపూర్ణ స్వాతంత్ర్యమే కావలెను."

నెల్లూరు మండల సభ

1919 సం॥న సెప్టెంబరు 20, 21 తేదీలలో జరిగిన నెల్లూరు మండల సభకు అధ్యక్షునిగా నెన్నుకొనిరి.

మదరాసు జాతీయ సభ

1919 సంవత్సరమే నవంబరున మద్రాసులో రాజకీయ ఆందోళన సల్పుటకు అందులకు నిధిని వసూలు చేయుటకు ఏర్పాటు జరిగినవి. ఈ సభలో ప్రకాశం పంతులుగారినే ఆ జాతీయ స్థాయి సంఘసభకు కార్యదర్శిగా నెన్నుకొనిరి.

గ్రంథాలయ సభ

వీరు రాజకీయమునందే గాక గ్రంథాలయోద్యమమునందు కూడ కొంత పట్టు పొందిరి. 1919 సం॥ నవంబరులో చెన్నపురిలో జరిగిన అఖిలభారత గ్రంథాలయ సభలో నెక్కువ శ్రద్ధను తీసుకొనిరి. ఆంధ్ర గ్రంథాలయ సంఘమువారు వీరిని ఉపాధ్యక్షునిగా కూడ నెన్నుకొనిరి.

అమృతసర కాంగ్రెసు

1919 సం॥న శ్రీ పండిత మోతీలాలుగారి అధ్యక్షత క్రింద పంజాబు రాష్ట్రములో అమృతసరమున జరిగిన దేశీయ మహాజన సభకు వెళ్లిరి. ఆ సభలో జాతీయవాదుల పక్షముపెట్టిన "స్వపరిపాలనా" తీర్మానమును కీర్తిశేషులయిన శ్రీ దేశబంధు చిత్తరంజనదాసుగారు ఉపపాదింప శ్రీ ప్రకాశం పంతులుగారు బలపరచుచు నుపన్యసించిరి.

1920లో స్వరాజ్యసమితి తరపున వీరు ఆంధ్రదేశమున కొన్నికొన్ని ప్రాంతములలో పర్యటన మొనర్చిరి. స్వరాజ్యాందోళన దేశమందు అమితోత్సాహముతో జరిగే రోజులలో మితవాదులు కాంగ్రెసునుండి విడిపోవుటయు బ్రాహ్మణ అబ్రాహ్మణ సమస్యయు మనదేశమందు కూడ మొదలిడినది. వీరి పర్యటనములలో ఆన్ని సమస్యలను గూర్చియు 1920 జనవరి 27న రాజమండ్రిలో స్వరాజ్య సమితి రాజధాని సంఘముల పక్షమున గంభీరోపన్యాస మిచ్చిరి. అందుకొన్ని అంశముల నిందు వ్రాసెదను.

దేశీయ మహాసభ ఎల్లరి గౌరవమునకుపాత్రమైయున్నది. అందులకు తిలకు మొదలగు మహానాయకుల త్యాగమే కారణము. దేశీయ మహాసభలో హిందూదేశమందున్న అన్ని పార్టీలవారికి తమ అభిప్రాయములను తెలుపు చోటుగా కాంగ్రెసునున్నది. ఏ పార్టీ వారయినను వారివైపునకు లాగుకొనుటకు అందుండియే ప్రయత్నించ వలయును. ప్రస్తుత సంస్కరణలు ఇంకను మార్పు పొందిననేగాని ప్రస్తుత పరిపాలన చక్కబడదనియే జాతీయవాదుల అభిప్రాయము. బ్రాహ్మణ బ్రాహ్మణేతర సమస్య విషయంలో శాసన నిర్మాణసభలు, బ్రాహ్మణ, అబ్రాహ్మణ, మహమ్మదీయ క్రైస్తవ భేదములకు స్థానముగావు. ఎవరే పదవికి వెళ్లినను దేశాభ్యుదయమునకు పాటుపడ వలసినదే. నిజమగు దేశభక్తులెందు జేసిన భయపడ నగత్యములేదు. పలుకక్షలు వారు నొక్కటిగానే కాంగ్రెసు నందుచేరి దేశాభివృద్ధికి తోడ్పడుదురుగాక!

ప్రకాశంపంతులుగారు అసహాయవాది యగుట మన ఆంధ్రదేశమున జాతీయ వాదులకు మితవాదులకు కూడ నారోజులలో భేదములున్నవని ఈక్రింద వుదాహరణము వల్ల తెలియనగును.

1920 ఫిబ్రవరి 5వ తేదీని రాజమహేంద్రవరములో శ్రీయుత గజవల్లి రామచంద్రరావు పంతులు ఎం.ఏ.గారి అధ్యక్షత నొకసభ జరిగినది. అందు శ్రీ మోచర్ల రామచంద్రరావు పంతులు

గారుఉపన్యసించిరి. అధ్యక్షులగు శ్రీగజవల్లి రామచంద్రరావు పంతులు గారు శ్రీ మోచర్ల రామచంద్రరావుగారి ఉపన్యాసమును గూర్చి సభాంతమునందే దిగువ అభిప్రాయములను వెల్లడించిరి. "శ్రీ మోచర్ల రామచంద్రరావు పంతులు గారు జాతీయవాదులను తూలనాడిరి. మితవాదులను సమర్థించుచూ మాట్లాడిరి. ఆ విమర్శనలు బాగులేవు."

1920 ఏప్రియల్ 18న బెజవాడలో జిల్లా కాంగ్రెసు కమిటీ పక్షమున జరిగిన సభలో శ్రీప్రకాశం పంతులుగారు ఉపన్యసించుచూ దిగువ అంశములను చెప్పిరి. "మితవాదులు, బ్రాహ్మణేతరులు, జాతీయవాదముతో వచ్చే స్వార్థము విసర్జించవలెను. మన కాంగ్రెసులో మనలోని విభేదములను జూచుకుని ప్రభుత్వము వారు మరింత ద్వేషమును మనలో కలిగించి తామే బాగుపడుటకు సదా ప్రయత్నించెదరు. గావున ఐకమత్యమావసరము."

1920 లో మహానంది క్షేత్రమున ఆంధ్రరాష్ట్ర సభలు జరిగిన ఆంధ్రరాష్ట్రీయ సభకు శ్రీప్రకాశం పంతులు గారే అధ్యక్షతను వహించి అధ్యక్షోపన్యాసమునందు సత్వర స్వపరిపాలనము నకై ఆందోళన చేయుట, జన్మస్వాతంత్ర్యమునకు కృషి సల్పుట, హిందూ మహ్మదీయ ఐకమత్యము బ్రాహ్మణ బ్రాహ్మణేతర తగవులుండకూడదనియు, నిమ్నజాత్యుద్ధరణము మున్నగు వాటి నెన్నిటినో గూర్చి వుపన్యసించిరి.

యీ మహానంది మహాసభయే ఆంధ్రుల వ్యక్తిత్వమును ధైర్యసాహసములను వెల్లడి పరచినది. కారణమేమనగా ఆంధ్ర యువకులు ఇప్పటి నేతిబీరకాయ శాసనసభా సంస్కరణల నిచ్చినంత మాత్రమున జార్జి సార్వభౌమునికి అభినందనములీయ గూడదనియు. పంజాబు దురంతరములను మరువ గూడదనియు నాసభలో వెల్లడించిరి. అందుచే తీర్మానమునకు ముఖ్యులు శ్రీ వుసులూరి కోదండ రామయ్యగారై యున్నారు. శాసన సభలో ప్రతిష్ఠంభనలు సలుపవలెనని అప్పుడే శ్రీ డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు వెల్లడించిరి. ఆంధ్రులే దేశమందన్ని ప్రాంతములవారికన్నా ముందంజ అప్పటికే వైచియుండిరి.

యీ ఆంధ్ర సభను గూర్చి ఆంధ్రపత్రిక సంపాదకీయ వ్యాసములో నిటుల వ్రాసి యున్నది. "శ్రీయుత ప్రకాశంపంతులు గారు మహాసభను జయప్రదముగ నిర్వహించిరి. జాతీయ వాదులైన పంతులుగారు నిష్పక్షభావముతో వ్యవహారకార్యక్రమమును జరిపిరి."

1920 ఆగస్టున బెజవాడలో జరిగిన కృష్ణామండల జాతీయ సభకు వెడలి అందు జాతీయతను గూర్చి వుపన్యసించిరి.

1920 సెప్టెంబరున కలకత్తాలో అవసర దేశీయ మహాసభ శ్రీలాలా లజపతిరాయిగారి అధ్యక్షత క్రింద జరిగింది. ఆ సభకు పంతులుగారు వెడలిరి. ఈ సభలోనే సహాయనిరాకరణము శ్రీ మహాత్మాగాంధీగారు తీర్మానముగ తీసికుని వచ్చిరి. మహాత్ముని తీర్మానము నెగ్గినది. 1920 నవంబరున ఇప్పటి నూతన శాసన సభలకు ఎన్నికలు దేశమందు జరుగుట ప్రారంభమైనది. ఆ సభలను ఓటర్లు బహిష్కరింపవలెననియు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను న్యాయవాదులు కోర్టులను బహిష్కరించవలెననియు మున్నగు బహిష్కరణ సూత్రములు కూడా అమలులోనికి తెచ్చిరి. పై సూత్రములననుసరించి శ్రీయుత ప్రకాశంపంతులు, అయ్యదేవర కాళేశ్వరరావు, వున్నవ లక్ష్మీనారాయణ మున్నగు వారల శాసన సభలకు అభ్యర్థులుగా నుండుమనియు, వున్నవారిని వదులుకొని సహాయ నిరాకరణ సన్నాహములో చేరవలసినదనియు నొక ప్రకటన గావించిరి.

1920 అక్టోబరు 23,24 తేదీలలో కొత్తపట్నములో జరిగిన 15వ నెల్లూరుజిల్లా మండల సభకు అధ్యక్షత వహించిరి.

1920 డిసెంబరున నాగపురమున సహాయ నిరాకరణమును సిద్ధపరచుటకు కాంగ్రెసునకు వెడలిరి.

న్యాయవాది వృత్తిని వదులుట: ఇతర రాష్ట్రములందు సహాయనిరాకరణ ప్రచారము

1921 జనవరి 21 వ తేదీ శుక్రవారమున చెన్నపురి సముద్రపుటొడ్డున విద్యార్థులు విద్యాశాలలను బహిష్కరించవలెనని ఒక గొప్ప సభ జరిపిరి. ఆ సభకు శ్రీ ప్రకాశంపంతులుగారినే అధ్యక్షునిగా నెన్నుకొనిరి. అధ్యక్ష పీఠము నలంకరించుచూ ఇప్పటి రోజులలో ఆచరణ పురుషులు కావలెను. గావున నేను నా న్యాయవాదవృత్తిని, నేటితో విసర్జించెదనని వెల్లడించిరి.

మరునాటి దినమున ఆంధ్రపత్రిక సంపాదకీయ వ్యాసములో శ్రీప్రకాశం పంతులుగారు చెన్నపురి ఆంధ్రుల న్యాయవాదులలో ప్రథముడుగానేవారువృత్తినివిసర్జించినందులకెంతయువారిత్యాగమును గూర్చివెల్లడించి యుండిరి. శ్రీప్రకాశంపంతులుగారు వృత్తి వదలక పూర్వము సుమారు 7 సంవత్సరములు నెలకు రూ 8,000 లకు పైగా న్యాయవాది వృత్తి వల్ల సంపాదించుచూ దానిని వదులుటను బట్టియే వారియొక్క కార్య దీక్షయును త్యాగమును జాతీయతను, ఎల్లరకు వెల్లడియగుచునే యున్నది.

1921 ఫిబ్రవరి 17, చెన్నపురి సముద్రపుటొడ్డున మలబారులో అసహాయోద్యమమునకు గడంగిరి. శ్రీ యాకూబుహస్సేన, మాధవమీనను, గోపాల మీనను గార్లకు 6 నెలలు బడిన శిక్షను ప్రభుత్వము వారు విధించగా ప్రభుత్వ చర్యను ఖండించుటకు జరగు ఆ సభకు ప్రకాశపంతులుగారినే అధ్యక్షులుగా నెన్నుకొనినాడిచ్చిన అధ్యక్షోపన్యాసములో అవసరమున్నవారు మలబారునకు వెళ్ళెదమనిరి.

1921 మార్చి 21 ని ఉదకమండలమున సహాయనిరాకరణమును గూర్చి ఉపన్యసించిరి. 1921 మార్చి 27 న చెన్నపురిలో యస్, కస్తూరి రంగయ్యగారి అధ్యక్షత క్రింద 144 వ సెక్షను మలబారులో ప్రయోగించిన దాని విషయమైన సభ జరుగ శ్రీప్రకాశం పంతులుగారు ఆసెక్షనుపై ఉపన్యసించిరి.

1921 మార్చిలో బెజవాడలో అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశమైనది. ఆ సభకు ఆంధ్రులు స్వరాజ్యతీర్థయాత్రకు వచ్చినటుల లక్షోపలక్షలుగా వెడలిరి. నాటి సభలోనే కోటి సభ్యులు కావలెనని మహాత్మాగాంధీ తీర్మానింపచేసెను.

ఆ తీర్మానము ప్రకారము ప్రకాశం పంతులుగారు ఆంధ్రదేశమున తిలకు స్వరాజ్యనిధికై ప్రచారము సలిపిరి.

1921 ఏప్రియల్ 4 న ఏలూరు పురమందిరమున తిలకు పఠమును బహిరంగ పరచు సందర్భమున ప్రకాశం పంతులుగారి అధ్యక్షతక్రింద సభ జరిగినది. ఏలూరులో తిలకు నిధిని శ్రీయుత యర్రమిల్లి మంగయ్య పంతులు దండు నారాయణరాజు గార్లతో వసూలుచేసిరి.

కేరళరాష్ట్రీయ సభాధ్యక్షత

1921 ఏప్రియలులో కేరళ రాష్ట్రీయ సభ వట్టిపాళెములో జరిగినదానికి అధ్యక్షత వహించిరి. వారి అధ్యక్షోపన్యాసమునందు సహాయనిరాకరణతత్వమును, స్వాతంత్ర్యమును, స్వరాజ్యము. పోరాటము, హిందూ మహమ్మదీయ ఐక్యత కాంగ్రెసు ప్రచారము యీ రాష్ట్రమున ఉపయోగించిన 144 సెక్షను గురించియు విపులముగ చర్చించిరి.

1921 మే 27, 28 తేదీలలో కాకినాడలో ప్రకాశం పంతులుగారి అధ్యక్షత క్రింద సహాయ నిరాకరణ సభలు ఆ పుర వాసులు జరిపిరి.

ఇంగ్లీషు స్వరాజ్య పత్రిక స్థాపన

ఆసహాయోద్యము ఆంధ్రదేశమున కోటి సూర్య ప్రకాశ మానముగా వెలుగు చున్నది. ఆంధ్రదేశమును గూర్చి భారత దేశమునకు తెలుపు ఇంగ్లీషు పత్రిక లేవియును లేవు. ఇంగ్లీషు దైనిక పత్రిక పెట్టుటకైమన ఆంధ్రనాయకులు చాలా మంది ప్రయత్నించుచునేయుండిరి. పకాశం పంతులు గారుధీర వ్రతముతో దైనిక పత్రిక నడుపు భారము పైవేసుకుని పత్రికా స్థాపనకు 1921 మే 18 వ తేదీని స్వరాజ్య జాయింటు స్టాకు కంపెనీపేరిట రిజిష్టరు చేయించిరి.

యీకంపెనీ నుంచి పత్రిక 1291 నవంబరులో వెలువ బడినది. యీ కంపెనీకి ఆంధ్ర, తమిళ, కొలంబొ, రంగూన్. ప్రాంతముల నుంచిన్ని కలకత్తా బొంబాయి పంజాబు ప్రాంతము లనుంచిన్ని షేరుల మూలముగా రమారమి 2 లక్షల 60 వేల రూపాయలను వసూలు చేసిరి. ఆసొమ్ము చాలక పోవుటచేతను ప్రకాశం పంతులుగారు స్వయంగా $1\frac{1}{2}$ లక్షల రూపాయలనుఅందు పెట్టుబడి పెట్టిరి.

కంపెనీ వారు నెలకు రూ 200లను ప్రకాశంగారి గౌరవవే తనముగా తీసి కొనమనిరి గాని ప్రకాశంగారు ఇంతవరకు ఒక దమ్మిడీ అయినను అందుండి తీసికొనలేదు.

యీపత్రికను ప్రభుత్వంవారు నిలుపుదల చేయుటకు ఎన్నియో సార్లు కృషిసలిపిరి. కాని భగవదనుగ్రహంవల్లఅట్టిపని జరుగలేదు. తమిళరాష్ట్రం వారి కోరిక పైని అరవదైనిక పత్రికను కూడ వక టిన్నర సంవత్సరము క్రితం పెట్టిరి. ఇపుడు ఆంధ్రుల కోరిక పైని వారమునకు రెండు సార్లు ఆంధ్రస్వరాజ్యను కూడ స్థాపించిరి. ఈ కంపెనికి లాభం రావడం లేక పోయినప్పటికిన్ని ప్రజలు యీ ఉద్యమమునకు తోడ్పడి ప్రకాశంగారికి వాటాల రూపకంగా ధనము ఇచ్చినందున అట్టి ద్రవ్యమునకు లోపము రాకుండా వుండ వలెననే కారణముచేత ప్రకాశంగారికి ఎంత కష్టంకలుగుతున్నా యీ పత్రికల నన్నిటిని జయప్రదంగా జరిపించుటకున్ను నష్టం రాకుండా వుండవలెనని పాటుపడుచున్నారు. ఇప్పటిరోజులలో పత్రికలు నడుపుట కడుదుర్లభము. పత్రికలు లేనిదే ప్రజలలో రాజకీయజ్ఞానము కలిగించుట కష్టము అందువల్లనే యిది ఉద్యమ వ్యాప్తికై స్థాపించబడినదని తెలుసుకొందురు గాక.

1921 జూను, జూలై, ఆగస్టు నెలల్లో గోదావరి, గుంటూరు మండములయందు సంచారము చేసి తిలకు నిధికి కాంగ్రెసు సభ్యులను చేర్చిరి.

1921 ఆగస్టు 21వ తేదీని కాకినాడలో 16వ గోదావరి మండల సభకు అధ్యక్షత వహించిరి. నాటి సభలో అజ్ఞాతిబహిష్కార తీర్మానము స్త్రీలచే ఉపాదింపబడినది. ఉపపాదించిన వారు శ్రీమతి తల్లాప్రగడ సుందరమ్మగారు, దువ్వూరి సుబ్బమ్మగారు బలపరు చుట జరిగినది.

1921 ఆగస్టు 30వ తేదీన మలబారునకు వెడలిరి. అప్పటి రోజులలో మలబారులో సహాయ నిరాకరణమును గూర్చియు ఖిలాఫత్తును గూర్చియు సంచలనము జరుగుచుండుట దానిని అణు చుటకై ప్రభుత్వము వారు నిర్బంధములను గావింపసాగిరి. ఆ సంద ర్భమున ప్రకాశం పంతులుగారు వెడలి ఆ రాష్ట్రవాసులకు చాలా తోడ్పడిరి.

ఈ సందర్భములో ఒట్టపాళయంలో కాన్ఫరెన్సు జరుప పోలీసువారు కాంగ్రెసు మెంబర్లను కిలాఫత్తు కాంగ్రెసు వాలం టీర్లను కర్రలతో కొట్టి దొమ్మి జరిగించిన మీదట మాప్లాలు తిరుగ పోలీసు వారిపైకి వెళ్ళకుండ శాంతమును బోధించిరి. దెబ్బలు తిన్న కాంగ్రెసువారితో సహా నాటి సభానంతరము ఉత్సవము జరిగినది. నాటిబహిరంగ సభలో పోలీసు చర్యలనుగూర్చి విచారించు టకొరకు కమిటీ శ్రీ ప్రకాశంపంతులుగారే నేర్పరచిరి. పోలీసు సూప రెంటెండెంటు అయిన హిచ్కాకుగారిని గూర్చిన్ని నొక రిపోర్టును కాంగ్రెసువారు ప్రచురించిరి. ఆ రిపోర్టులో హిచ్కాకుగారి ప్రోత్సా హంమీదనే అల్లరిజరిగినదని వ్రాసిరి.

కోర్టును బహిష్కరించుట

1921 సెప్టెంబరున మలబారులో ప్రకాశంపంతులుగారు చేసిన ప్రజాసేవకునచ్చటి పోలీసు సూపరెంటెండెంటు హిచ్కాక్ అనునాయన కాలికట్ సబ్కోర్టులో పరువు నష్టము రమారమిరూ 25 వేల వరకు దావాతెచ్చిరి. ఆదావాలో పాల్గొనని శ్రీ ప్రకాశం పంతులు గారు ఈదిగువ స్టేటుమెంటును ప్రభుత్వమునకుబంపిరి.

"ప్రస్తుత ప్రభుత్వ విధానమునందు జరిగెడి న్యాయపరి పాలన యందు ఈ ప్రతి వాదికి నమ్మకంలేదు గావున డిఫెన్సు గావించుటకు నిరాకరించుచున్నాను" ఆపైదావాలో ప్రభుత్వమువారు ప్రకాశంపతులగారిపై రు 6.000 లకు డిక్రీ నిచ్చియుండిరి.

1921 సెప్టెంబరు బరంపురంలో శ్రీయుత భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి అధ్యక్షత క్రింద ఆంధ్ర సభ జరిగినది. ఆసభలో సహాయ నిరాకరణమును గూర్చి ఎక్కువ ప్రసంగించిరి.

దేశమాతాసేవ నాయకులను పత్రికా ముఖమున ఆకర్షించుటకు స్వరాజ్య పత్రికను వారు స్థాపించిరి. పిదప మాతృభూమి కొరకు దేశీయులకు తమకున్న ధనమును వినియోగించినారు. వారొక్కరే ప్రాంతము అంతట వెళ్ళి ఎన్నో సాహసములను ప్రదర్శించి తమ శక్తి కొలది నిరంతర దేశసేవయే చేసిరి.

1921 డిసెంబరున అహ్మదాబాదు కాంగ్రెసునకు వెడలిరి.

అ. భా. కాం. సంఘ కార్యదర్శి

1921 అహ్మదాబాదులో జరిగిన దేశీయమహాజన సభ అనంతరము శ్రీ ప్రకాశం పంతులుగారినే అఖిలభారత కాంగ్రెసు సంఘమునకు కార్యదర్శిగా నెన్నుకొనిరి. గుంటూరు మండలమున పెదనందిపాడు ఫిర్కాలో పన్నుల నిరాకరణమును గూర్చి 1922 జనవరిలో వీరి నిన్ని శ్రీదేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారినిన్ని శ్రీ దండు నారాయణ రాజు గారి నిన్ని కలిపి ఒక కమిటీగా నియమించిరి. వీరి ప్రచారపు రిపోర్టులో పన్నుల నిరాకరణ నిలుపమనే దేశాభ్యుదయమును కోరి సలహా యిచ్చియుండిరి.

1921 ఫిబ్రవరిలో గాంధీ మహాత్ముని ఖైదులో నుంచిరి. ఆ సందర్భమున మహాత్ముని గూర్చి విచారణ బొంబాయి కోర్టు వారు సలుపుచుండ అక్కడికి వెళ్ళియుండిరి. మహాత్ముడు దేశీయులకు తెలుప వలసినదిగా నొక సందేశమును శ్రీ ప్రకాశం పంతులు గారికి యిచ్చిరి. ఆ సందేశానుసారము పంతులుగారు 1922 వ సంవత్సరము అంతయు మనదేశమందన్ని ప్రాంతములలోను అమిత ప్రచారము గావించిరి. 1922 మార్చిలోనే దేశభక్త వెంకటప్పయ్య పంతులు గారిని అరెస్టు చేయగా ఆ సందర్భమున గుంటూరు వెళ్ళిరి. శ్రీ దేశభక్తుని స్థానే ప్రకాశం పంతులుగారినే అధ్యక్షులుగా ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము వారెన్నుకొనిరి.

1922 మార్చి 31న పశ్చిమగోదావరి జిల్లా మహాజనసభ మట్లపాలెంలో జరుగగా అధ్యక్షతవహించిరి. అప్పటికే 2,000వరకు దేశభక్తులు దేశమన్నిచోట్ల అరెస్టయిరి. వాటినన్నిటిని వివరించుచు మహాత్ముని కోరికననుసరించి నిర్మాణ కార్యక్రమములు ఏ రీతిగా జరుగవలెనో వారి అధ్యక్షోపన్యాసమునందు వివరించిరి.

1925 మే లో బళ్ళారిలో కాంగ్రెసు సంఘవార్షికోత్సవమునకు అధ్యక్షత వహించిరి.

1922 జూన్‌లో మధ్యరాష్ట్రములలో కాంగ్రెసు ఎన్నికల తగాయిదలకై విచారణకు నాగపురము వగైరా ప్రాంతములలో తిరిగిరి.

ఆ దారినే లక్నోలో అపుడు జరిగిన అఖిలభారత కాంగ్రెసు సంఘ సభకు వెళ్ళిరి. ఆసభలోనే శాసనోల్లంఘన విచారణకు ఒక కమిటి నియమించిరి.

శాసన ధిక్కారము

1922 జూలైలో శాసనోల్లంఘన కమిటీవారు గుంటూరుకు విచారించుటకు వచ్చిరి. అప్పడు గుంటూరు సబుడివిజను మేజిస్ట్రేటు మి. హెచ్. ఖానుగారు శ్రీ ప్రకాశం పంతులుగారికి వాలంటీరులను చేర్చిన గుంటూరు రప్పించవద్దని నోటీసును యిచ్చిరి. ఆ నోటీసును ప్రకాశం పంతులుగారు లెక్కచేయక మరునాటికే అప్పటి సుంతలయము నుండి వాలంటీయరును రప్పించుటకు పిలుపునిచ్చిరి.

శాసనోల్లంఘన సంఘమువారిని స్టేషను వద్దనే ఆహ్వానము చేయుటకు 30 వేల మంది ప్రజలు స్టేషనుకు వెళ్ళిరి. స్టేషను వద్ద శాంతిని గలిగించుటకు వాలంటీయరు యేర్పాటు చేయుచుండ పోలీసువారు వాలంటీరులను అరెస్టు చేయమొదలిడిరి. గాంధీటోపి పెట్టుకొనినవారిని పోలీసువారు టోపీని నూకదెబ్బకి వెక్కిరించిరి. అందు ప్రథమమున శ్రీ దండు నారాయణరాజుగారి టోపీని లాగిరి. ప్రకాశం పంతులుగారు యేమాత్రము జంకక వాలంటీర్లను జతలు జతలుగ యేర్పాటు చేయుచునేయుండిరి. ప్రభుత్వమువారు అట్టివారిని అరెస్టు చేయుచునేయుండిరి. ఈ రీతిగ నొక్క పూటలో 203గురు దేశభక్తులను అరెస్టు చేసిరి. ఇంకను వేలకు వేలుగా అరెస్టు అగుటకు సంసిద్ధులుగ నున్నారు. కాని ఇంతమందిని అరెస్టు చేసినప్పటికి అసలు మెజిస్ట్రేటు ఉత్తర్వును తిరస్కరించ వాలంటీర్లను ఏర్పాటు చేసిన ప్రకాశంగారిని ప్రభుత్వం వారు అరెస్టు చేయలేదు. 203 అరెస్టులుచేసి ప్రాణములు విసిగి అరెస్టుమానివేసినారు. చేసినవారిని జైలునందు 2, 3 రోజులుంచి ప్రభుత్వము పరువు కాపాడుకొనుట కాయనునటుల జుల్మానాలను వేసివదిలిరి. నిర్బంధ విధానమువల్ల గుంటూరులో సహాయనిరాకరణముచచ్చిన దనిన్ని ప్రజలలో ఉత్సాహము నశింపు అయినదని ప్రభుత్వము వారు అనుకున్నకాలంలో గుంటూరు ప్రజలు అట్టి త్యాగమును చూపిరి.

1922 సెప్టెంబరులో అమృతసరులో జరిగిన దేశీయ కాంగ్రెసు కమిటీ సభకు వెళ్ళిరి. అప్పట్లో ముల్తానులో హిందూ మహమ్మదీయుల కలహములు జరుగుచుండ ప్రకాశం పంతులు గారున్ను దేశీయ మహాజనసభ అధ్యక్షులగు అజ్మలుఖానుగారున్ను మాలవ్యాగారున్ను కలసి వెళ్ళిరి. అక్కడ ఐకమత్యపు టేర్పాటులు చేసియుండిరి. ఆ సందర్భములోనే గురుకాబాగులో అకాలీలను ప్రభుత్వం వారు కొట్టి, తన్ని పొడచి అనేక విధముల హింసపెట్టు చుండిరి.

ఆ ప్రదేశమునకు వారున్ను శ్రీ ఆండ్రూసు మహాశయుడును కలసి వెళ్ళి ఆ సందర్భముల నన్నిటిని పత్రికలలో ప్రచురించిరి. 1922 అక్టోబరులో నెల్లూరునందు హిందూ–మహమ్మదీయ తగవులు జరిగినవి. అప్పుడు యాకూబు హుసేనుగారును ప్రకాశంగారును నెల్లూరువెళ్ళి ఐకమత్యమును కుదిర్చిరి. ఆ కాలములోనే నెల్లూరులో బహిరంగసభలు జరుపగూడదని సబ్ మేజిస్ట్రేటు 144 సెక్షనును ప్రయోగించెను. శ్రీ ప్రకాశం పంతులు గారు ఆ సెక్షనును లెక్కచేయక శ్రీ ఎ. ఎస్. కృష్ణారావుగారి అధ్యక్షతక్రింద మితవాదులుగా యుండేవారిచేత మేజిస్ట్రేటు

వుత్తరువును ఉల్లంఘనచేయించి ప్రకాశంగారు టవున్‌హాలులో ఉపన్యసించిరి.

అందు 144 సెక్షను ప్రయోగించుట అక్రమమని వెల్లడించిరి. దానిని ఉల్లంఘన చేయుటకే మీటింగు జరుపబడినదని వెల్లడి చేసియుండిరి.

1922లో గయా కాంగ్రెసుకు వెడలిరి. గయాలో శాసన సభలకు పోవలెనను తీర్మానం కాంగ్రెసు అధ్యక్షత వహించిన కీర్తిశేషులైన చిత్తరంజనుదాసు తేగా మహాత్మునికి అనుసరింపవలె ననియు మహాత్ముడు జైలునుంచి బయటకు రాకుండా మనము వేరే మరొకదారి త్రొక్కవద్దని ప్రకాశంగారు వెల్లడించిరి.

నాగపుర సత్యాగ్రహము

1923 జనవరి 31న ఏలూరులో ఆంధ్రదేశమునుంచి జైలుకు వెడలిన దేశసేవకుల కందరికీ ఏలూరు పౌరులు స్వాగతమిచ్చుటకు సభ ఏర్పాటు చేసిరి. ఆ సభకు అధ్యక్షత వహించిరి.

1923 మేలో జాతీయ పతాకమునుగూర్చి సత్యాగ్రహము జరిగినది. ఆ సత్యాగ్రహ సందర్భమున ప్రకాశంపంతులుగారు వెళ్ళిరి. నాగపుర సత్యాగ్రహమునకు వాలంటీరులను పంపు సందర్భములో జూనులో నెల్లూరున ఆంధ్ర రాష్ట్ర సంఘ సభ జరిపి అందు నుంచి నాగపురమునకు వాలంటీరులు పంపు నేర్పాటు చేసిరి. ఆ సందర్భమున రెబ్బాప్రగడ మందేశ్వరశర్మ, నాళం చిన భీమరాజు, భమిడిపాటి సత్యన్నారాయణ, పాలకోడేటి సూర్యప్రకాశరావు, కృష్ణారావు మున్నగు ఆంధ్రవీరులు వెళ్ళిరి. శ్రీ ప్రకాశం పంతులుగారి కార్యదీక్షవల్లనే నాగపురపు సత్యాగ్రహము దేశమున కంతటికి సంబంధించినదైనది. నాగపురపు సత్యాగ్రహము సెప్టెంబరులో ప్రభుత్వమువారు చేసుకొన్న రాజీతో అంత మొందినది. జైలునందుంచినవారిని వదలిరి. కాంగ్రెసు విజయము గాంచినది.

కాంగ్రెసు ఐకమత్యము

1923 ఢిల్లీ స్పెషల్ కాంగ్రెసుకు వెడలిరి. అక్కడ శాసన సభలకు పోవలెనను పార్టీ వారికిన్ని, వద్దను పార్టీ వారికిన్ని జనవరి మొదలుకొని మే నెల వరకు వివాదాలు పెరిగి దేశమందు ప్రజలకు యే పక్షమును అవలంబించుటకు దిక్కుతోచక దేశమంతయు అల్లకల్లోలముగవున్న కాలములో డాక్టర్ అన్సారీగారు, సరోజనీదేవి, టి. ప్రకాశంగారు మరికొందరు ఉభయపార్టీలమధ్య రాజీపార్టీగా ఏర్పడి 1923 మే నెలలో బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు కమిటీలో ప్రథమ రాజీనామాను సమకూర్చిరి. ఇది అయిన తర్వాత కూడ వాదములు తగ్గక పోవుటచేత నాగపూరులో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీలో అదే రాజీనామాను ఖాయపరచిరి. తరువాత తగవులు తగ్గక పోవుటచేత ప్రకాశంగారున్ను ఆంధ్ర రాష్ట్ర కమిటీ వారున్ను విశాఖపట్టణంలో అఖిల భారత కాంగ్రెసు మీటింగుపెట్టి, ఢిల్లీలో స్పెషల్ కాంగ్రెసు ఏర్పాటుచేసి అక్కడ మౌలానా మహమ్మదలీ అధిపత్యముక్రింద వెనుకటి రాజీనామాను ఖాయపరచిరి. ఈ విషయములో ఆంధ్ర రాష్ట్ర కమిటీవారున్ను, ప్రెసిడెంటు ప్రకాశం గారున్ను చేసిన పనికి చిత్తరంజనుదాసుగారు కృతజ్ఞతాపూర్వక వందనములు తెలియచేసియుండిరి.

ఈ రాజీనామాలో స్వరాజ్య పత్రిక చేసిన పనికి స్వరాజ్య పత్రికకు రాజీగ యున్న పనిమని కొందరు స్నేహితులు అనేక విధములుగా కష్టములను కలుగచేసి పత్రికనే అంతరింపచేయుటకు ప్రయత్నము చేసియుండిరి. కాని ప్రజా సహాయముచేత ఇప్పటివరకు యథాప్రకారముగ జరుగుచున్నది.

1923 సెప్టెంబరు 29 నెల్లూరు మండల సభకు అధ్యక్షత వహించిరి.

1923 అక్టోబరులో అనంతపురపు మండల సభకు అధ్యక్షత వహించిరి. ఢిల్లీ కాంగ్రెసు తీర్మానుసారమే, శాసన సభలకు పోవువారికి అడ్డువెళ్ళవద్దనియు కాంగ్రెసు ఆజ్ఞనే శిరసావహింపుడని అందు చెప్పిరి.

1923లో మరల నెల్లూరులో హిందూ మహమ్మదీయ తగవులురాగా వెళ్లి ఐకమత్యమును కుదిర్చిరి.

1923 డిశెంబరులో గంజాం విశాఖ పట్టణములకు తుఫాను వల్ల అమిత నష్టములు గలుగ ఆరెండు జిల్లాలను స్వయంగా జూచి తుఫాను నష్ట సహాయార్థము ధనమును సేకరించుటకై కమిటీని నిర్ణయించిరి. వారు కొంత సొమ్మును దానికిచ్చిరి, 1923 కాకినాడ కాంగ్రెసునకు ఆంధ్ర నాయకులతో పాటు పనిచేసిరి. కాంగ్రెసునకు వాలంటీయరుగా కూడ పనిచేసిరి.

1924 ఫిబ్రవరిలో మహాత్మునికి జైలులో జబ్బుచేయగా పూనాలో అసుపత్రికి తీసుకుపచ్చి చికిత్స చేసిరి. ఆసందర్భమున వారి దర్శనార్థము పూనావెళ్లిరి. అక్కడ మహాత్ముడు ప్రకాశం పంతులు గారిని యింకను ఎక్కువగా ఖద్దరు పని చేయవలసినదిగా కోరిరి.

1924 మార్చి నుంచి సెప్టెంబరు వరకు గుంటూరు జిల్లాలో పంగోలునందు ఖాదీ డిపోను స్థాపింపజేసి ఆ చుట్టుపట్ల గ్రామాదులలో వెయ్యి రాట్నముల వరకు పని చేయునట్లు కృషి సలిపిరి, గత వత్సరము నుంచి తరచు పర్యటన చేయుచున్నందు వలన స్వరాజ్య పత్రికకు ఎక్కువ కృషి సలుపవలసి యున్నందున కొంత కాలము చెన్నపురిలో నుండి పత్రికా ఆఫీసునందే రాత్రింబవళ్లు పత్రికాభి వృద్ధికై మిక్కిలి పాటుబడిరి.

1924 అక్టోబరులో కొలంబొ వెళ్లి అక్కడ అసహాయోద్యమ ప్రచారమును స్వరాజ్య పత్రికకు వాటాలను వేయించి తిరుగ బెల్గాములో మహాత్మాగాంధీ అధిపత్యమున జరిగిన కాంగ్రెసుకు వెళ్లిరి.

మూడవసారి ప్రభుత్వపు ధిక్కారము

కోర్టు బహిష్కారము 4 సార్లు గావించిరి

మద్రాసు గవర్నమెంటులో లా మెంబరుగా నుండే సి. పి.

రామస్వామి అయ్యరు గారి చర్యలను గూర్చి తరచు స్వరాజ్య పత్రికలో వ్రాయుటచేత వారికి ఆగ్రహము వచ్చెను. అదే విధముగా జస్టిసు మంత్రి వర్గమును గూర్చి వ్రాయుటచేత వారికిని తీవ్రమైన కోపము వచ్చి బ్రాహ్మణుడైన సి. పి రామస్వామి అయ్యరు గారున్నూ బ్రాహ్మణేతరుల మని చెప్పుకొనే జస్టిసు మంత్రి వర్గము వారు ఏకమై స్వారాజ్య పత్రిక సంపాదకులైన ప్రకాశం పంతులు. కృపానిధి గార్లు పైనున్నూ. పత్రికపైనున్నూ దాడి ఎత్తిరి

1924 మార్చి 13న మదరాసు హైకోర్టు జస్టిసు వాలెస్సుగారు ఎలక్షను కోర్టుఎదుట ఎ. రామస్వామి మొదలియారుగారి పైన తెచ్చినదావా విచారణ అగుచుండగా స్వరాజ్య పత్రికలో ఆకేసుగూర్చి వ్రాయగూడని సంగతులు వ్రాసినారనే కారణంచేత కోర్టువారు కంటెంప్టు ప్రొసీడింగ్సు తీసుకోదలచినట్లు 13 మార్చి ఒకనోటీసును ప్రకాశం పంతులు కృపానిధిగార్ల పైన జారీచేసి 17 తేదీని కోర్టు వారి ఎదుట హాజరు కావలెనని ఆజ్ఞాపించిరి. కంటెంప్టు ప్రొసీడింగ్సు అనగా పత్రికలో వ్రాసిన సంగతులు ఉపసంహరించుకొని కోర్టువారిని క్షమాపణను కోరువరకు జైలులో నుంచుటకు కోర్టు వారికి అధికారముండును. ఆ ప్రకారము చేయదలచియే 17వ తేదీన హాజరు కావలెనని జస్టిసువాలెస్సుగారు యితర జడ్జీలు నోటీసు చేసిరి. అందులకు జవాబుగా ప్రకాశంపంతులు కృపానిధి గార్లు 1924 మార్చి 15న యీ దిగువ రీతిగా స్వరాజ్యపత్రికలో వ్రాసియుండిరి. "తమరు పంపిన నోటీసు చేరినది. తమకోర్టు ఎదుట విచారణలో నుండె సంగతులను గూర్చి మేము స్వరాజ్య పత్రికలో వ్రాసినంత మాత్రముచేత కోర్టు మాపైన కంటెంప్టు ప్రొసీడింగు తీసుకొనుటగాని, క్షమాపణ కోరుటగాని యివ్వనందులకు జైలులో నుంచుటకుగాని మీకు కోర్టుకు అధికారమున్నూ లేదు. అట్టి అధికారము గలిగియుండే కోర్టు మీ కోర్టు కాదు. మీ కోర్టు ఎదుట మాసమక్షములో నేరములు జరిగితే వాటికే మీరు తీసుకొనుటకు అధికారమున్నది. కాని సుపీరియరు కోర్టుఆఫ్ రికార్డుకు యిటువంటి కేసులలో మీరు జైలుకు పంపే అధికారము మీకెంత మాత్రమున్నూ లేదు. అందుచేత 17వ తేదీని మీ కోర్టు ఎదట హాజరగుటకు మేమంగీకరించుట లేదు. ఎలక్షను రూల్సు ప్రకారము మీరు గవర్నరుగారికి రిపోర్టు చేయుటకే అధికారమున్నది గాని పిలుచుట కధికారము లేదు. మీరు గవర్నరు గారికి రిపోర్టు చేయుటకే అధికారమున్నది గాని మీది కోర్టు కాదు. అందువల్ల మీరు కోరినట్లు హాజరగుట కిష్టములేదు." అని జవాబులను యిచ్చిరి. దీనిపైన 17వ తేదీ ఎడ్వకేటు జనరలుగారి ఆర్గుమెంటు విని కోర్టువారు ప్రకాశం పంతులు. కృపానిధిగార్లు మా వద్దకువచ్చి చెప్పవలసిన సంగతులైన చెప్పుటకు అంగీకరించనందున విచారించుచున్నామని వారిమీద కంటెంప్టు ఆఫ్ కోర్టుగా తీసుకొనుటకు అధికారము లేక పోయినందులకు చింతిల్లుచున్నామనియు ఎక్సుపార్టి తీర్పులో వ్రాసుకొనిరి.

యీ విషయములో కోర్టువారు స్వరాజ్యపత్రిక సంపాదకులగు ప్రకాశం పంతులుగారిని పట్టుకొనుటకు వీలుండదేమోయని అదే కాలంలో మరియొక్క చర్య ప్రారంభించిరి.

జస్టిసు పార్టీవారి మీద స్వామి వెంకటాచలంగారు పెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానమును ప్రెసిడెంటుగారైన కీర్తిశేషులైన స్వామికన్నుపిళ్లెగారు కౌన్సిలు ఎదుట ఉపపాదించుటకు వల్లకాదనే అంశమును స్వరాజ్య పత్రికలో ఖండించుతూ స్వామికన్నుపిళ్లే గారి స్వతంత్ర చర్యను గూర్చి వ్రాసియుండిరి. 1924 జనవరి 23 వ తేదీన స్వరాజ్య ప్రతికలోనీ అంశము ఉన్నది. యీ విషయమై కౌన్సిలు ప్రెసిడెంటుగా స్వతంత్ర శక్తిని గూర్చిన్నీ నిష్పక్షికమును గూర్చిన్నీ అక్రమముగా పత్రికలో వ్రాసినారనియు మీదుమిక్కిలి కౌన్సిలు ప్రెసిడెంటుగారు శక్రటరేటు ఆఫీసుకు తోక అయినటుల పత్రిక అభిప్రాయములో వ్రాసినారని వీటిని వారం రోజులలోగా పత్రికలో ఉపసంహరించుకొని క్షమాపణ కోరని యెడల పత్రికా సంపాదకులపైనిన్ని పత్రికపైనిన్ని తగు చర్య జరుపబడునని కౌన్సిలు ప్రెసిడెంటు గారి తరపున శెక్రటరీ గారు 1924 మార్చి 12 న ఒక నోటీసును ప్రకాశంగారిపైన అమలుజరిపిరి. ఇందులకు జవాబుగా 1924 మార్చి 21 తేదీని నీ దిగువ రీతిగ పంపించియుండిరి "కౌన్సిలు ప్రెసిడెంటుగారికి స్వతంత్రములేని సంగతిన్నీ నిష్పక్షముగా నెల్లప్పుడు నడచుకొనుటకు అవకాశములేని సంగతి నిజముకాని అబద్ధము కాదు. ప్రస్తుతము వుండే ప్రభుత్వ విధాన చట్టము క్రింద కౌన్సిలు ప్రెసిడెంటు ప్రజాప్రతినిధులకుగాని, ప్రజలకుగాని నెట్టి జవాబుదారీని కలిగియుండలేదు. ప్రెసిడెంటు పార్లమెంటులో స్పీకరు మోస్తరుగా ప్రజలకే జవాబు దారి అయిన ఎడల నెలకి 2 వేల జీతములో ప్రెసిడెంటు పదవిలో నున్నప్పుడు సంవత్సర నివేదిక గ్రంథము నొకదానిని వ్రాయుటకు నీప్రెసిడెంటునే నియమించి అందుకు ప్రత్యేక ప్రతి ఫలముగా రు. 2000 ల నిచ్చి నీ సాంవత్సరిక నివేదికను వ్రాయించుటకు నేవిధముగా అవకాశమును కలిగియుండును? ఇదిగాక సి. ఆర్. రెడ్డిగారు మినిష్టరుగారికి డిస్ట్రిక్టు బోర్డు మెంబరు పదవికి నామినేషనునకు దరఖాస్తు పెట్టుకున్నారా? లేదా? అనే ప్రశ్నను నొక కౌన్సిలరును ఉపపాదించినప్పుడు గవర్నరుగారి సలహాను ముందుగా నడిగి తరువాత నా ప్రశ్నను ఉపపాదించుటకు నుత్తర్వు యిచ్చినామని ప్రెసిడెంటుగారే నిదివరలో ఒప్పుకొనియున్నారు గాన అటువంటి ప్రెసిడెంటుకు స్వతంత్రము నిష్పక్షము వున్నదని చెప్పుట కెట్టియవకాశము లేదు. అందుచేత మమ్ములను క్షమాపణ కోరమని అడుగుట న్యాయము కాదు. మేము అట్టి క్షమాపణను కోరుటకు అవకాశము లేదు. వట్టి క్షమాపణను కోర్టు నడుగుటకు నెంతమాత్రము అంగీకరించమని" పై రీతిగ జవాబులిచ్చిరి.

పై జవాబుపై స్వరాజ్య పత్రికను పత్రికా సంపాదకులునగు ప్రకాశంపంతులుగారి పైనను ఏమి చేయుటకు ప్రభుత్వముకు తోచక యికముందు యిటువంటి వ్యాసములను వ్రాయకుండాఉండేటందులకు తగిన నూతన చట్టములు ముందు ప్రవేశపెట్టి తగుచర్య జరుపుతామని కౌన్సిలులో ప్రచురణచేసి ప్రస్తుత కాలమునకు మామూలుగా పత్రికా సంపాదకుల అందరికి గవర్నమెంటువారు పంపించే కాగితములను సముజాయిషీని స్వరాజ్య పత్రికకు ప్రచురణ కొరకు పంపుటలేదని కౌన్సిలులో వెల్లడి చేసి అప్పటినుంచి నిప్పటివరకు కూడ నితర పత్రికలకు పంపేవాటిని పంపుట మానివేసిరి.

పైదానితో తృప్తినొందక 1924 ఏప్రిలునెలలో కౌన్సిలులో గుంటూరు మెంబరైన జస్టిసు ఎతిరాజులునాయుడుగారు స్వరాజ్య పత్రికలో కౌన్సిలు ప్రెసిడెంటు మీద వ్రాసిన సంగతులను గూర్చిన విశ్వాసరాహిత్య తీర్మానమే ప్రకాశంపంతులుగారిపై ప్రవేశపెట్టరాయనుదాని మీద కౌన్సిలులో తీవ్రమైన చర్చ జరిగి తుదకు సర్‌చారల్సుటాడు హంటరుగారు యిటువంటి తీర్మానములను తెచ్చినందులకు నూతన చట్టముల పెట్టకుండా తెచ్చినందుకు చింతించుచున్నామని చివాట్లు పెట్టిన తరువాత లా మెంబరుగారి సలహాపై తీర్మానమును ఎతిరాజులునాయుడుగా రుపసంహరించుకొనిరి ఇప్పటి వరకు నూతన చట్టమును పెట్టవలెననే కుతూహలముతో నున్నారు. ఇట్లు శాశన సభలకు జస్టిసు వర్గమును పంపక కాంగ్రెసు పార్టీవారిని పంపిన నిట్టి అవకతవకలకు దావుండదని చదువరులు తెలుసు కొందురుగాక.

స్వరాజ్య పార్టీ

1925 బెల్గాము కాంగ్రెసు తీర్మానానుసారము దేశమందు నిర్మాణ కార్యక్రమమును చేయుటకై గోదావరి జల్లాలో సీతానగరము నందు గౌతమీ సత్యాగ్రహమును నడపు శ్రీ బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం గారి వద్దకు వెళ్ళి అ ఫిర్కాలో కొంతకాలము పని చేసిరి.

1925జూన్ 16 తేదీని దేశబంధు చిత్తరంజనదాసుగారు డార్జిలింగులో చనిపోయిరి. చెన్నపురి పౌరులు దాసుగారి అకాల మృత్యువునకు సంతాపము తెలుపుటకై సభను గావించిరి. ఆ సభలో శ్రీ ప్రకాశంపంతులుగారు దాసుగారిని గూర్చి సర్వభోగ పరిత్యాగి, ఆప్తజనబాంధవుడు అనియు, దాసుగారు శాసన సభలలో ప్రతిష్ఠంభనలు సలుపవలెనని ఆందోళన గావించి తాను విజయమొందెను. దాసుగారికిని మన దేశమునకు మన భక్తి విశ్వాసములు గనుపరుపవలెనంటే శాసన సభలు దుర్మార్గమునకు నిలయములుగాన వాటియందు ప్రవేశించి వాటిని హతమొనర్చవలెనని 19 జూన్‌న తిలకుఘట్టమునందు జరిగిన సభలో వెల్లడించిరి. దాసుగారి మరణ అనంతరము మహాత్ముడు దేశీయులకు నొక హెచ్చరిక నిస్తూ స్వరాజ్య పక్షమున కూడ మెంబర్లుగా జేరి దాసుగారి యందున్న భక్తిని కనుపరుపమనెను. ప్రకాశం పంతులుగారు స్వరాజ్య పక్షమున జేరిరి. జూలైలో కలకత్తాలో జరిగిన దేశీయ స్వరాజ్య సంఘ సభకు వెళ్లి అందు పాల్గొనిరి. పిమ్మట ఆంధ్రదేశమున వీరున్ను, శ్రీ యస్. శ్రీనివాసయ్యంగారు సత్యమూర్తి గార్లును కొన్ని జిల్లాలలో శాసనసభా ప్రవేశ విషయమైన్ని స్వరాజ్య పార్టీవారి నియమములను గూర్చిన్ని బోధించుటకు పర్యటనము చేసిరి. కలకత్తాలో జరిగిన పై సభలోనే స్వరాజ్య పార్టీ కాంగ్రెసులో కలసిపోయినటుల తీర్మానమును అఖిల భారత కాంగ్రెసు సంఘము, అఖిల భారత స్వరాజ్య పార్టీ సంఘము తీర్మానము గావించిరి. మరల సెప్టెంబరులో పాట్నాలో అఖిల భారత కాంగ్రెసు కమిటి జరిగినది, ఆ సభకు వెళ్ళిరి. అచ్చటనే గాంధీ మహాత్ముడు కాంగ్రెసు కార్యక్రమమును, ఖాది కార్యక్రమమును కాంగ్రెసునుంచి విడదీసి అఖిల భారత చరఖా సంఘము అను పేరిట ఖాదీ కార్యక్రమమును నడిపించుటకు ఏర్పాటు జేసిరి. కాంగ్రెసు రాజకీయముగ ప్రత్యేకముగ నడుపుటకు ఏర్పాట్లు జరిగినవి. ఆ సభల నుంచి మరల ఆంధ్ర జిల్లాలలో పర్యటనమొనర్చి మహాత్ముని కార్యక్రమము ప్రకారము నూలుపడకు చందాదారుగ చేరుడని బోధించుతూ పర్యటన మొనర్చిరి.

బర్మా రాష్ట్ర ప్రచారము

1925 అక్టోబరులో రంగూను వెళ్ళిరి. బర్మా రాష్ట్రమంతయు 2 నెలలు పర్యటనమొనర్చిరి. వారి పర్యటనలో బర్మా ఆంధ్రులను గురించియు కొన్ని సభలను బర్మా రాష్ట్రములో జరిపిరి. స్వరాజ్య పత్రికకు వాటాలను 50 వేల రూపాయలవరకు వసూలు చేసిరి. అచ్చటినుంచి డిసెంబరులో వచ్చి కాన్పూరు కాంగ్రెసునకు వెడలిరి. కాన్పూరు కాంగ్రెసులో బర్మాలో ఆంధ్రులను తమిళులను గూర్చి కౌన్సిల్లో చేసిన నిర్బంధ చట్టమక్రమమని కొన్ని తీర్మానములను గావింపజేసిరి.

ఆంధ్ర రాష్ట్రీయ అధ్యక్షులు

1925 అక్టోబరులో బందరునందు జరిగిన ఆంధ్రసభలలో ఆంధ్రరాష్ట్రీయ సంఘమునకు అధ్యక్షునిగా నెన్నుకొనిరి.

శాసన సభలకు సభ్యులను నియమించుట.—1926 జనవరిలో కాన్పూరు కాంగ్రెసునుంచి వచ్చినది లగాయితు కాన్పూరు కాంగ్రెసు తీర్మానానుసారము యీవత్సరము నవంబరులో జరుగు శాసనసభలకు అభ్యర్థులను కాంగ్రెసు తరఫున నిలబెట్టుటకుగాను ఆంధ్రదేశమందు నున్న అన్ని జిల్లాలోను ప్రచారం గావించుటకు ముందుగా గంజాం, విశాఖపట్నం, గోదావరి జిల్లాలలో వీరున్ను నరసింహ రాజగారును, సాంబమూర్తిగారును గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారును ప్రచారం చేసిరి. 1926 ఫిబ్రవరి మొదటి వారంలో హీరా మండలమున మండల సభ జరుగ అధ్యక్షత వహించిరి, వారి అధ్యక్షోపన్యాసమందు కాంగ్రెసు ననుసరించి వ్యక్తి కులభేదములు లేకుండ కాంగ్రెసు అభ్యర్థులకే వోటివ్వమని చెప్పిరి.

1926 మార్చి 1వ తేదీని బెజవాడలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభలో ఆంధ్రదేశమున అన్నిజిల్లాలలోను కాంగ్రెసు అభ్యర్థులను నిలబెట్టుటకు ప్రకాశం, సాంబమూర్తి, సర్వోత్తమరావు, ఉమ్రాలి షాకవి, చింతలపాటి వెంకట సూర్యనరసింహ రాజుగార్ల నొకనుప సంఘముగా నియమించిరి. ఈ ప్రకారం ప్రకాశం పంతులుగారు, శ్రీ సాంబమూర్తిగారు అప్పుడప్పుడు మిగతావారు నేటివరకు ఆంధ్ర దేశమున అన్నిజిల్లాలను తిరిగి అభ్యర్థులను నిలబెట్టిరి. కాంగ్రెసు అభ్యర్థులకు వోటుయివ్వవలసినదని ఆంధ్రసోదరులెల్లరిని కోరుచున్నారు.

19.6 జూన్ 26న గోదావరి మండల సభను శీతానగరం సత్యాగ్రహాశ్రమమున జరిపిరి. అందు ప్రకాశం పంతులుగారిచే జాతీయ పతాకోత్సవం చేయించిరి. పతాకము నెత్తునపుడు స్వాతంత్ర్య సంరంభమును గూర్చి చక్కటి నుపన్యాసమిచ్చి సభికులెల్లరకును నూతనోత్సాహమును కల్పింపజేసిరి.

సమాప్తము

ప్రకాశం పంతులుగారి చరిత్ర 1917 నుంచే వ్రాసితిమి. వారు 1906 లో జరిగిన వందేమాతరం ఆందోళనలోను కాంగ్రెసు వాళ్లొనిరి సూరతు కాంగ్రెసునకు వెళ్ళి తిలకుగారి పార్టీనే అనుసరించి జాతీయవాదిగానే యుండిరి. వారి దేశసేవ మొదట నుండియు జాతీయవాదిగనున్న కాంగ్రెసునకు పోవుటయేగాక కాంగ్రెసు తీర్మానములు ఆచరణలో దేశీయులచే నుంచుటకు కాంగ్రెసునుంచి వచ్చుటతోడనే దేశమందు పర్యటన మొనర్చుట యున్ను కాంగ్రెసులో కలుగు పార్టీ విభేదములకు ఐకమత్యమును సమకూర్చుటకే ఎక్కువ పాటుబడుటయు హిందూ మహమ్మదీయ బ్రాహ్మణ బ్రాహ్మణేతరుల ఐకమత్యమునకు దేశమందు ఎచ్చోటనైనను ఏ విధమైన సంక్షోభములు గాని, కష్టములు గాని, సంభవించిన అచ్చోటికి వెళ్లి సహాయపడుటయు ననేది సహజగుణములని పై చరిత్రను చదివిన వారికి కన్పట్టక మానదు. ఆతీరు మన ఆంధ్రదేశమునే గాక దేశమునందంతటను యీ అసహాయోద్యమ ప్రారంభము నుంచియు ప్రతి ఏటను నొకసారి పర్యటన మొనర్చి ప్రబోధముగా గావించుచున్నారని పై చరిత్రవల్లనే తెలియుచున్నది. వారి ప్రచారమునకు వారి స్వంత సొమ్ము 50 వేలకు సుమారు రైలు ఖర్చులకు ఖర్చుచేసిరని తెలియవచ్చుచున్నది. వీరు సాలీనా లక్షలాది రూపాయల ఆదాయమును సంపాదించుట మాని దేశ స్వాతంత్ర్యము కొరకు త్యాగము అర్పణముగను కోర్టు నష్టము గను నొనర్చి యిప్పటి ప్రత్యేక దేశసేవను గావించె గమురము 2 లక్షల రూపాయల లంచమీయ ప్రతిఘటనము కై వినియోగించిరి. అరికముగ వీరి కిప్పటి స్థితియు వీరు సహాయ నిరాకరణోద్యమము నకు మొదలిడిన నాటి స్థితిని జూచిన హస్తిమశకాంతరమునకున్న తేడాయున్నది. ఇట్టి ధీరత్వమైన ఆంధ్రునికన్న ఆంధ్రమాతయే గాక తోటిసోదరులెల్లరు సంతసింపవలెనని వేరుగ చెప్పనక్కర లేదు.

ఆంధ్రుల కర్తవ్యము


ఆరుసార్లు ప్రభుత్వమును ధిక్కరించిన ప్రకాశంపంతులు గారు యిపుడు ఆంధ్రరాష్ట్రము రిపబ్లిక ప్రజారాజ్యమునకై కాంగ్రెసు వాదిగ ప్రస్తుత నిరంకుశ ప్రభుత్వముతో జరుగు పోరాటములో నాయకత్వము వహింపుటకుల ఆంధ్రరాష్ట్రము వారు చేయుచుండిరి. గాన వీరి నాయకత్వ విజయమునకు వారు కాంగ్రెసు తరపున యీ మూడు జిల్లాలలో నిలబెట్టిన మదరాసు శాసనసభా అభ్యర్థులకున్ను వోట్లనిచ్చి కాంగ్రెసు గౌరవమును కాపాడుదురు గాక. కాంగ్రెసు అభ్యర్థులు జడిసి పోవడమున ప్రజలు ఓడచుట యనియు కాంగ్రెసు నెగ్గిన ప్రజలు నెగ్గుటే యనియు తెలుసు కొందురుగాక.

ప్రకాశంగారితో...

(8వ పేజీ తరువాయి)

. ఆయన రాజకీయాలలోకి వచ్చినది మొదలుకొని ... ఆ రోజుల్లో జిల్లాకోర్డులు ఏర్పడ్డాయి, ఒంగోలు బోర్డుకి ఎన్నికలు. పళ్లం రాజుగారు, వర్కింగ్ కమిటీ మెంబరుగా ఉండేవారు. ఆయన, ప్రకాశంగారు, వీరిద్దరూ సాక్షి సంపన్నాలన్నీ తీసుకున్నారు. నేను దగ్గరుండి అంతా నడిపించినటువంటి భాగ్యం కలిగింది. బ్రహ్మానందరెడ్డి గారు అప్పుడే కొత్తగా ఖద్దరు కట్టుకొని పార్టీలోనికి వచ్చారు. జిల్లా పరిస్థితులను బట్టి ఎక్కువగా పలుకుబడి రంగా గారికుంది. రంగాగారి నాయకత్వం కింద చెలామణీ అవుతోంది. భారతీ రంగా గారికి అధ్యక్షురాలు కావాలని అభిప్రాయముంది. ముప్పై ఇద్దరు మెంబర్లు. అందులో ఇరవై నలుగురు కాంగ్రెసు పార్టీవారు. అంత ఎవిడెన్సు తీసుకున్నారు. పై నుంచి వచ్చేవారు వీరందరికి భోజనాలు పెట్టావా? పంపించటానికి ఏర్పాట్లు చేశావా? అని అడిగారు: ప్రకాశంగారి దూర దృక్పథం, భవితవ్యంలో ఎవడు పనికివస్తాడు. దేశానికి అనేటటువంటి అంశమే చూచేవారు. ఈ అభిమానాలు యీ సందర్భాలు ఎప్పుడూ చూడలా. వచ్చి బ్రహ్మానందరెడ్డి గారిని నేను నామినేట్ చేశాను, వెళ్లి వోటుచేసి రండి అన్నారు మొన్నటివరకు ప్రభుత్వంలో చూస్తే మీకు బ్రహ్మానందరెడ్డి గారు ఎంత బ్యాలన్సుడుగా ఎన్నివిధాల తెలంగాణా అనండి. ఆంధ్రత్వం అనండి. ఆఖరికి తాను స్టెప్పింగ్ డౌన్ అపుడూ నేనూ కంగ్రాచ్యులేట్ చేసా ఒంగోలుకి ప్రకాశంజిల్లా అని ఆ భవనానికి ప్రకాశం భవనం అని పేరుపెట్టుకుని కృతజ్ఞత చూపించారు. అందువల్ల ఆదర్శమూ అంటే-నాకు ఆదర్శమైన కార్యకర్తగా బ్రహ్మానందరెడ్డి కనిపిస్తాడు. ఎక్కువ మాటకారి కాడు. పట్టుదలలో గురువుగారి పట్టుదల వచ్చింది. తొందరపాటు లేదు. ధైర్యమూ, సాహసమూ వుంది, భవిష్యత్తులో ఎలా వుంటుందో చెప్పలేం.


సత్యం : ప్రకాశంగారు మనకి ప్రసాదించిన వరాలేమిటయ్యా అంటే కొంతమంది యువ నాయకులను తయారు చేసి మనకివ్వడం. యీ నాడు మనల్ని నడిపిస్తున్న నాయకులంతా వారే అంటారు. బావుందండి. పంతులు గారికి అంతరంగికులైన మీ ద్వారా ప్రకాశం పంతులు గారి కొన్నివిశేషాలు విన్నాం. చాలా సంతోషం. సెలవు



వివేకానందులు

(స్మృతిచిహ్నం వివిధ దృశ్యాలు)

ధ్యానముద్ర పట్టిన చోటు



కన్యాకుమారి పర్వత

పురా ఋషిక

భారతీయ మహా




స్వామి వివే


స్మృతి చి

్వీపం మీద

్పుడు

వేదాంతి






బుద్ధ గయ వంటి

(స్మృతి చిహ్నం వివిధ దృశ్యాలు)

జ్ఞానోదయ క్షేత్రం



ానంద

హ్నం

గోలకొండ ఖిల్లాలో

కుక్క

బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి

(రాజకీయోద్దేశాలకు మతం ఏమీ అడ్డంరాదు. మొగలులు కుతుబ్‌షాహీలనణచారంటే అదే అర్థం. ఈ కథలో ఇంకో విశేషం. ఇంటి తాళం చేతుల్లో పెట్టబడ్డ ఉద్యోగి లంచం మేసి రాజ్య పతనానికి తలుపుదీయటం)

గోలకొండ కోటఁ గోరాడి శత్రులు
పట్టుకొనగ చుట్టుముట్టడింప
నెవరులోన కరుగనేని నెవ్వరు బైట
కడుగుపెట్టరాని యట్టితరిని—

ఫతేదర్వాజా బీగములు గడులె
వ్వారొ స్వాతంత్ర్య విద్రో
హతంత్రోద్యోగాధోగతులు తెరువన్
వ్యాప్యమయ్యెన్ చమూ ధూ

మలీప్రమ్ముల్ దురాంతకములౌ, నిశా
మధ్య ముంచిపట్టువేళ
వితాళ్వాసాంతా మ్లాసధృతిపడె, ఛో
పెట్టి శ్వానమ్ము మ్రోసెన్ !

వెంటనె ప్రమాద సంకేత ఘంటికా ని
బద్ధదబ్బాపు నోటను బట్టిలాగ
టంగుటంగని మ్రోగ కోటంత మ్రోత
లేచి పేచె రక్షక భటపేచిసాది !

కుక్కమిడ పండ్లు కొరకు దక్కన్నుతో
దానిబంప వికృత సేన దూ
ఎచట నక్కెనో—మరెట్టుల దక్కెనో !
తెలుగునేల చేవదెలుప కుక్క

ఇరుకునబడ్డ ఆ మొగలు లెంచిరి ప్రాణములిల్లె దక్కగా
నురుకుట బైటికెట్టులని. సూచలకోతగ నా కుతుబ్‌షహీ
మొవణిబంటు లాఁటితమిన్ నిలువడము జూడకుండగా
నరకుచుబోయి రంతముగనన్ బ్రదుకో—మటినావొ—తేల్పగా

అరరే ! ఛలా ఢిల్లీయని
తరిమితరిమి నరికికొట్టి తానీషా ఫౌ
జురవడిజూపిన మొగలులు
నరచిపెరచి దిక్కు కొక్కడై పరచిరొగిన్ !

ఉప్పుదిన్నవాడె ముప్పుదెచ్చెనువేడొ !
నేడు కోటలోన లేడుచూడ !
నేతదాతడగునొానీ ఖిలేదారేడి ?
అగుపరారి, చావ నైననునగు !!

"ఖిల్లా తల్పులుదీసి స్వాగతముపల్కెన్ లంచమున్ గొంచు న
బ్దుల్లాఖానవినీతుడై ! శునకమెంతో మేలు గాదా ప్రలో
భోల్లోలుండగు సైనికాధిపతికెన్నో రెట్లు విశ్వాసియై !
చెల్లుంగాక 'ఫెరోజుగఁజు' బిరుద శ్రీ కుక్కకున్ నేడుగా"

అని, కనక శాసనము చె
క్కిన పట్టెడ కుక్క మెడకు శృంగారముగా
గనుకట్టి, ప్రీతిసింహా
సనమున కూర్చుండజేసె సరసన 'షా'యున్ !

అప్పుడపుడు హృదయముప్పొంగి కుక్కను
జూచి వీపు దువ్వుచును వచించు
'మన స్వతంత్రమమ్ముకొనజూడ దుర్గాధి
కారి, కృతమెరింగి కాచెనిద్ది !—

సృష్టిలో కృతఘ్నతకన్న దుష్టమేమి ?
నిండు భక్తికి మించు నీతమేది !
మనకు శునకము దానికి మనము నైతి
మంతియే ! మన ఘనమేమి సుంతదీన !'

ముందడుగు వేస్తున్న మునమర్రు పంచాయతీ

మునమర్రు గ్రామం పశ్చిమగోదావరి జిల్లాయందు పెనుమంట్ర పంచాయతీ సమితిలో ఉంది. ఈ గ్రామాన్ని పెనుగొండ నుంచిగాని వడలి నుంచిగాని 2 మైళ్ళు నడిస్తే చేరవచ్చు. మునమర్రు చాలా చిన్న గ్రామం. ఈ గ్రామ జనాభా 1150. ఈ పంచాయతీ 1961 సంవత్సరము నుంచి సమితి స్థాయిలో మూడుసార్లు ఉత్తమ పంచాయతీగా ఎన్నికై చరిత్రను సృష్టించుకొంది. ఈ విజయానికి గ్రామపంచాయతీ కృషే కారణం. పంచాయతీ కృషికి ప్రజల సహకారం ఎంతగానో దోహదం చేసింది.

ఈ గ్రామంలో 1928 సంవత్సరంలో పంచాయతీ ఏర్పడింది. అయినా ఇటీవలవరకు పంచాయతీ ప్రజలతో సంబంధం లేకుండా వుండేది. పంచాయతీరాజ్య అవతరణ ఈ గ్రామ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడింది ఈ నాడు పంచాయతీ సర్పంచ్ శ్రీ తోట మునేశ్వరరావుగారి నాయకత్వాన ఈ గ్రామ పంచాయతీ చేస్తున్న ఆదర్శకృషి పొరుగు పంచాయతీలకు మార్గదర్శకమయింది 1950 సంవత్సరము నుంచి ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతున్నాయి. మునమర్రు గ్రామ పంచాయతీ సమావేశంలో తీర్మానాలన్నీ ఏకగ్రీవంగానే ఆమోదింప బడటం ప్రత్యేకత.

వ్యవసాయం

వ్యవసాయభివృద్ధికిగాను గ్రామపంచాయతీ ఒక నమోదయిన రైతు సంఘం ప్రారంభించింది. ఈ రైతు సంఘంతో పంచాయతీ వ్యవసాయ ఉపసంఘం వ్యవసాయ సమస్యలను చర్చిస్తుంది. శాస్త్రీయ పద్ధతులపై వ్యవసాయం చేసేలా రైతులను పప్పిస్తున్నది. గ్రామపంచాయతీ కొతాలపర్రు, మునమర్రు రామన్నపాలెం మురుగు కాలువలను మరమ్మత్తు చేసింది. ఈ గ్రామాలలో ప్రజలు ఈమరమ్మత్తు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగానికి ఒక స్ప్రేయరును కొన్నది.

సహకారసంఘం

మునమర్రు గ్రామంలో ఒక సహకార సంఘం ఉంది. ఈ సహకార సంఘంలో 240 మంది సభ్యులువున్నారు సహకార సంఘం వాటా ధనం 2500 రూపాయలు మొదట్లో, సహకార సంఘం రైతులకు 10 వేల రూపాయల మేరకు అప్పులను సమకూర్చుతోంది. ఈ సహకారసంఘం అధ్యక్షులు శ్రీ మునేశ్వరరావు.

ఈ గ్రామంలో పంచాయతీ నిర్బంధ ప్రాథమిక విద్యా పథకాన్ని అమలు పరచింది. పంచాయతీ తీసుకొన్న శ్రద్ధవల్ల బడి ఈడు పిల్లలు అందరూ పాఠశాలకు వెడుతున్నారు. ఒక అందమైన పాఠశాల భవనాన్ని పంచాయతీ 18 వేలు ఖర్చుచేసి నిర్మించింది. గ్రామస్థులు ఐదువేల రూపాయలు విరాళం యిచ్చారు. గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజన పథకం అమలు పరిచింది. ఈ పథకంవల్ల 300 మంది పిల్లలు లాభం పొందుతున్నారు. మొదట్లో ఈ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు పనిచేస్తుంటే ఈ నాడు నలుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

మంచినీటిసౌకర్యం

మునమర్రు పంచాయతీ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించే విషయంలో శ్రద్ధతీసుకొని మంచినీటి చెరువులను త్రవ్వించి అందుకు 14 వేల రూపాయలు ఖర్చుచేసింది. పంచాయతీ గ్రామప్రజలకు వైద్యసౌకర్యాలు కల్పించింది. ఈ గ్రామంలో ఒక ఆయుర్వేద ఆసుపత్రి వుంది. ఈ ఆసుపత్రిలో ప్రజలకు ఉచితంగా వైద్యచికిత్స చేయబడుతోంది. నీటిద్వారా రోగాలు రాకుండా నిరోధించే విషయంలో గ్రామపంచాయతీ చర్యలు తీసుకొంది. 87,000 రూపాయలు ఖర్చుచేసి సురక్షిత మంచినీటి పథకాన్ని గ్రామపంచాయతీ అమలు పరచింది. కుళాయిలను వీధి వీధిలో వేసింది. ఈ కార్యక్రమంలో మునమర్రు గ్రామపంచాయతీ

—మధురశ్రీ

ప్రత్యేకత యేమిటంటే సి.ఏ. రకం పైపులచే ఈ పనిని నిర్మించుటయే. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధంగా సి.ఏ. పైపులతో సురక్షిత మంచినీటి పథకాన్ని ప్రప్రథమంగా అమలు పరచిన పంచాయతీ మునమర్రు. గ్రామంలో మురుగు కాలువలు నిర్మాణానికి గాను ప్రభుత్వం 20 వేల రూపాయలు మంజూరు చేసింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సగం ఖర్చు భరించి సిమ్మెంటుతో మురుగు కాలువలను నిర్మించుచున్నది.

సాంఘికవిద్యాకార్యక్రమం

ఈ గ్రామంలో ఒక మహిళామండలి, ఒక యువజన సంఘం ఉన్నాయి. మహిళా మండలిలో 20 మంది సభ్యురాండ్రు యువజన సంఘంలో 24 మంది సభ్యులున్నారు. పెనుమంట్ర పంచాయతీ సమితి ఈ గ్రామ మహిళామండలికి అర్థ విరాళంపై ఒక కుట్టు యంత్రాన్ని అందజేసింది. ఈమహిళామండలి మహిళలకు అంబర చరఖా శిక్షణ యిప్పించింది. ఈ గ్రామంలో అంటరాని తనం రూపుమాసి పోయింది. గ్రామ పాఠశాలలో హరిజన విద్యార్థులు కూడా చదువుకుంటున్నారు గ్రామపంచాయతీ రేడియో సౌకర్యాలు కలుగజేసింది. గ్రంథాలయాన్ని కూడా పంచాయతే నెలకొల్పి నిర్వహిస్తున్నది. గ్రామపంచాయతీ ఒక శిబిరాన్నినిర్వహించి కుటుంబనియంత్రణ గురించి ప్రచారం చేసింది. శిబిరంలో 25 మంది కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నారు.

మునమర్రు గ్రామపంచాయతీ 1958 నుంచి నూటికి నూరుపాళ్ళు పన్నులను వసూలు చేస్తున్నది. పంచాయతీని ఆర్థికంగా పటిష్టం చేయటానికి, ఆర్థిక వనరులు సృష్టించే విషయంలో

(తరువాయి 46 వ పేజీలో)

లాభదాయకమైన పండ్ల తోటలు

యం. జగన్ మోహన్ రావు

తెలంగాణాలో వ్యవసాయానికి నీటి వనరులు తక్కువనే చెప్పాలి. వ్యవసాయానికి ఉపయోగపడే నీటి వనరులలో బావులు మరియు చెరువులు ముఖ్యమైనవి. మన దేశములోని పండ్ల తోటలు విస్తీర్ణము లో కొబ్బరితోటలు మినహా అగ్రస్థానమును ఆక్రమిస్తున్న ఆంధ్రప్రదేశ్ లో అనేక రకాలైన పండ్లతోటలు పెంచటానికి అనువైన వాతావరణ పరిస్థితులున్నప్పటికీ తెలంగాణాలో వీటి విస్తీర్ణము చాలా తక్కువ.

ఆదినుండి మన ఆరోగ్యానికి పండ్లకు అత్యంత సన్నిహిత సంబంధమున్నది. పండ్ల నుండి తగినంత ఖనిజ పదార్థాలు, పిండి పదార్థాలూ విటమినులు మొదలైన ముఖ్యపోషకాహార విలువలు లభించుటచేత వీటిని మనకు రక్షకాహారములుగా పరిగణిస్తున్నారు. పూర్వము మన దేశములో మునులూ, ఋషులూ కేవలము పండ్లనే భుజించి దీర్ఘాయుష్షు పొందగలిగారు. వ్యవసాయము నందు అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలలో ప్రజలు తమ నిత్యజీవితాహారావసరాలలో మాంసము, పాలు, గుడ్లు, కూరగాయలతోపాటు పండ్లకు తగిన స్థానమిస్తారు. అక్కడ ఆహారధాన్యములు సమృద్ధిగా పండుచున్నప్పటికీ వాటిని నిత్యజీవితాహార అవసరాల్లో కొద్దిగా మాత్రమే తింటారు.

భారత దేశంలో గత సంవత్సరములలో వ్యవసాయమందు వచ్చిన విప్లవాత్మకమైన మార్పులవలన ఆహారధాన్యముల ఉత్పత్తి సంతృప్తికరముగా వున్నది. కాని రైతు అనేకవ్యయప్రయాసలకోర్చి పండించే ఆహారధాన్యాలకు ప్రస్తుతం సరియైన ప్రతిఫలము లభించుటలేదు. అదే ప్రారిశ్రామికోత్పత్తులకు క్రమేపీ ధరలు పెరగటమేగాని తగ్గట మనేది సంభవించుటలేదు. పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు వాటిని తయారు చేసే యాజమాన్య సంస్థ నిర్ణయిస్తుంది. కాని వ్యవసాయ రంగంలోని ఉత్పత్తులకు ముఖ్యంగా ఆహారధాన్యాలకు మార్కెట్ లో కనీసధరలు లభించక పోవటం వలన రైతుయొక్క ఆర్థిక స్థితిగతులు తారుమారై పోతున్నాయి.

అందువలన యిటువంటి పరిస్థితుల నెదుర్కొనేందుకు తెలంగాణాలో పెంచటానికి అనువైనవి అరటి, దానిమ్మ, సపోటా నిమ్మ, జామ, మామిడి మొదలైన పండ్ల తోటలను ఆయా భూస్వభావాన్ని బట్టి అనువైన తోటలను అవకాశమున్నంత ఎక్కువ విస్తీర్ణములో పెంచాలి. పండ్ల తోటలకు పురుగులు రోగాలవల్ల నష్టం చెప్పుకో దగ్గంతగా ఉండదు. రోజురోజుకీ పెరిగిపోతున్నా కూలీల సమస్యకూడా తక్కువే. అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను తట్టుకొనగల శక్తి ఉండటమేగాక పండ్ల తోటలను తక్కువ నీటితోగూడా సాగుచేయవచ్చును.

తోట కాపుకివచ్చిన తరువాత కొన్ని సంవత్సరముల వరకూ మంచి ఆదాయాన్ని యివ్వగలదు. ఒక్క అరటిమాత్రం రెండు సంవత్సరముల తరువాత తీసివేసి, వేరొక పొలములో నాటవలసి వుంటుంది. కొంతమంది రైతులకు పండ్ల తోటలనుండి ఆదాయం ఆలస్యంగా వస్తుందని అభిప్రాయము కలదు. కాని ఆయా తోట రకాన్ని బట్టి 3 నుండి 5 సంవత్సరాలలో కోతకు వస్తుంది. ఈ మధ్యకాలములో తోటలు నాటిన లగాయతు కాపుకొచ్చే వరకూ చెట్ల నడుమ స్థలములో కూరగాయలు మొదలగు వాటిని పండించి మంచి ఆదాయాన్ని పొందవచ్చును.

అందువలన పండ్ల తోటను ఎక్కువ విస్తీర్ణములో పెంచుట రైతుయొక్క ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అవసరము. పండ్ల తోటల విస్తీర్ణము ఎక్కువైనప్పుడు తద్వారా, పండే ఫలోత్పత్తి వలన పోషకాహారాలు సామాన్య ప్రజలకు కూడా అందుబాటు కాగలదు. ఉదాహరణకు హైదరాబాదు పరిసర ప్రాంతాలలో గత దశాబ్దము క్రితం ద్రాక్షతోటల విస్తీర్ణము తక్కువగా వున్నప్పుడు ద్రాక్షపండ్లు చాలా తక్కువమంది తినగలిగే వారు. కాని యిప్పుడు తోటల విస్తీర్ణము ఎక్కువగుట వలన ద్రాక్షపండ్లు సామాన్య ప్రజకుల కూడా అందుబాటులో వున్నవి.

దేశ సౌభాగ్యం దృష్ట్యాకూడా పండ్లతోటల విస్తీర్ణం ఎక్కువ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. గత సంవత్సరం వర్షాలు సకాలములో పడలేదన్నది అందరికీ తెలిసిన విషయమే. ఆ కురిసిన వర్షపాతాన్ని కొన్ని ప్రాంతాలతో పోల్చి చూస్తే జంటనగరాలలో ఎక్కువగానే పడిందని చెప్పాలి. దీనికి ముఖ్యకారణం హైదరాబాద్ సికిందరాబాద్ నగరాలలో వృక్ష సంపద ఎక్కువగా వుండటమే.

పూర్వకాలములో సకాలములో వర్షాలు పడుతూవుండేవి. ఆ రోజుల్లో వృక్ష సంపద ఎక్కువ జనసంఖ్య తక్కువగానూ ఉండేది. కాని గతకొన్ని దశాబ్దములనుండి పరిస్థితుల ప్రభావంవల్ల జనసంఖ్య ఎక్కువ అవటమో, వృక్ష సంపద తగ్గి పోవటమో జరుగుతూవస్తుంది. రోజురోజుకూ పెరిగి పోతున్న జనాభాయొక్క అవసరాల దృష్ట్యా వృక్షసంపదను క్రమేపీ తగ్గిస్తున్నారే గాని పెంపొందించటం జరగటంలేదు. ఋతుపవనాలను అడ్డుకొని వర్షింప జేయటానికి అవసరమైన వృక్ష సంపద మనగ్రామీణ ప్రాంతాలలో క్రమేపీ తక్కువగుచున్నందువల్ల తరచుగా అనావృష్టి పరిస్థితులకు గురికావాల్సి వస్తుంది. ఈ విషయాల దృష్ట్యా వృక్ష సంపదను పెంపొందించ వలసిన ఆవశ్యకత ఎంతగానో వున్నది. మన దేశములో వన మహోత్సవాలు ప్రతి సంవత్సరమూ జరుగుతున్నప్పటికీ యింతవరకూ చెప్పుకో దగ్గంత అభివృద్ధి సాధించలేదు. రైతు తన సౌభాగ్యముతోబాటు తద్వారా దేశ సౌభాగ్యమును పెంపొందించటానికి పండ్ల తోటలను ఎక్కువ విస్తీర్ణములో పెంచవలసిన ఆవశ్యకత ఎంతో వుందని గుర్తించాలి.



11

ఢిల్లీ సుల్తాను

ఢిల్లీలో ఉలుఘ్‌ఖాను, కాదు సుల్తాను మహమ్మద్ బిన్ తుగ్లక్, ఆదుర్దాతో ఇటుఅటు పచారు గావిస్తున్నాడు. అతని మనస్సులో ఏదో బాధ, ఏదో ఆవేశం, ఏదో ఆగ్రహం, ఏదో తొందరపాటు ముందుకు తోసుకొనివస్తున్నవి. అతని ముఖంగూడ ఎంతో కలవరంతో నిండుకొన్నది.

సుల్తానేదో ఆలోచిస్తున్నాడు. తన సామ్రాజ్యమే పడిపోతున్నట్లు, బద్దలవుతున్నట్లు భావిస్తున్నాడు. తన అధికారానికే ముప్పువచ్చినట్లు తలపోస్తున్నాడు.

తాను దక్షిణాపథానికి వెళ్లినప్పుడు దేవగిరి రాజ్యాన్ని. కాకతీయ సామ్రాజ్యాన్ని సులభంగా పడగొట్టగలిగాడు. ప్రతాపరుద్రుని వంటి చక్రవర్తినే బంధించగలిగాడు. ఓరుగల్లు దుర్గాన్నే నేలమట్టం చేయగలిగాడు. కాని తానచ్చటినుండి తిరిగివచ్చిన తరువాత తాను సాధించిన రాజ్యమంతా శత్రువుల చేతుల్లో పడిపోతున్నది. అది తనకు పరాభవం. ఎనలేని అవమానం.

తీరాంధ్ర ప్రాంతమంతా ప్రోలనాయకుని వశమైపోయింది. అతడు మరణించినప్పటికీ అతని సోదరుడైన కాపయ్య ఉపద్రవం తప్పలేదు. ఆ ప్రమాదమే అలా ముంచుకొచ్చిందని అనుకొంటే తుంగభద్రానదీ తీరాన్నుండి సోమదేవుడనే రాజు విజృంభిస్తున్నాడు. వీరి నణచడానికి వజీర్ మలిక్‌కుగాని, కంపలిలోవున్న మలిక్‌నబీ గాని సాధ్యంకావడంలేదు. ఏమిచేయాలో సుల్తానుకు తోచలేదు.

వేగుల నాయకుడైన రహ్మాన్ ఎందుకో ఇంకా ఆలస్యం గావిస్తున్నాడు. భటుడు వెళ్లి చాలసేపయింది కాని అతడు రావడంలేదు. దక్షిణాపథంలో ఏమి జరుగుతున్నదో ఏమి తెలియడం లేదు. సుల్తాన్ ద్వారంవైపు చూస్తూ అటూయిటూ తిరుగుతూనేవున్నాడు. అతనికేమాత్రం శాంతి లేకపోతున్నది.

ఓరుగల్లుపై తాను జరిపిన కడపటి పోరాటం అతనికి గమనం వచ్చింది. అదెంత భయంకరమైనది? దేవగిరి రాజుల సాయమే లేకపోతే, ఓరుగల్లు నగరాధ్యక్షుడే లోబడకుండా వుంటే తప్పనిసరిగా ఆనాడు తాను ప్రతాపరుద్రుని చేతుల్లో నాశనం గావలిసినవాడే అల్లాదయవల్ల. అదృష్టం కలిసిరావడంవల్ల ఏలాగో ఒకలాగు ఆ నగరాధ్యక్షుడు లోబడడం, లోబడడమేగాక రహస్య సమాలోచనలు గావిస్తున్న ప్రతాపరుద్ర చక్రవర్తిని, ప్రధానమైన అతని సేనాపతుల్ని, ఒక్కుమ్మడిగా బంధించడానికి తోడ్పడడం జరిగింది. కాని యీనాడు అంత కష్టపడి సంపాదించిన రాజ్యం తునాతునకలై పోతున్నది. దానిని రక్షించడానికి మార్గమే తోచడంలేదు. క్షాత్రం వహించి ఆ కాపయ్య నాయకుణ్ణి సోమదేవరాజును, వారి అనుచరుల్ని అణచివేయగలవారే లేకపోయారు. అదంతా దురదృష్టం. అదృష్టావస్థాలు కావడికుండల లాగా వున్నాయి. లేకుంటే తన రాజ్యానికి దురదృష్టమెందుకు పట్టాలి? సుల్తాను వ్యగ్రుడై ఆలోచింపసాగాడు.

రహ్మాన్ వచ్చి సుల్తానుకు వంగి సలాం గావించాడు. అతణ్ణి చూస్తూనే సుల్తాను ఆదుర్దా మరింత హెచ్చింది.

"ఏమి రహ్మాన్? ఏమి విశేషాలు?" అని ప్రశ్నించాడు సుల్తాన్. "దక్షిణాది పరిస్థితి ఏలావుంది? కాపయ్యనాయకు డేమయ్యాడు. సోమదేవుడు పట్టుబడ్డాడా లేదా?" అంటూ ప్రశ్న మీద ప్రశ్న వేశాడు.

"వారు క్షేమంగానే వున్నారు. కాని మన సేనలు మాత్రం ఘోరపరాజయాన్ని పొందాయి." అన్నాడు రహ్మాన్.

"పరాజయాన్ని పొందాయా?" సుల్తాను గొంతులో ఆవేశం కొట్టవచ్చినట్లు ప్రస్ఫుటమయింది.

"అవును సుల్తాన్. మన సేనలు ఓడిపోవడమే గాక కంపలిలో సేనానాయకుడుగా వున్న మలిక్ నబీ బందీఅయ్యాడు గూడ."

"ఏమిటీ? మలిక్‌నబీ బందిఅయ్యాడా? ఆశ్చర్యంగావుందే."

"అవునండి. అంతేగాక, సోమదేవరాజు, వేమారెడ్డి కలిసి తుంగభద్ర, కృష్ణానదుల మధ్యనున్న కోటలన్నిటినీ పట్టుకొన్నారు."

"ఆ వేమారెడ్డి ఎవరు?"

అతడు తీరాంధ్రానికి సంబంధించిన నాయకుడంటారు. అద్దంకి పరిపాలకుడంటారు.

"తీరాంధ్రంలో వున్న వేమారెడ్డి తుంగభద్ర తీరానికెలా వచ్చాడు?"

"కాపయ్య పంపితే వచ్చాడు. అతడే గాదు. ద్వారసముద్రంలో నున్న హోయసల రాజు గూడ సోమదేవరాజుకు సాయంగా సైన్యాల్ని పంపాడు. అందువల్లనే మన దేవగిరి సేనలు అన్నమదేవుని చేతుల్లో పరాజయం పొందాయి."

"వజీర్ మలిక్ ఏమిచేస్తున్నట్లు?"

"అతడు మీకొక లేఖ పంపాడు."

"ఏదీ ఆ లేఖ?" ఆదుర్దాతో తీసుకొన్నాడు దానిని సుల్తాను. త్వరత్వరగా చదవసాగాడు.

"ఏమిటీ? దేవగిరిలో, కంపలిలో, ఓరుగల్లులోనున్న మన సైన్యాలలో చాలాభాగం నాశనమయ్యాయా? దేవగిరిలోని మన మూలబలాలు గూడ దెబ్బతిన్నాయా?" అని మరలా చదవసాగాడు.

కాకతీయ సామ్రాజ్య ప్రాంతం చక్కగా తెలిసినవారు లేకపోవడంవల్ల, వెళ్లిన సేనానులకు, అచ్చటి పరిస్థితులు, ప్రజల మనస్తత్వాలు అర్థం కాకపోవడంవల్ల, హిందువులైన ప్రజలందరూ కాపయ్య, సోమదేవరాజుల సేనలకు సాయం చేయడంవల్ల మనకి పరాజయం కలిగిందని వజీర్ మల్లిక్ అంటున్నాడు." అన్నాడు సుల్తాను. "ఆ ప్రాంతం తెలిసిన హిందువులెవరైనా ఇచ్చట వున్నట్లైతే, వారికి మనమీద దురభిమానమున్నట్లైతే అధికారం మీద వ్యామోహమున్నట్లైతే వారిని మహమ్మదీయులుగా మార్చి సేనాధిపతులుగా పంపితే అప్పుడు పోగొట్టుకొన్న ప్రాంతాన్ని సులభంగా పట్టుకోవడానికి వీలుంటుంది. లేకుంటే సాధ్యంకాదని అతడంటున్నాడు. అలాటి వారిప్పుడెవరున్నారిక్కడ?"

ఆలోచనలో పడ్డాడు సుల్తాను.

రహ్మాన్ గూడ ఆలోచింపసాగాడు. అతని కున్నట్లుండి ఏదో మనస్సుకు తోచినట్లయింది.

"మీరు కంపలిమీద దండయాత్ర గావించినప్పుడు ఆరు మంది నాయకుల్ని బంధించి తెచ్చివున్నారు. వారు కారాగారములో ఉన్నా వారికిదివరకే మహమ్మదీయ మతమివ్వబడింది. వారుపయోగ పడతారేమో మీరు పరిశీలించడం మంచిది." "అవునవును. మరచిపోయాను, అందులో ఇద్దరు ముగ్గురు సేనానులు గూడ ఉన్నట్లున్నారు. వారిష్టానిష్టాలు తెలుసుకొనడానికి ప్రయత్నించండి. ఆ తరువాత ఎవరిష్టపడితే వారిని పంపుదాము." అన్నాడు సుల్తాను.

"అది మంచిదే. ముందు హిందువుగా వుండి మరలా మహమ్మదీయుడు గావింపబడిన మలిక్ కాఫర్ గూడ హిందూ రాజ్యాలను జయించడంలో అల్లావుద్దీన్ ఖిల్జీ కెంతో సాయపడ్డాడు. ఆ విధంగానే వారుగూడ సాయపడవచ్చు."

"ఓరుగల్లు నగరాధ్యక్షుడెలా పదవీ వ్యామోహంతో మనకు లొంగిపోయాడో ఆ విధంగానే అధికారవాంఛతో కారాగారంలో నున్న సేనాపతులు గూడ మనకు సాయం చేయవచ్చు. దక్షిణాపథాన్ని జయిస్తే వారినే మనం మన ప్రతినిధులుగా పెట్టుకొంటే వారు తప్పనిసరిగా మనమాట వింటారు".

"మీరన్నది బాగుగానే వుంది. అయితే వారిని మీవద్దకు రప్పించమంటారా?"

"రప్పించు చూదాం."

సుల్తాను అలా అంటునే వెంటనే రహ్మాన్ వెళిపోయాడు. సుల్తాన్ మరలా ఆలోచనలో పడ్డాడు.

తీరాంధ్ర ప్రాంతం, కృష్ణా తుంగభద్ర. అంతర్వేది పూర్తిగా తిరుగుబాటుదార్ల వశమైపోయినది. కాకతీయ సామ్రాజ్యంలో ఇక మిగిలివున్నది. గోదావరి కుత్తరానవున్న ఓరుగల్లు ప్రాంతం మాత్రమే. చూడబోతే హొయసల రాజులు గూడ తిరుగుబాటు గావించేటట్లున్నారు.— ఈ ఆలోచనలు సుల్తాను మనస్సున కలచి వేసినది. మరలా అతడాలోచింప సాగాడు.

కంపలి సేనలు పూర్తిగా ధ్వంసమయినవి. దేవగిరి సేనలలో చాల భాగం వశమయినది. ఓరుగల్లు సైన్యాలలో సగభాగం మాత్రమే వున్నాయి. ఈ సేనలు తిరుగుబాటు దార్లను అణచివేయడానికి చాలవు. అందువల్ల ఢిల్లీనుండి ఆయా ప్రాంతాలకు హెచ్చు సైన్యాలను పంపవలసి వుంటుంది.

అంతేకాదు, ఈ మారు యుద్ధ వ్యూహంలో గూడ మార్పు తీసుకొని రావాలి. తీరాంధ్ర మీద, ఆనెగొంది మీద ముందుగా పడేకంటే, ఇంతవరకు ఆక్రమించబడని కంపలిని పట్టుకొని హొయసల రాజుల్ని హడలెత్తించి ఆ తరువాత సోవదేవ రాజును జయించాలి. ఆ మీద కాపయ్య మీదబడాలి. కాని ఇంతకూ దండయాత్రను జయప్రదం గావించగల సేనానులు కావాలి గదా. తాను స్వయంగా వెళ్ళడానికి వీలులేదు. దక్షిణాన తిరుగుబాట్లు వచ్చాయని విని ప్రాంతాలలో గూడ ఒకరిద్దరు తలలెత్తుతున్నారు. ఈ సమయంలో తాను దక్షిణ పథానికి వెడితే ఇచ్చట ప్రమాదం రావచ్చు. అందువల్ల ఎవరో ఒకరిమీద ఆధారపడితీరాలి తప్పదు. అనుకొన్నాడు సుల్తాను.

అంతలో రహ్మాను మరికొందరు అచ్చటికి వచ్చారు వారు వరసగా సుల్తానుకు పరిచయం చేయబడ్డారు. వచ్చిన వారిలో ఒకరు హరిహరరాయలు. మరొకరు బుక్కరాయలు. వారు మొదట కాకతీయులవద్ద సైన్యాధికారులుగా వుండేవారు. ఆ నగరం తుగ్లక్ వశమయినప్పుడు వారిద్దరు బంధించబడ్డారు. తక్కినవారు కంపిలిలో సేనానులుగా వుండినవారు. వారిలో ఒకరికి కాలు

బాగుగా దెబ్బతగిలి వున్నది మరొకరికి చేతివ్రేళ్లు తెగివున్నాయి. తక్కిన ఇద్దరూ చాల బలహీనంగా వున్నారు.

సుల్తాను వారిని పరిశీలించి చూచాడు. హరిహర బుక్క రాయలిద్దరు అతన్ని ఆకర్షించ గలిగారు.

వాళ్ళనందరినీ కూర్చోమన్నాడు. సుల్తాన్.

అందరూ కూర్చున్న తరువాత,—

"ఖాసిం, నీకు కారాగారంలో వుండాలని వుందా ? లేక మాకు సేవ చేయాలని వుందా ?" అని ప్రశ్నించాడు సుల్తాను.

ఖాసిం అంటే హరిహరరాయలు

అబ్దుల్లా అంటే బుక్కరాయలు

ఖాసిం అబ్దుల్లావైపు చూచాడు. అబ్దుల్లా ఆలోచనలో పడ్డాడు.

"ఏ ఖాసిం ఏమీ మాట్లాడవు ?" సుల్తానుగారడుగుతున్నారు" అన్నాడు రహ్మాన్.

"సేవ చేయాలనేవుంది" అన్నాడు ఖాసిం.

"నీకు ?" ప్రశ్నించాడు సుల్తాన్

"నాకుగూడ" అన్నాడు అబ్దుల్లా.

తుగ్లక్‌కు వారి మాటలు ఆనందాన్ని కలిగించాయి. అతడేదో ఆలోచించి వీరిద్దరిని అక్కడవుంచి మరి నలుగురిని పంపివేయమన్నాడు. వెంటనే రహ్మాన్ ఆజ్ఞననుసరించి తక్కిన నలుగురు తీసుకొనిపోబడ్డారు.

వారు వెళ్ళిన తరువాత సుల్తాన్ ఆ యిద్దరినీ పరికిస్తూ—

మా సేనలో వుండాలని నిజంగా మీకు వున్నట్లయితే మాకు సేనలుగా పనిచేయండి. మీకు కావలసిన అధికారాలిస్తాము అన్నాడు సుల్తాను.

"తప్పనిసరిగా సేవిస్తాము" అన్నారు ఖాసిం అబ్దుల్లాలు.

"మీ మాటలు నాకానందాన్ని కలిగించాయి. ఐదు లక్షల సైన్యానికి మిమ్మల్ని అధిపతుల్ని గావిస్తాను. మీరు దక్షిణపథానికి వెళ్ళాలి అచ్చట మీ రాజ్యమైన కంపిలిని ముందుగా పట్టుకోవాలి. ఆ తరువాత హోయసలుల్ని బెదిరించి వారు మీకు పూర్తిగా లొంగేటట్లు చూచుకోవాలి. ఆ మీద తుంగభద్ర ప్రాంతాన్ని, తీరాంధ్రాన్ని జయించాలి. అలా జయిస్తే ఆ ప్రాంతానికి మిమ్మల్నే మా ప్రతినిధుల్ని గావిస్తాము.

ఆ మాటలు విన్నప్పుడు ఖాసిం. అబ్దుల్లాలకెంతో సంతోషం గలిగింది. అప్పుడే తాము దక్షిణాధీశులయినట్లు వారు భావించారు. సుల్తాన్ మాటలకు తమ సమ్మతిని తెలియజేశారు.

సుల్తాన్ ఆనందిస్తూ. "చూడండి, మీలో నేనెంతో విశ్వాసాన్నుంచుతున్నాను. నేను నా సేనాపతుల్లోగూడ అంత విశ్వాసాన్ని ఉంచడంలేదు. మీరు వీరులని, చాలా గొప్పవారని నాకు తెలుసు. ఓరుగల్లులో, కంపిలిలోగూడ మీరు గట్టిగా పోరాడి వున్నారు. ఆ విధమైన ధైర్యాన్ని. సైర్యాన్ని, ఉద్రేకాన్ని ఆవేశాన్ని మీరు చూపగలిగితే మీరు తప్పనిసరిగా జయిస్తారు.

కంపిలి అనాక్రమితంగావుంది. దానిని సులభంగా పట్టుకోవచ్చు. హోయసల బల్లాళ దంతధైర్యవంతుడుగాడు. అతడింకా బయటపడి వదిలించలేదు. కాని తిరుగుబాటుదార్లతో కలిసి వారికి సాయంగావిస్తున్నాడు. మీరు సైన్యాన్ని తీసుకొని వెడుతూనే అతడు భయపడి లొంగివుంటాడు. ఇక సోమదేవరాజు, ఆ కాపయ్యానాయకుడు వీరిద్దరు లెక్కలోవున్న వారుగాదు. కనుక జయం సులభంగా లభిస్తుంది. మీరు జయిస్తే దక్షిణాపథానికంతా మీరు మా ప్రతినిధులుగావుండి మీ యిష్టం వచ్చినట్లు పాలించవచ్చు" అన్నాడు సుల్తాను.

"అలాగే చేస్తాము" అన్నారు ఖాసిం అబ్దుల్లాలు.

"చేస్తామని చెప్పినంతమాత్రాన లాభంలేదు. అక్షరాలా చేయాలి"

"తప్పనిసరిగా చేస్తాము" అన్నాడు ఖాసిం.

"అల్లా సాక్షిగా?"

"అల్లా సాక్షిగా"

"ఖురానును తలమీద పెట్టుకొని సత్యంగావిస్తారా?"

"గావిస్తాము" అన్నాడు ఖాసిం.

"నీవు?" ప్రశ్నించాడు సుల్తాను అబ్దుల్లాను చూచి.


"నేనుగూడ గావిస్తాను" అన్నాడా అబ్దుల్లా.

"రహ్మాన్- వీరినిద్దరినీ సాయంత్రం మసీదుకు తీసుకొని వెళ్ళి వారిచేత ఎల్లప్పుడూ మహమ్మదీయులుగానే వుంటామని మదస్ఫూర్తిగా మన శత్రువులతో పోరాడుతామని, మనకెల్లప్పుడూ విధేయులుగా వుంటామని వారిచేత ఖురాను మీద. అల్లామీద సత్యం చేయించి తీసుకొనిరా. ఆ తరువాత సైన్యాన్ని సన్నద్ధంగావించి వారిని దక్షిణాపథానికి పంపుదాము" అన్నాడు సుల్తాను.

"అలాగే అంటూ సలాముగావించి రహ్మాన్ ఖాసిం అబ్దుల్లాలను తీసుకొని వెళ్ళాడు. వారుగూడా వెడుతూ సుల్తానుకు సలాము చేస్తూ వెళ్లారు. (సశేషం)




1



2



3




4

నగరంలో……

1. రాజబహదూర్ వెంకట్రామారెడ్డి జయంతి, రెడ్డిహాస్టల్ స్వర్ణోత్సవ సభకు నవంబరు 10 వ తేదీన ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.
2. విద్యుచ్ఛక్తి, శిశుసంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి జయప్రద నవంబరు 14 వ తేదీన పబ్లిక్‌గార్డెన్స్‌లో జరిగిన బాలల దినోత్సవంలో శాంతి పావురాలను ఎగురవేశారు.
3. క్రీడలు, పురావస్తుశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. శ్యామ్‌రావు నవంబరు 16 వ తేదీన గోలకొండలో పురావస్తుశాఖ (4 వ) ప్రదర్శనల కార్యక్రమం ప్రారంభించారు.
4. మలేసియా ప్రభుత్వ సాంకేతిక పరిశోధన శాఖల మంత్రి శ్రీ వై.బి. దాతో ఓంగ్‌కు అక్టోబరు 13వ తేదీన విమానాశ్రయంలో పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు స్వాగతం చెప్పారు
5. క్రీడలు, పురావస్తుశాఖ మంత్రి శ్రీ ఎం.ఆర్. శ్యామ్‌రావు అక్టోబరు 31వ తేదీన ప్రపంచ పొదుపు దినోత్సవం, పొదుపు పక్షోత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు.

5






శ్రీ గౌతులచ్చన్నకు గవర్నరుచే తామ్రపత్ర ప్రదానం



శ్రీ కొవ్విడి లింగరాజుకు తామ్రపత్ర ప్రదానం



నవంబరు 6 వ గవర్నరు కార్మిక సదస్సు ప్రారంభించారు



నవంబరు 14 వ తేదీన హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి శ్రీ సి. ఎన్. శాస్త్రి గత ఏడాది నగరంలో వచ్చిన వరదల సందర్భంగా విశిష్టమైన సేవచేసిన అసిస్టెంట్ ఇంజనీరు జి. బాలకిష్టయ్యకు నగదు బహుమతి యిచ్చారు



బాలల దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి బహుమతి ప్రదానం చేశారు

గ్రామీణ విద్యుదీకరణ సాధించిన ప్రగతి

బులుసు రాధాకృష్ణమూర్తి

1971 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం మన దేశ జనాభా సుమారు 54 కోట్ల, 79 లక్షలు. వీరిలో 43 కోట్ల, 88 లక్షలమంది గ్రామీణ ప్రజలు. దీనినిబట్టి, మన పంచవర్ష ప్రణాళికలలో గ్రామీణ విద్యుదీకరణ రంగానికివ్వవలసిన ప్రాధాన్యతను సులభముగా గ్రహించవచ్చును. మన దేశానికి స్వాతంత్ర్యం లభించడానికి ముందు విద్యుచ్ఛక్తి సరఫరా కేవలం పట్టణ, నగర ప్రాంతాలకు మాత్రమే పరిమితమైయుండెడిది. మన పంచవర్ష ప్రణాళికలు ప్రారంభించేనాటికి, అంటే 1951 సంవత్సరం వరకు మన దేశంలో 3,623 గ్రామాలు మాత్రమే విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని పొందగలిగేయి. అమలు జరుపబడిన మూడు పంచవర్ష ప్రణాళికలలో కూడా, గ్రామీణ విద్యుదీకరణ కెక్కువ ప్రాధాన్యం లభించలేదు. మన దేశంలో మొత్తం 5 లక్షల, 67 గ్రామాలున్నాయి. వీటిలో, తృతీయ పంచవర్ష ప్రణాళికాంతానికి 45,806 గ్రామాలు విద్యుదీకరణ గావింపబడినాయి. అంటే, మొత్తం గ్రామాలలో 8.1 శాతం మాత్రం ఈ సౌకర్యాన్ని పొందగలిగేయి. 50 వేల జనాభా పైబడిన గ్రామాలన్నిటికీ విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడింది. ఇదే సంవత్సరానికి, సుమారు 5 లక్షల 12 వేల పంపు సెట్లకి విద్యుచ్ఛక్తి సరఫరా గావింపబడింది. 1965_66, 966_67 సంవత్సరాలలో వరుసగా మన దేశంలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితుల వలన, వ్యవసాయోత్పత్తి ఎక్కువగా తగ్గిపోయి, ఆహార ధాన్యాల కొరత ఏర్పడింది. భూగర్భ జలసంపదను సేద్యపు అవసరాలకి వినియోగించుకొనవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ జలాన్ని పంపు సెట్లద్వారా వ్యవసాయానికుపయోగించడంవలన, అనిశ్చితమైన ప్రకృతి పరిస్థితులపై నాధారపడవలసిన అవసరం తొలగిపోవడమేగాక, వ్యవసాయ రంగంలో మన దేశం విప్లవం సాధించడానికి వీలు ఏర్పడింది. గ్రామీణ విద్యుదీకరణకన్న, పంపు సెట్లకి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ప్రాధాన్యత హెచ్చింది. దీనికి తోడుగా, గ్రామీణ ప్రజలలో ఈ పంపు సెట్లపై ఆసక్తి పెరిగింది. తత్ఫలితంగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడిన పంపు సెట్ల సంఖ్య 1966_67, 1970_1971 సంవత్సరాల మధ్యకాలంలో 16 లక్షల 29 వేల పెరిగింది. ఈ ఐదు సంవత్సరాల కాలంలోనూ, విద్యుదీకరణ గావింపబడిన గ్రామాల సంఖ్య సుమారు 1 లక్షల 7 వేలకి పెరిగింది. అంటే, 1966 సంవత్సరం వరకు మొత్తం విద్యుదీకరణ చేయబడిన గ్రామాలకన్న, ఈ ఐదు సంవత్సరాలలో ఎక్కువ గ్రామాలు విద్యుదీకరణ చేయబడ్డాయి. విద్యుదీకరణ చేయబడిన గ్రామాల సంఖ్య రెట్టింపుకాగా, విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడిన పంపు సెట్ల సంఖ్య మూడు రెట్లు పెరిగింది. అయితే, మొత్తం గ్రామాల సంఖ్యను బట్టి పరిశీలిస్తే, విద్యుదీకరణ గావింపబడిన గ్రామాలు అయిదవవంతు కన్న కూడా తక్కువగా వున్నాయి. మొదటి మూడు పంచవర్ష ప్రణాళికలలోను, గ్రామీణ విద్యుదీకరణకు కేవలం 269 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టబడింది. కాని, 1965_66, 1970_71 సంవత్సరాల మధ్యకాలంలో గ్రామీణ విద్యుదీకరణకై సుమారు 445 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడింది.

గ్రామీణ విద్యుదీకరణ రంగంలో, మన దేశంలో అన్ని రాష్ట్రాలు ఒకే విధంగా అభివృద్ధిని సాధించలేకపోయేయి. ఒక హర్యానా రాష్ట్రంలో మాత్రమే గ్రామాలన్నీ విద్యుదీకరణ గావింపబడినాయి. తమిళనాడు రాష్ట్రం కూడా ఈ రంగంలో ఎక్కువగా అభివృద్ధిని సాధించింది.

1971 సంవత్సరం అక్టోబరు నాటికి తమిళనాడులో 44 వేల గ్రామాలకి పైగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడింది. ఈ రాష్ట్రంలో మొత్తం గ్రామాల సంఖ్య 5 800. 1972 సంవత్సరాంతానికి అన్ని గ్రామాలకీ విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం వీరి లక్ష్యం.

దేశంలో అన్ని రాష్ట్రాలకంటె, తమిళనాడు రాష్ట్రంలోనే ఎక్కువ పంపుసెట్లకి విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడింది. 1971 సంవత్సరం అక్టోబరు నాటికి, ఈ రాష్ట్రంలో మొత్తం 5 లక్షల, 6? వేల పంపుసెట్లకి విద్యుచ్ఛక్తి లభించింది. ఈ విధంగా పై రెండు రాష్ట్రాలలోను తప్ప, మిగిలిన రాష్ట్రాలలో అభివృద్ధి ఎక్కువ స్థాయిలో జరగలేదు. అంతేగాక, లాభదాయకమైన గ్రామీణ విద్యుదీకరణ పథకాలను మాత్రమే రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులు ఎక్కువగా అమలు జరపడం వలన కూడా ఈ రంగంలో ఎక్కువ ఫలితాలను సాధించలేక పోయాయి. గ్రామీణ విద్యుదీకరణ పథకాలను సాంఘిక సంక్షేమ పథకములుగా అమలుజరుపవలసిన అవశ్యకత ఎంతైనా వుంది. ప్రత్యక్షంగా ఈ గ్రామీణ విద్యుదీకరణ పథకాల వలన రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులకు లాభదాయకమైన ఆదాయం రాకపోయినప్పటికీ, పరోక్షంగా గ్రామీణ ఆర్థికాభ్యున్నతిపై దీని ప్రభావం వుంటుంది. ఉదాహరణకు, ఒక గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం వలన, ఆ గ్రామంలో వ్యవసాయరంగంలో ఉత్పత్తి అనేక రెట్లు పెరుగుతుంది. తత్ఫలితంగా, ఆ గ్రామంలో అనేక చిన్న తరహా పరిశ్రమలు, వ్యావసాయిక పరిశ్రమలు వెలసి ఆ గ్రామం అనేక విధాలుగా అభివృద్ధి పొందుతుంది. ఈ విధంగా, గ్రామాలన్నీ ఆర్థికాభివృద్ధిని సాధించినపుడు, దేశాభ్యుదయానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఇంతేగాక, గ్రామీణ విద్యుదీకరణ వలన గ్రామీణ ప్రజలు పట్టణ నగర ప్రాంతాలకి తరలి పోకుండా అరికట్టవచ్చును. పట్టణ ప్రాంతపు ప్రజలు విద్యుచ్ఛక్తివలన పొందుతున్న అనేక ఆధునిక సౌకర్యములు ఈ గ్రామీణ ప్రజలకి కూడా లభ్యమైనపుడు ఈ తరలింపు నరికట్టడానికవకాశముంటుంది. ఈ విధంగా గ్రామీణ ప్రజలు పట్టణాలకి తరలిపోవడం వలన పట్టణ, నగరప్రాంతపు ప్రజలు అనేక విధములైన ఇబ్బందుల నెదుర్కొనవలసి వచ్చుచున్నది. అయితే కేవలం విద్యుచ్ఛక్తి సరఫరా వలన ఈ తరలింపు నరికట్టవచ్చునాయను సందేహము కలుగవచ్చును. కేవలం విద్యుచ్ఛక్తి సరఫరా వలన నిరోధింపలేకపోవచ్చును గాని, గ్రామీణాభ్యు

దయానికి విద్యుచ్ఛక్తి తప్పనిసరిగా అవసరము. గ్రామాలు పారిశ్రామికంగా అభివృద్ధి పొందినపుడు, ఈ తరలింపు నరికట్టవచ్చును. భారతీయార్థిక పరిశోధనా సంఘం గ్రామీణ జీవితంలో విద్యుచ్ఛక్తి వలన కలిగిన మార్పులని పరిశీలించింది. ఈ సంఘం పంజాబు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా చేసిన పిమ్మట, సగటున గ్రామానికి 13 మందికి ఉద్యోగాలు లభించినట్లు పేర్కొన్నది. అంతేగాక, విద్యుదీకరణ చేయబడిన 23 శాతం గ్రామాలలో పట్టణ ఎగ్రింటా లకు విద్యావంతులైన యువకుల తరలింపు తగినట్లుగా తెలియజేసింది. ఈ విధంగా, గ్రామీణ విద్యుదీకరణ వలన, పరోక్షంగా ప్రజలకెన్నో ప్రయోజనాలు కలుగుతాయి. కాబట్టి మొత్తం దేశ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ విద్యుదీకరణ పథకాలని చేపట్టవలసివున్నది. ఈ విషయంలో, మన రాష్ట్రంలోని అంచనాల సంఘం విద్యుచ్ఛక్తి బోర్డుని తీవ్రంగా విమర్శించింది. కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లో, మొత్తం విద్యుదీకరణ గావింపబడిన 3,762 గ్రామాలలోను, 776 హరిజనవాడలు విడిచిపెట్టబడ్డాయి. ఈ విధంగానే, 3,755 గ్రామాలు విద్యుదీకరణ చేయబడిన రాయలసీమలో 981 హరిజనవాడలు, 3000 గ్రామాలు విద్యుదీకరణ చేయబడిన తెలంగాణా ప్రాంతంలో 335 హరిజనవాడలు బహిష్కరింపబడ్డాయి. పై పథకాలు లాభదాయకం కాకపోవడం వలననే విడిచిపెట్టబడ్డాయని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు తెలియజేసింది. అయితే, మన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ విద్యుదీకరణ పథకాలలో, హరిజనవాడలు తప్పనిసరిగా చేర్చవలసినదిగా ఆదేశించినది. గ్రామసీమలను విద్యుదీకరణ గావించడానికి మరికొన్ని ముఖ్య ఆటంకాలున్నాయి. ఎక్కువగా గ్రామాలు విద్యుచ్ఛక్తి లభించే కేంద్రములకు చాల దూర ప్రాంతాలలో వున్నాయి. వీటికి విద్యుచ్ఛక్తిని సరఫరా చయడానికెక్కువ పెట్టుబడి అవసరం. ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టిన తర్వాత ఆ గ్రామాలలో సహజంగా విద్యుచ్ఛక్తి వాడకం తక్కువగా వుండడం వలన రాబడి తక్కువై పథకాలు లాభసాటి కాకపోవుచున్నవి.

గ్రామాలకి పొలిమేరలలో విద్యుచ్ఛక్తి సరఫరా వున్నప్పటికీ దూర ప్రాంతాలలోవుండే పొలాలలోని పంపుసెట్లకి సరఫరా చేయడానికి విద్యుత్ సామగ్రి కొరత వలన కూడా గ్రామీణ విద్యుదీకరణ పథకాలనమలు జరపడంలో ఎక్కువ జాప్యం కలుగుతున్నది. పై సమస్యలనన్నిటినీ దృష్టిలో పెటుకుని, గ్రామీణ విద్యుదీకరణ పథకాల నమలుజరపడానికి తగిన ఆర్థిక సహాయమును సమకూర్చి ప్రోత్సహించుటకు, కేంద్ర సేద్యపునీరు, విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ "రూరల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్" అనుపేర ఒక కార్పొరేషన్‌ని 1969 సంవత్సరం జూలై నెలలో స్థాపించింది. గ్రామీణ విద్యుదీకరణ పథకాల కార్థిక సహాయమందజేయడం, గ్రామీణ విద్యుత్ సహకార సంస్థల (రూరల్ ఎలక్ట్రిక్ కో-ఆపరేటివ్స్)కి ఋణ సహాయమందజేసి ప్రోత్సహించడం, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులకి ఋణాలను మంజూరు చేయడం ఈ కార్పొరేషన్ ప్రధాన ఆశయాలు. వెనుకబడిన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికుద్దేశింపబడిన ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుకి ఋణాలివ్వడం, ఋణాన్ని తీర్చవలసిన కాలపరిమితిని పెంచడంవంటి కొన్ని అదనపు సదుపాయాలన్నీ కార్పొరేషన్ యిస్తుంది. ఈ కార్పొరేషన్ నుండి ఎక్కువగా ఋణాలను పొందుతున్నది రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులు. ఇవిగాక, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మైసూరు, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో నెలకొల్పబడిన గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలు ఈ కార్పొరేషన్ నుండి ఋణ సహాయాన్ని పొందుతున్నవి. ఈ సహకార సంస్థలు ఒక్కొక్క ప్రాంతాన్ని ఎన్నిక చేసుకుని ఆ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు బాధ్యతను స్వీకరిస్తాయి. ఆ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి కనెక్షన్లన్నీ ఈ సంస్థే ఇస్తుంది. ఈ ఎన్నిక చేసిన ప్రాంతంలోని విద్యుచ్ఛక్తికి సంబంధించిన యంత్రాంగాన్నంతటిని ఈ సహకార సంస్థ విద్యుచ్ఛక్తి బోర్డు నుండి కొనుగోలు చేస్తుంది. అవసరమైన సరఫరాలైన్లు వేయవలసిన బాధ్యత కూడా ఈ సంస్థదే. ఈ విధంగా చేయడానికి, రూరల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ ఈ సహకార సంస్థలకు తక్కువ వడ్డీ ఋణాలనిస్తుంది. ఇటువంటి సహకార సంస్థలకు రూరల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ ప్రత్యేక వడ్డీ రేట్లను నిర్ణయించింది. రూరల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ 16 రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులు సిఫార్సు చేసిన గ్రామీణ విద్యుదీకరణ పథకాలకీ, పైన పేర్కొన్న అయిదు రాష్ట్రాలలోని పైలట్ రూరల్ ఎలక్ట్రిక్ కో-ఆపరేటివ్ ప్రాజెక్టులకి మొత్తం వెయ్యి మిలియన్ల రూపాయలు మంజూరుచేసింది. ఈ ప్రాజెక్టులు పూర్తియైనపుడు 15 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం లభిస్తుంది. 2 లక్షల 40 వేల పంపుసెట్లకి విద్యుచ్ఛక్తి సరఫరా లభిస్తుంది. అంతేగాక, 36వేల గ్రామీణ పరిశ్రమలకి విద్యుచ్ఛక్తి కనెక్షను లభిస్తాయి. ఇవిగాక, గత జూన్‌నెలలో రూరల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ మరొక 15 ప్రాజెక్టుల నమలుపరచడానికి సమ్మతిని తెలియజేసింది. ఈ ప్రాజెక్టులవలన, 10 రాష్ట్రాలలో మొత్తం 1610 గ్రామాలకి విద్యుచ్ఛక్తి లభిస్తుంది. ఈ ప్రాజెక్టులకి 7.57 కోట్ల రూపాయలకు పైగా ఋణం లభిస్తుంది. ఈ ప్రాజెక్టులలో మూడు ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలకీ, రెండు ప్రత్యేకించి అభివృద్ధి పొందిన కొండ ప్రాంతాలకి ఉద్దేశింపబడినవి. వీటితో మొత్తం రూరల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ 241 ప్రాజెక్టులకి 150 కోట్ల రూపాయలను (అయిదు రూరల్ ఎలక్ట్రిక్ కో-ఆపరేటివ్స్‌తో సహా) మంజూరు చేసింది. చతుర్థ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం మొత్తం 12.5 లక్షల సేద్యపు పంపుసెట్లకి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం. దీనిలో ఇప్పటికప్పుడే 8 లక్షల పంపుసెట్లకి విద్యుచ్ఛక్తి సరఫరా లభ్యమైంది. ఈ దశాబ్దం చివరకు మొత్తం 3 లక్షల, 40 వేల గ్రామాలు విద్యుదీకరణ చేయాలని ఆశయం అంటే, మొత్తం గ్రామీణ ప్రజలలో 80 శాతం ప్రజలు విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని పొందగలుగుతారన్నమాట. అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో, గ్రామీణ విద్యుదీకరణ రంగానికి 1400 కోట్ల రూపాయలు కేటాయింపబడాలని అంచనా, దీనివలన, అదనంగా 1.31 లక్షల గ్రామాలకి, 25 లక్షల పంపుసెట్లకి విద్యుచ్ఛక్తి సరఫరా లభ్యమవుతుంది.

కేంద్ర సేద్యపునీరు, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కె.ఎల్. రావుగారు సూచించినట్లుగా, భారత స్వాతంత్ర్య రజతోత్సవ సంవత్సరములో, ప్రతి రాష్ట్రంలోను, రోజుకి కనీసం ఒక హరిజనవాడను విద్యుదీకరణచేయడం ఎంతో సమంజసంగావుంటుంది

వందేమాతరం

ముదిగొండ వీరభద్రమూర్తి

ఏ మనక మరియు నవె దా
దా మరియును విస్మృతంబు బాణీ వలికె సం
గ్రామము జేసెను గోండుల
లో మొనగాడాంగ్లయోధు లుస్సురు మనగా

రామజీగోండ తతండు పరాక్రమనిధి
చిక్కి యురిదీయబడె నొక చెట్టుకొనకు
నతని పేరిట నా వృక్ష మనవరతము
పిలువబడుచుండు నిర్మలస్థలమునందు

పెద్ద జగడమ్ము పేసె గోవిందరావు
దేశపాండే సితాన్యుల ధిక్కరించి
భిల్లు లెలుకలపై గండుబిల్లులనగ
దూకినా రాహవమ్మున దోడు మొనసి

ద్విసహస్ర సంఖ్యభిల్లుల
యసమాన మహాబలాగ్ని కహితులు సమిధల్
కొన కెట్లో గెలిచిరి యే
దెస బొందే వోయె దెలియదే! నేటికిన్
జేలా జాగీర్దారుడు
హాలాలను జేసె యుద్ధమం దరులను ధీ
శాలి యతిడు పీర్జాదా
ఖ్యాలసితుడు రోహిలాల నాతడె నడపెన్

పై చే యయ్యెను రోహిలాలదియ యభ్యామర్దమం దెంత పే
పో చెండాడిరి దొడ్డమొత్తముతలల్ పూర్వాహ్నమధ్యాహ్నస
ద్రీచీనమ్ము జయమ్ము సాయమున మాటెన్ విజ్ఞవిజ్ఞైరి వా
రా చైతన్యము జీలు లేదిపుడు పీర్జాదా చనెన్ ఖైదియై.
హైదరబాదున నొకచో
మీద నొకడు కత్తి విసర మిడిగాయం బై
చే దెగె సేనాపతి కా
మాదిరిదే సంఘటిల్లె మరియొక్కండున్

కాలిచెను 'జహాంగిరుఖాన్'
సాలార్జంగురెసిడెంట్లు సౌధము విడిరాన్,
దూలె గుటి యనుకొనినవా
డాలాగే మిగిలె గోలి కందక సుఖియై

ఇట్టి సంఘటనల మౌల్వి ఇబ్రహీము
'బాజుఖాన్ను' జమతుజంగు బాలుగొనిరి
మరియొకండు మిర్దాచందు తెరలవెనుక
పురికి వెలి యైరి రెసిడెంటు పూనుకొనగ

పదునడి నొక్క చిత్రకథ ప్రాపిలె మిత్రమ తొల్లి పోరునం
బ్రదికిన 'రావుసాహెబు' చరించెను భాగ్యపురిన్ స్వతంత్రతా
కదనమునందు రెండవది ఘట్టము విచ్చటివారి పొందునం
బొదలగ జేయ దన్నెవరు పోలికవట్టవి వేస మూనుచున్

'నిర్మల' జాగీర్దారు స్వ
ధర్మము మడుపు బలె దాల్చి ధన్యుడు సేవల్
కూర్మి సలుప నటవించున్
వర్మమ్మున దనవు వోలె వర్తిలె నితడున్

అటనుండి రావుసాహెబు హైదరాబాదు చేరెన్
అట నుండి రావుసాహె బహిర్నిశల్ బోధకేసెన్
ఘటితమ్ముగా స్వరాజ్యమ్ము కల్గు మే లెంతయో సం
ఘటితమ్ముగా బ్రజాశక్తి కల్గు సౌఖ్య మ్మ దెంతో

రావు సాహెబు దుష్కర్మ మొనర్చి
చెప్పె నవరాత్రకథ యేమి చెప్ప నీకు!
జెప్పెదను పదపడి వించు చెవులు ముత్య
ములను దాల్చెనొ! కనులు కెంపులను రాల్చె

ఖాసోందీ పేణీ హ
ల్వా సోనాపట్టి బూంది లడ్డూ కోవా
ఆశించినంత జిడ్డుల్
పోసరిలె న్నేయి పేరి భోజనశాలన్

అటుల నన్నదాన మమరెను భాగ్యపు
రమ్మునందు నాడు ప్రతిదినమ్ము
రావుసాహె బున్న శాషన వాని సం
భావనయును సఖుడ! మఱపురాదు

వరహా శెవరీ మొహరీ
తరహాతరహాగ వటువు దత్విత పొందన్
కరదానమున శ్రుతి శా
స్త్రరుచిన్ దనియించె గవిత తాపిత లూన్చెన్

అనేకులు ధనైకు లిందరని కిచ్చి రెంతో ధనం,
బనేకులు బలైకు లిం దతని కిచ్చి రాత్మన్ బ్రవా
ర నిష్ఠతతి కంతకుం బ్రీతిభుజంబు హస్తంబు శా
ల్వ నేబదితులు రూకలం బరగు రీతి నాతండిడెన్

'బాలారా' వను రావు సాహెబున కెవ్వం డౌనొ తో డండ మా
నే లోకమ్మున వాని కండ యనుచున్ వేరూకలం బొందు దు
శ్శీలున్ రావును బట్టు కొన్నతడు నాచే నంచు వార్తన్నిజా
మాలింపన్ జదువన్ వెలార్చె దనరాజ్యం బంతటన్ కంపియై

కుచ్చు లేని టోపీల్, నల్ల కుచ్చు గలవి
యెఱ్ఱ టోపీల్, పలుచ పాగ లెల్లయెడల
గుంపులే గుంపు లాయె కుడ్య పత్ర
చిత్రితేతదు దంతాను శిలనమున

ప్రోగిన యెఱ్ఱై యున్న యుడి మోగ్రిన తప్పెట వాడవాడ లై
రాగులు చిప్పగాంద్రుసు దరాయుగ బట్టయు పద్రినాడు కా
రాగమునమ్ములేక తన రైతి మరాటియు రావు పేరు వా
డో! గదె కొక్క రతీర ఘటుం దరుదెంచును నాని వాడ కై

ఇంతవరకు నీకు నే చెప్పినది యెల్ల
నద్దమందు ముఖము నట్లు నేను
కాంచినదియ రావు గాంచి మాటాడితి
చౌరసీదునీని సౌధమందు

చాలాచాలా చెప్పెను
సాలవ యిది నాకు రావుసాహెబిదె నే
నాలోకించితి రేఖా
జాలము దత్కరతలమున సద్దుమణిగితిన్

పరులు చెడక యొకడు భాగ్యవంతుడు కాడు
మేము చెడక రాదు మేటి విజయ
మందు వా డటంచు ననె రావు సాహెబు
మరియు ననియె విట్లు మాటవరుస

రాదురాదు నెత్రు మాదృశులది కొంత
పారకే స్వరాజ్య పాలనమ్ము
వచ్చినపుడు దీని వ్యతిరేక మనుకొంట
భ్రమయనున్ గృతఘ్న భావసూచి

అదియును గాక దాన మిడి నట్టిది రే యనుకొమ్ము హబాబు లిం
దది కృతి దాని విల్వ తెలియన్ గల రెట్లు జనమ్ము! రోమనుల్
మొదలగు శూరజాతి జనముల్ బలెబైతృక మాస్తి పాడు సే
యు దనయు(దొబ్బవంచి చెమ టోడ్చి గడించిన నట్లుసేయునే ;

రాజిల్లు న్నయిజాముదండు త్రిసహస్రం బౌచు మా చౌరసీ
రాజాక్రింద రహస్య మాడును స్వతంత్రత్వమ్ముతద్వృద్ధితో,
బూజించెన్ దన యింట నుంచుకొని రావున్ పూవులన్ బెట్టిత
ద్భ్రాజిష్ణుండు తదీయసైనికులహో రాతోడులుంబూర్విబయాల్.

స్వర్గారోహణ పర్వపాత్రములుగా సత్కీర్తి నార్జించుచే
మార్గం బైతరి చాల కూరు కొనియున్ మారాజు తల్
పూర్విబయాల్
దుర్గస్థుండలె రావు నోమి రదియే తోరంబు బేగంబజార్
వర్గంబుల్ ధనికంబు లాతనికి దోడ్పాటీగి మెచ్చున్ దగున్.

పేయి యెల్లనైను వే లయ్యో రావుసా
హెబును బట్టుకొన లభించు నులుప
యనుచు చెప్పి వేగి యతనికి భృత్యులై
రదె ముఖప్రభావ మంద్రబుధులు.

సూగుర్తు కావు కలదా
రే గైకొను దైదుపే లిపే యుని యాకల్
మోగ్రిగింది కట్టి సందిన్
బేగొని యెదురకసె బ్రతుక చెర దెకందున్.

విరమింతు నిక నొక్కని
గుఱిచి తెలిపి తొలి గుంటికొనిరి సతాం
ధరణిన్ గుంపునివా రా
ధరాధిపతిభగినికొడుకు తగిలెన్ వానిన్

వాని పేరు 'రామారావు' వాని యసలు
పేరు 'మాధవరావు' తద్విరుద మొప్పు
'జంగబహదూరు'. 'శ్రీ మంతుసాహుచత్ర
పతి'య టన్న మాతుల ముద్ర వాని కొదవె

వల్లమానిన ధన మిచ్చి వాని నంపె
దాంతియాతోపె దండయాత్రలకు వాడు
చిక్కి చెఱసాల నుండియు మొక్కలించి
తప్పికొని వచ్చి దండుతో దండడించె

బీదరుజిల్లాలో న
ష్టీ దుర్గము నతడు మున్నడిన్ గొని ఖండా
నాదరసరి పరితోద
త్ప్రా దేశమునందు నిలిపె భగవాజెండా

నీయాడువాడె యాతం
డా యెడ మరి కొన్ని కోట లబుముకొనగ బై
టో యి పగరపాశెము మెం
డై యేగెను కొంతమంది యనుగులతోడన్

పురగిరికాననజనపద
చరు డా బహువేషధరుడు సమయము ఖర మై
యురులన్ బన్నుచు దవుల చి
వర కొక కోవెల బరుండి పరులకు జిక్కెన్

యావజ్జీవమ్మును కా
రావాసమునందు నిలుపు ప్రాపిలె రామా
రావునకున్ మున్వరుఖా
న్నా వెలసిన రోహిలాదళాయని కటు లై

పారతంత్ర్యాపగమకృతాభ్యాగమంబు
వట్టిపోయె జెమ్మయు లేక వారితోడ
నేటి నీ యాగమమ్ము పస్నీటి జల్లు
కాళరాత్రి యయ్యె న టంచు గథకు డరిగె.

నేరాలూ - నిరోధాలు

ఇల్లిందల సరస్వతీదేవి

ప్రతి మానవుడి జీవితంలో బాల్యదశ చాలా ముఖ్యమైనది. ఆ దశలో బిడ్డమీద తల్లిదండ్రుల ప్రభావమూ, వాతావరణ ప్రభావమూ చాలా ఉంటుందని శిశుమనస్తత్వ శాస్త్రజ్ఞుల అభిప్రాయము. శిశువు పెరిగి పెద్దవాడైన తరువాత అతడి జీవితంలోని మంచి చెడ్డలు బాల్యదశలోని వాతావరణము యొక్క పరిణామమేనని వాళ్ళ వాదన.

బిడ్డలు పుట్టినది మొదలుకొని కనీసం 18 సంవత్సరాల వరకూ మానసిక శరీరాభివృద్ధికీ – క్రమవికాసానికీ తల్లిదండ్రులు బాధ్యులని ఏ దేశంలోనయినా – ఏ శాస్త్రజ్ఞుడైనా తప్పకుండా చెప్తాడు. బిడ్డల మనస్సు అడవిలోని తీగల్లాగ అదేపనిగా ఎదుగుతూ కనబడినదానికల్లా పెనవేసుకుపోతుంది. దానిని విడదీయటం ఎవరివల్లాకాదు. ఆ తీగలా మనసు ఎదిగేటప్పుడు దానికి ఒక ఆలంబన–బిడ్డకు శారీరక, మానసిక, సాంస్కృతిక, వైజ్ఞానికాభివృద్ధి నిచ్చే ఆలంబన సిద్ధంగా ఉంచుకొని సాధించాలని శాస్త్రజ్ఞుల సూక్తి.

వృద్ధుడైన శాస్త్రజ్ఞుడొకాయన తాము గడించిన విజ్ఞానం అనుభవంలో కొంత కొరత ఉన్నదని బాధపడుతూ "నాకు మళ్లీ అవకాశం దొరికితే మా అమ్మ ఒళ్లో పడుకుని ఆమె చెప్పే కథలూ గాథలూ వినాలని ఉంది" అని అనుకునే వాడట. దీనిని బట్టి మానవ జీవితంలోని అసమగ్రతను పూర్తి చేయగలిగింది బాల్యదశ అని రూఢి అవుతుంది.

ఇందుకోసమే కాబోలు Child is father of the man అన్నాడు వర్డ్సువర్తు.

ఇంత ప్రాముఖ్యతగల బాల్యదశను మనము ఏ విధంగా తీర్చి దిద్దగలుగుతాము? అనుకుంటే చాలా దూరం ఆలోచించి తల్లిదండ్రులిద్దరూ చాలా శ్రమించవలసి ఉంటుంది. అనుకోక పోతే పరిణామాలు భయంకరంగా తయారయే ప్రమాదం ఉంది.

నాగరికత విపరీతమైన వేగంతో పెరిగిపోతున్నది. వైజ్ఞానికులు సృష్టి–స్థితిలయాలు – ఈ మూడింటినీ తమ హస్తగతం చేసుకుంటున్న కాలమిది. ప్రచారసాధనలు పత్రికలు, రేడియో, సినిమా, టెలివిజను వంటివి అధికమవుతున్న రోజులివి. నేటి మానవుడు ప్రతి నిమిషమూ జాగరూకతతో ఉండవలసిన కాలము ఈ కాలములోనే అడవి తీగలా కనబడిన దానికల్లా పెనవేసుకొని బిగుసుకుపోయే బిడ్డల మేధస్సును కాపాడుకోవాలని శాస్త్రజ్ఞుల హెచ్చరిక.

బిడ్డలు లేని ఒక వ్యాపారస్థులు తమయింటికి పొరుగింటి అబ్బాయిని పిలిచి రాసేపు అతడి ముద్దు మాటలువిని ఆనందించి బిస్కట్లు చాకెట్లు యిచ్చి ఇద్దరూ చెరొక బుగ్గ ముద్దు పెట్టుకుని –వాడిచేత పెట్టించుకుని జాగ్రత్తగా తిరిగి ఇంటికి పంపించేవారట. ఇలా కొన్నాళ్లయినతరువాత వాళ్ళయింట్లో చిన్నిచిన్న వస్తువులు అంటే చంచాలు, బల్లలమీద పెట్టుకునే బొమ్మల వంటివి, కనబడకుండా పోతూఉండేవి. ఆ దంపతులు దొంగను పట్టుకోవటానికి అనేక ప్రయత్నాలు చేశారు. ఒక రోజున ఆ పిల్లవాడు వచ్చేసమయానికి తలుపు చాటున ఉండి చూస్తే – కాగితాలు ఎగిరిపోకుండా బరువును పెట్టుకునే గాజు దిమ్మెను జేబులో వేసుకుని గడపదాటాడట. అంత ముద్దుగా ఉండే పసిబిడ్డ–నిర్మలంగా ఉంటుందనుకునే పసిబిడ్డ మనసులో ఈ మలినమయిన బుద్ధి ఎట్లా వచ్చిందా అని దంపతులు పడిన ఆశ్చర్యము ఇంతా అంతాకాదు.

నేరాలను గురించి ఆలోచిస్తే బిడ్డలు పద్దెనిమిది సంవత్సరాల లోపువాళ్లు ఎంత దుర్మార్గంగా–దౌర్జన్యంగా కఠినంగా ప్రవర్తిస్తారో ఎంత ఘోరమైన నేరాలు చేశారో–చేస్తున్నారో తెలుసుకుంటే మన కర్తవ్యమేమిటా అన్న బాధ కలుగక మానదు.

పిల్లలు నేరాలు చేయడంతోనూ పెద్దవాండ్లు బాధపడటంతోనూ ఆగదు. నేరస్తులు పట్టుపడటమూ శిక్షలు విధించబడటమూ వాటి పర్యవసానము.

1833 లో లండను నగరంలో 9సంవత్సరాల పిల్లవాడికి మరణదండన విధించబడ్డదట. అతడు చేసిన నేరము చాల చిన్నదే. ఆ అబ్బాయి ఒక యింటిలో ప్రవేశించి రెండు పెన్నీల ఖరీదుగల వస్తువులను ఎత్తుకొని పోయాడట. బోసెన్క్వే అనే న్యాయాధిపతి ఈ కేసును విచారించి మరణ దండన విధించాడట. ఆయన ఏంచేస్తాడు పాపం! అప్పటి న్యాయశాస్త్రం ఆ విధంగా ఉంది. ఆ రోజుల్లో చాల నేరస్తులకు చిన్నచిన్న నేరాలకే పెద్ద శిక్షలు పడేవి. చిన్న చిన్న దొంగతనాలు–కిటికీ అద్దాలు పగలగొట్టి ఇళ్లల్లో ప్రవేశించటమూ, రోడ్డుమీద తొక్కుడు బిళ్ల ఆడటం వంటివి పిల్లలనుకఠిన కారాగార శిక్షకు గురిచేసేవి. ఆ కారాగారంలో వాళ్లచేత బండ పనులు చేయించేవారు.

ఇరవయ్యవ శతాబ్దం వరకూ బాలనేరస్తులను ప్రత్యేకంగా పరిశీలించి ఈ సమస్యను బాగా పరిశోధించడం జరుగలేదు. అసలు 19–20 శతాబ్దాల వరకూ బాలనేరస్తులు ఒక సమస్యగానే కనబడలేదు సమాజానికి.

బాలనేరస్థులు చేసిన నేరాన్ని ఏ కోణంనుంచి పరిశీలించాలి? చేసిన నేరము దృష్ట్యానా?

నేరము చేసినవారి దృష్ట్యానా?

చేసిన నేరాన్ని బట్టికాదు—నేరము చేసిన వ్యక్తి యొక్క వయస్సును బట్టి—మానసిక స్థితిని దాని పరిపక్వతను బట్టీ అన్న నిర్ణయానికి వచ్చారు.

చేసిన నేరాన్ని బట్టి ఆలోచిస్తే నేరస్థుడికి తప్పకుండా శిక్ష విధించాలనిపిస్తుంది.

కాని ఆ నేరం చేసినదెవరా అని చూస్తే చిన్నారి పొన్నారి చిట్టిపాపలు—అమాయకమయిన పసిబాలలు. వాళ్ల ముఖాలు చూస్తే శిక్షించ బుద్ధి పుట్టదు.

ఈ రోజుల్లో నేరాలు ఎక్కువ శాతం పిల్లలూ యువకులూ చేసినవే. పిల్లల శారీరక మానసిక ప్రకృతిపైన వారిచేష్టలు ఆధార పడి ఉంటాయి. వాళ్ల ప్రకృతి ఎటువంటిదో తెలుసుకుంటే వారు చేసే నేరాలను కొంతవరకయినా నివారించటానికి వీలు కలుగుతుంది.

నేరస్థులు పుట్టుకతోనే తయారవుతారనే ఆ గుణము వంశ పారంపర్యంగా వస్తుందనీ ఒక వాదము ఉన్నది. ఇది 'సిజేర్ లోంబ్రోసో' అనే పాశ్చాత్య శాస్త్రవేత్త కాలంనుంచి వాదింప బడుతున్నది.

నేరస్థులు ఎలా ఉంటారు? వాళ్లని తెలుసుకోవడం ఎట్లా? వాళ్ల శారీరక నిర్మాణం వేరుగా ఉంటుందా ఎక్కడయినా? మనకు అనుభవం ఉన్న విషయం—నిజాయితీగల మనుష్యులలో నిజాయితీ ముఖాన కనబడుతుందా? కాగా—చెడ్డమనిషి ముఖం ఎంతో మంచిదిగా కనబడుతుంది. బుద్ధిమంతుడైన అబ్బాయి చాలా దుష్టుడుగా కనబడుతాడు. దుర్మార్గుడు తేనె లొలికిస్తూ తియ్య తియ్యగా మాట్లాడుతాడు.

వ్యక్తుల గుణగణాలు అనువంశికంగా వస్తాయన్న విషయాన్ని అనేకమంది శాస్త్రజ్ఞులు పరిశోధించారు. కాని ఈ విషయం ఇప్పటికీ బాగా సుబోధకం కాలేదు. పిల్లలలో వంశపారంపర్యంగా వచ్చాయని అనుకున్న గుణాలు ఎన్నో పరిశోధించగా పరిసరాలను బట్టి—పెంపకాన్ని బట్టి అలవడినట్టుగా తేలుతుంది.

కొంతమంది శాస్త్రజ్ఞులు బాలనేరస్థులను గురించి కొన్ని నిశ్చితాభిప్రాయాలు దృఢపరచుకున్నారు. కొంతమంది పిల్లలు పుట్టుకతోనే రాక్షస ప్రవృత్తిగలవారు. ఎదుటివారు సుఖ సంతోషాలతో ఉండగా చూసి భరించలేరు. కనబడ్డదానిని ధ్వంసం చేయాలనీ—నాశనం చేయాలనీ వాళ్ల మనస్సు ఎప్పుడూ తహతహలాడుతూ ఉంటుంది. ఇటువంటి పిల్లలకు మానసికంగా చికిత్స ఇవ్వగలిగితే వాళ్లు బుద్ధిమంతులుగా మారే అవకాశమున్నదని శాస్త్రజ్ఞుల అభిప్రాయము.

మెదడుకు సంబంధించిన వ్యాధుల వలన గానీ, మానసికమయిన బలహీనతవల్ల గానీ, పిల్లలు నేరాలు చేస్తారా? బాగా తెలివైన పిల్లలుగాని—బాగా తెలివిలేనివాళ్లుగాని నేరస్థులు అవుతారా అంటే ఈ రెండింటివల్ల కాదు. Emotional Balance భావోద్వేగం సమపాళంగా లేకపోవటంవల్ల పిల్లలు నేరాలను చేస్తారని ఒక వాదము.

నేరస్థులనందరినీ పరిశీలించి అనారోగ్యంగా ఉన్న పిల్లలు నేరాలను చేస్తారన్న నిశ్చయానికి రాగల అవకాశమొకటి ఉంది. నేరస్థులను పరిశీలిస్తే టాన్సిల్సు ఉన్నవాళ్లూ, పుప్పి పళ్ల వాళ్లూ, కళ్లజబ్బు, వినికిడిజబ్బుగలవాళ్లూ ఉన్నారట. అటువంటి సంకట లాడుతూ రోగంతో బాధపడుతూ ఉన్న పిల్లలు ఉద్రేకంతో నేరాలు చేస్తారట.

అయితే తప్పుడు పనులు చూసేవాళ్లంతా రోగపీడితులుండాలని ఎక్కడున్నది!

ఈ సమస్యను బాగా చర్చించి చూస్తే పిల్లలకు ఇంటా బయటా వాతావరణం ఆరోగ్యవంతమైనదిగా ఉంటే నేరాలు తగ్గే అవకాశం ఉందని తోచకమానదు. గృహ వాతావరణం ఈ సందర్భంలో మొదట చెప్పతగినది. ఈ రోజుల్లో గృహ వాతావరణం అతి వేగంగా మార్పు చెందుతున్నది. కుటుంబాలన్నీ విడిపోతున్నాయి. ఎక్కడోగాని ఉమ్మడి కుటుంబాలు లేవు. వెనుకటివలె పది మంది పిల్లలు ఒక చోట భోజనం చేసి—ఒక చోట పడుకునే పరిస్థితులు చాలా తగ్గిపోతున్నాయి. తాతలూ, బామ్మలూ దగ్గర కూర్చోబెట్టుకుని మంచి చెడ్డలు కథల రూపంలో చెప్పటాలు కూడా క్రమంగా మటుమాయమవుతున్నాయి. ఆర్థిక పరిస్థితులఒత్తిడివల్ల పట్టణాలలో గృహిణులు కూడా ఉద్యోగాలకు బయలుదేరుతున్నారు నాగరికత పెరిగిన కుటుంబాలలో ఆర్థికమైన ఒత్తిడి లేకపోయినా క్లబ్బుల ఒత్తిడి ఎక్కువ. సాయంకాలం కాగానే పిల్లలను ఇంటో నౌకరుల దగ్గర వదలి పెట్టి భార్యభర్తలు క్లబ్బులకు వెళ్లి తిరిగి రాత్రి పది గంటలకు పిల్లలు నిద్రపోయిన తరువాతనే ఇంటికి రావటం జరుగుతుంది. ఇటువంటి సందర్భాలలో పిల్లలు నౌకర్ల ఒద్దింపులలోగాని యథేచ్ఛగా గాని ఉండటానికి అలవాటు పడుతారు. తల్లిదండ్రుల వాత్సల్య పూరితమైన క్రమశిక్షణ వాళ్ళకు లభించే అవకాశము చాలా తక్కువగా ఉంటుంది.

తల్లిదండ్రులలో ఏకాభిప్రాయము—లేక సమరస భావం లేని సందర్భాలు కొన్ని ఉంటాయి. దంపతులు తమ తగవులలో పిల్లల అభ్యుదయాన్ని చూడలేకపోవడంకూడా సంభవము. విడాకులు తీసుకున్న కేసులు కూడా చాలా వుంటాయి. ఇటువంటి సందర్భాలలో తల్లిదండ్రుల క్రమశిక్షణ బిడ్డలకు లభ్యము కాదు.

పిల్లలు నాలుగైదు సంవత్సరాల నుంచి మిత్రుల ప్రభావానికి లోనవుతారు. బాల్య స్నేహితులు జీవితాంతం జ్ఞాపకం ఉంటారు. స్నేహితులలో మంచి చేసే వారున్నారు. చెడుపు చేసేవారూ ఉన్నారు. చెడు మార్గాలకు తిప్పే స్నేహితులే ఎక్కువగా ఆకర్షిస్తారు. స్నేహితుల ప్రభావం ఎంత ఉంటుందంటే తల్లిదండ్రులను కూడా తోసి పుచ్చేటట్టుగా ఉంటుంది.

ఈ రోజుల్లో సినిమాలు పిల్లల ఉద్రేకాన్ని రెచ్చగొట్టేటట్లుగా ఉంటున్నాయి. ఎవరికీ తెలియకుండా ఒడుపుగా దొంగతనాలు చేయటం సినిమాలలోనే పిల్లలు చూస్తున్నారు. కత్తులు విసరటం–సీసాలు విసరటం మొదలయిన హింసాత్మకపనులు సినిమా ద్వారానే పిల్లలు నేర్చుకుంటున్నారు. చౌకబారు నవలలద్వారా నిద్ర మాత్రలతో ఆత్మహత్యలు చేసుకోవటం చదువుతున్నారు.

ఇటువంటివన్నీ ఈ కాలంలో అరికట్టటమెట్లా? బాగా ఆలోచించి చూస్తే ఇది చాల పెద్ద సమస్య – జాతీయసమస్య.

ఈ సమస్యను ఒకవిధంగా పరిష్కరించటానికి అవకాశం ఉంది. పిల్లలకు అనుక్షణమూ వాళ్లను ఒంటరిగా ఉండనీయకుండా నిరంతరం స్కూళ్లలో ప్రోగ్రాం పెట్టటము–అవి పిల్లల మనస్తత్వాన్ని బాగా తెలిసిన ఉపాధ్యాయుడి పర్యవేక్షణలో జరగటము – ఆటలపోటీలు, క్రీడల కార్యక్రమాలను అధికము చెయ్యటము – సెలవులలో కూడా క్లాసు పాఠాలు కాక – విజ్ఞానకరమైన ఇతర విషయాలు బోధించటం – లలితకళలలో శిక్షణ ఇవ్వటం – మొదలైన వాటితో పిల్లలకు తీరిక లేకుండా చేయటమువల్ల చాల వరకు లాభించవచ్చు.

గృహిణులు ఉద్యోగాలకు వెళ్లేటప్పుడు పిల్లలను నౌకర్ల వద్ద విడిచిపెట్టకుండా ఉండాలంటే ప్రతి ఆఫీసుకూ అనుబంధంగా స్కూలువంటి ఒక సంస్థ ఉండాలి. మంచి శిక్షణ నివ్వగల గవర్నెస్ నియామకమవాలి.

ఫ్యాక్టరీలలో పనిచేసే వారి బిడ్డలు అనాథల్లా తిరగకుండా ఫ్యాక్టరీలకు సమీపంగా స్కూళ్లు–శిశువిహార్లు ఉండాలి.

ఇప్పుడు బాలనేరస్థులకు జైలుశిక్ష లేకుండా వాళ్లకు మంచి పాఠశాలలు – చేతిపనులు, లలితకళలు మొదలయిన వృత్తి విద్యలకు సంబంధించిన పాఠశాలలు ఉన్నాయి. బాలనేరస్థులు వాటిలోనే శిక్షణ పొందుతున్నారు.

అయినప్పటికీ నేరము చేసిన తరువాత చక్కదిద్దటం కంటే నేరము చేయకుండా ఉండటానికి ఎన్ని అవకాశాలు ఉన్నాయో అన్నిటిని ఉపయోగించుకోవడమే ఉత్తమ మార్గమవుతుంది.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతులు

ఏటేటా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ తెనుగు సాహిత్యంలో వివిధ శాఖలలో అత్యుత్తమ రచనలకు బహుమతులు ప్రకటిస్తుంది. ఆధునిక కవిత, చిన్నకథ, సాహిత్య విమర్శ, నాటకం, నవలలకు బహుమతులు యిస్తారు. 1972 సంవత్సరం బహుమతుల వివరాలు.

ఆధునిక కవిత :

శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్య

(ఈ జంటనగరాలు హేమంత శిశిరాలు)

కథానిక :

బీనాదేవి

(ఎ మేటర్ ఆఫ్ నో యింపార్టెన్స్)

సాహిత్యవిమర్శ :

డా॥ కె. సుప్రసన్నాచార్య

(సాహిత్య వివేచన)

నాటకం :

శ్రీ సుంకర సత్యనారాయణ

(నూరు కాకుల్లో)

నవల : (తరువాత ప్రకటింపబడుతుంది)

ఉత్తమ రచయిత్రి

శ్రీమతి కల్లూరి విశాలాక్షమ్మ

సంస్కృత విద్వాంసులు

శ్రీ కె. కె. శఠగోపరామానుజాచార్య

(విశిష్టాద్వైతం)

శ్రీ కొల్లూరు సోమశేఖర శాస్త్రి

(అద్వైతం)

ఆంధ్రప్రదేశ్‌లో లఘు పరిశ్రమలు

దేశములో వెనుకబడిన ప్రాంతాలకు వినిమయ వస్తువులు ప్రజల అందుబాటులో వుండడానికీ, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికీ లఘు పరిశ్రమల అభివృద్ధి తోడ్పడగలదని 1948 సం. పు భారత ప్రభుత్వ పారిశ్రామిక విధాన తీర్మానంలో పేర్కొనబడినది. 1956 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆమోదించిన రెండవ విధాన తీర్మానంలో కూడా ఇది నొక్కి వక్కాణించబడింది

ఒక విధంగా చూచినట్లయితే చిన్న స్థాయిపైన ఏదైన ఒక పరిశ్రమను ఆరంభించడం చాల సులభమని అనిపిస్తుంది ఐతే వాస్తవికంగా పరిశీలించినట్లయితే లఘు పరిశ్రమదారుడు యీ విషయంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసివస్తున్నది ఆర్థిక సౌకర్యాలు లేకపోవడం, ఉత్పత్తి పద్ధతులు కొంతవరకు మాత్రమే తెలియడం, పరికరాలు ముడి పదార్థాలు కొరతవుండడం. ఫ్యాక్టరీ స్థాపనకు మంచి వసతులు లభించకపోవడం మార్కెటింగు సౌకర్యాలను గురించి వివరాలు సరిగా తెలియకపోవడం మున్నగు ఇబ్బందులను అతను ఎదుర్కొనవలసి వస్తున్నది

పరిశ్రమదారులకు ప్రోత్సాహం

అయితే, ఇప్పుడు యీ ఇబ్బందులను సాధ్యమైనంతవరకు నివారించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొనింది. క్రొత్తగా పరిశ్రమలు స్థాపించదలచుకొన్నవారికి ఇప్పుడు అనేక సౌకర్యాలు సులభంగా లభిస్తున్నాయి సాంకేతిక సమస్యలు, ప్లానింగు ఉత్పత్తి, యంత్రపరికరాల ఎంపిక, వాటిస్థాపన, ముడిపదార్థాల సరఫరా, పరికరముల డిజైనుల తయారీ మున్నగువాటికి సంబంధించిన సాంకేతిక సలహాలను సహాయాలను విస్తరణ సంస్థలు, పరిశ్రమల సంస్థలు సులభంగా అందజేస్తున్నాయి అంతేకాకుండా పరిశ్రమదారులకు మార్కెటింగు సమస్యలను గురించి తగిన సాంకేతిక సలహాలు ఇవ్వడం వారికి శిక్షణ సౌకర్యాలు కల్పించడం సాంకేతిక పనులలో కళాకారులకు శిక్షణ ఇవ్వడం. వ్యాపార నిర్వహణ, మార్కెటింగు, నిర్వహణ విషయాలలో సహాయపడటం వగైరా విషయాలలో యీ సంస్థలు తోడ్పడుతాయి.

ఏదైనా ఒక పరిశ్రమను స్థాపించి ఒక వర్గానికి చెందిన వస్తువులను ఉత్పత్తి చేసే విషయంలో లఘు పరిశ్రమదారులకు ఇంతకుముందు తగిన అనుభవం లేకపోవచ్చు. అయితే అతనికి ఆ వస్తువుల వాణిజ్యవ్యాపారంలో అనుభవం ఉండవచ్చు ఈ వస్తువులను స్వయంగా ఉత్పత్తి చేయడానికి అతను సంకల్పించవచ్చు. ఈ క్రొత్త పరిశ్రమ అభివృద్ధికి అతనికి తగిన మార్గదర్శకత్వం అవసరం కావచ్చు.

పరిశ్రమల యాజమాన్య పద్ధతి

పరిశ్రమ ఇప్పుడు వ్యక్తిగత స్థాయినుంచి సామూహిక యాజమాన్యం వైపు మ్రొగ్గుచున్నది. తత్ఫలితంగా ఇప్పుడు వ్యక్తి హోదా, అతని సంపదకు బదులు, పరిశ్రమ నడపడానికి సామర్థ్యం నిపుణులకు అత్యంత ప్రాధాన్యం లభిస్తున్నది.

పరిశ్రమలలో ఏర్పడిన నిర్దిష్టమైన సమస్యలను పరిష్కరించి, పరిశ్రమ అభివృద్ధికి దోహదకారియగు పద్ధతులను ఒక క్రమ పద్ధతిలో ఆచరణలో పెట్టడమే, పరిశ్రమల యాజమాన్య పద్ధతి అని చెప్పవచ్చు.

వస్తువుల సిరీకరణ, ఉత్పత్తి, పరిశోధన, అభివృద్ధి, వర్క్ ఆర్గనైజేషన్, ఉత్పత్తి ప్లానింగు, కంట్రోలు విషయాలు క్రమ పద్ధతిలో సరుకుల క్రయ విక్రయాలు చేయడం, బడ్జెటరీ కంట్రోలు. విక్రయములను ప్రోత్సహించడం, సమష్టి సంప్రదింపులు, పనివారలకు శిక్షణ, ఎంపిక పద్ధతులు ఉత్పత్తి ఖర్చుల స్థిరీకరణ మున్నగు విషయాలన్నీ యాజమాన్య పద్ధతి క్రిందికి వస్తాయి.

లఘు పరిశ్రమకో సమర్థవంతంగా సమన్వయం ఏర్పడాలంటే, అందుకు ఐదు లక్ష్యాలు వుండడం అవసరం.

1. నిర్దిష్టమైన లక్ష్యాలు, విధానాలు, ఆశించిన ఫలితాలు కలుగడానికి స్పష్టంగా బాధ్యతలు అప్పగించడం జరగాలి.
2. మేనేజిమెంటు స్థాయిలలో విధి నిర్వహణ విషయంలో విషయ పరిజ్ఞానం వుండాలి.
3. ఏయే విషయాలలో ఏవిధమైన సమన్వయం వుండాలో స్పష్టంగా అవగాహన వుండాలి సమన్వయం విషయంలో గల పరిమితులుకూడా తెలుసుకొని వుండాలి.
4. పనివారల మధ్య, పనివారలతోకూడా సత్సంబంధాలకు దోహదకారియగు విధంగా యాజమాన్య పద్ధతి వుండాలి. విధి నిర్వహణ విషయంలో లోటు పాట్లు జరుగకుండా జాగ్రత్త వహించడం.

మార్కెటింగు సహాయం

పారిశ్రామిక, వాణిజ్య విషయాలలో అతి ముఖ్యమైనది మార్కెటింగు. దీనిపైన విక్రయం ఆధారపడి వుంటుంది, ఈ

విక్రయంపైననే ఉత్పత్తి ఆధారపడి వుంటుంది. సుమారు రెండు దశాబ్దాలుగా ఇండియన్ మార్కెట్లు ఉత్పత్తి యూనిట్లపై ఏవిధమైన ప్రభావమూ వేయలేకపోయినాయి. ఉత్పత్తి యూనిట్లుకూడా వినిమయదారుల అవసరాలు ఏమిటో తెలుసుకోకుండా పనిచేస్తున్నాయి. ఇందుకు రెండు కారణాలు వున్నాయి. ఒకటి విక్రయదారుని మార్కెటు రెండవది పరిమితమైన రక్షితమైన మార్కెటు. ఈ పరిస్థితి ఉత్పత్తిదారునికి మాత్రమే అనుకూలంగావుంది. మన పరిశ్రమదారులచేతుల్లో మార్కెటింగు చాలవరకు ఉపేక్షచేయబడింది. అయితే, ఇటీవల కొంతకాలంనుంచి పరిస్థితి కొంత మెరుగుపడింది. మార్కెటు అమ్మేవాడినుంచి కొనుగోలుదారులకు అనుకూలంగా మారిపోవడంతో, ఉత్పత్తి లక్ష్యం వినిమయదారుల అవసరాలు తీర్చడమేనని ఒక గుణపాఠం ఇప్పుడు నేర్చుకోవడం జరుగుతున్నది.

ఒక పరిశ్రమ ఉత్పత్తి ఆరంభించిన తరువాత, అది వుత్పత్తిచేసిన వస్తువులకు మార్కెటింగు సౌకర్యాలు కల్పించడం చాల ప్రధానమైన సమస్య. పరిమిత జ్ఞానం పరిమిత వనరులువున్న చిన్న పరిశ్రమదారుడు శాస్త్రీయ పద్ధతులలో తన ఉత్పత్తుల విక్రయం ఏర్పాటు చేయడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది. ఇదే కొనుగోలుదారు మార్కెటు అయినపుడు పరిస్థితి మరీ గడ్డుగా వుంటుంది.

సువిశాలమైనటువంటి మన భారతదేశంలో ఏ ఒక్క సంస్థ కూడా లఘుపరిశ్రమల ఉత్పత్తులకు మార్కెటింగు సౌకర్యాలు కల్పించడానికి పూనుకోవడం సాధ్యంకాదు. ఆవిధంగా చేయడం వాంఛనీయంకూడా కాదు. సరియైన వస్తువులను సమంజసమైన ఖర్చుతో ఉత్పత్తిచేసి వాటికి మార్కెటు కల్పించడం వ్యక్తిగత పరిశ్రమదారు బాధ్యత అయివుండాలి. అయితే వారికి మార్కెటు కల్పించడం వ్యక్తిగత పరిశ్రమదారు బాధ్యత అయివుండాలి. అయితే వారికి చేదోడు వాదోడుగా, జాతీయ లఘుపరిశ్రమల సంస్థ ఏజెన్సీ ద్వారా ప్రభుత్వం సాధ్యమైనంతవరకు మార్కెటింగు సహాయం చేస్తుంది. లఘు పరిశ్రమల ఉత్పత్తుల విక్రయానికి ఈ సంస్థ సంచారక శకటాలద్వారా, టోకు డిపోలద్వారా తగిన ప్రచారం చేస్తుంది.

ముడి పదార్థాల సరఫరా, పెట్టుబడి మూలధనం, యంత్ర పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామిక వాటికలు మున్నగు వాటికి సంబంధించిన విషయాలలో స్వయం ఉపాధి కల్పన పథకాల అభివృద్ధిని తీవ్రతరం చేయడం ఎంతో అవసరం. ఇప్పుడు లఘు పరిశ్రమలు ఆధునిక పద్ధతులలో, ఆధునిక యంత్ర పరికరాల సహాయంతో ఉత్పత్తికి పూనుకోవడంవల్ల భారీ యంత్ర పరిశ్రమల ఉత్పత్తులకు సాంప్రదాయకమైన లఘుపరిశ్రమల ఉత్పత్తులకు మధ్యగల ఉత్పత్తి తేడా సన్నగిల్లుతున్నది. ఆధునిక పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థలో లఘు పరిశ్రమల రంగం ఒక అంతర్భాగంగా పరిగణించబడుతున్నది. లఘు పరిశ్రమలు కూడా ఇప్పుడు అతి సున్నితమైన యంత్ర పరికరాలను, ప్రెసిషన్ పరికరాలు, మెషిన్‌టూల్సు, పారిశ్రామిక యంత్రాలను ఉత్పత్తి చేయగలుగుతున్నాయి. దిగుమతి సరుకులకు స్వస్తిచెప్పి, ప్రత్యామ్నాయంగా ఇతర సరుకులను ఉత్పత్తిచేయడంలో భారతదేశ లఘుపరిశ్రమలు గణనీయమైన కృషిచేస్తున్నాయి. అంతేకాదు. ఇటీవలి కొద్ది సంవత్సరాలుగా అవి వుత్పత్తి చేస్తున్న వస్తువులు విదేశాలకు విశేషంగా ఎగుమతి అవుతున్నాయి.

పట్టణ గ్రామీణ ప్రాంతాలలో కూడా లఘు పరిశ్రమల కార్యక్రమాన్ని భారీ యెత్తున చేపట్టి, తద్వారా దేశంలో పేదరికాన్ని, నిరుద్యోగాన్ని తొలగించడం సాధ్యం కాగలదు.

మునమ్మరు పంచాయితీ

(31వ పేజీ తరువాయి)

పంచాయతీ యెంతో శ్రద్ధ చూపించింది. చెరువులలో చేపలు పెంచి, చేపల పరిశ్రమ ద్వారా 2,300 రూపాయలు ఆదాయం సంపాదిస్తున్నది. చెరువుగట్లపైన కొబ్బరి మొక్కలను, అరటి మొక్కలను పెంచి వాటి ఫలసాయం ద్వారా 1969-70 సంవత్సరానికి 5075 రూపాయలు ఆదాయం సంపాదించింది. పంచాయతీ బంజరు భూమిలో పచ్చగడ్డిని పెంచుతున్నది. దీనివల్ల 600 రూపాయలు ఆదాయం లభిస్తున్నది. ఆర్థిక వనరులు సృష్టించడం వలన పంచాయతీకి 300 శాతం ఆదాయం పెరిగింది. 1951-52 సంవత్సరంలో ఆదాయ వనరులవల్ల 127 రూపాయల ఆదాయం లభించింది. కాని 1961-62 సంవత్సరంలో 1435 రూపాయలు వచ్చినవి. ఇప్పుడు అంటే 1970-71 సంవత్సరంలో 7655 రూపాయలు లభించింది. అంటే పంచాయతీ ఆదాయం 60 రెట్లు వనరులవల్ల పెరిగిందన్నమాట.

మునమ్మరు గ్రామపంచాయతీ తన ఆధీన ప్రాంతాలలో ఉన్న రహదారుల అభివృద్ధికిగాను యెంతో శ్రద్ధ తీసుకొంది. గ్రామంలో రహదారులను నిర్మించింది. రోడ్ల నిర్మాణానికిగాను 4500 రూపాయలు ఖర్చుచేసింది. వడిలినుంచి మునమ్మరు గ్రామాన్ని కలిపే రోడ్డును కూడ మునమ్మరు గ్రామపంచాయతీ వేసింది. అన్ని రోడ్లకు కంకర వేసింది.

ఈ గ్రామపంచాయతీ మురుగు కాలువలను నిర్మించింది. పంచాయతీ చిన్నచిన్న వంతెనలను నిర్మించింది.

మునమ్మరు గ్రామపంచాయతీ మురుగునొద్ద నిర్మాణానికి గాను ఆరువేల రూపాయలు ఖర్చుచేసింది. హరిజనులకు కూడా ఈ గ్రామపంచాయతీ ప్రత్యేక సదుపాయాలు కలుగజేసింది.

మహాభారతము

తెంపెగంటుల లక్ష్మణశాస్త్రి

62

రాక్షసుని బారినుంచి స్త్రీని రక్షించిన తదనంతరము ఇంద్రుడామెనుగూర్చి ప్రశ్నించెను. దానికామె ఇట్లు సమాధానము చెప్పెను.

స్త్రీ:— నేను ప్రజాపతి బిడ్డను. నా పేరు 'దేవసేన' నా సోదరి పేరు 'దైత్యసేన'. ఆమెను కేశిరాక్షసుడు అపహరించెను మేమిరువురము తండ్రి యాజ్ఞగొని యీ మానసపర్వతమునందు విహరించుటకు వచ్చుచుందుము. కేశిరాక్షసుడు ప్రతిదినమిచటికివచ్చి మమ్ము హరించుటకుగాను మాకెన్నియో ఆశలు చూపి ప్రోత్సహించుచుండెను. దైత్యసేన అతనిని వరించి స్వీకరించెను. నా కతనిపైన ప్రేమ లేకుండెను గనుక నిష్టపడలేదు. ఆమెను హరించిన యా యసురుడు నన్ను బలాత్కరించుచు నీచేత తాడితుడై పోయెను ఇప్పుడు నీవెవరినైన వీరపురుషుని చూపినచో నీ యాజ్ఞ ప్రకారమతనిని పెండ్లియాడెదను.

ఇంద్రుడు:— నీవు నాతల్లి సోదరికి పుత్రివి. నా తల్లిగూడ దక్ష ప్రజాపతి కూతురే నీ బలమెంతయో నీవే స్వయముగా చెప్పుము.

స్త్రీ:— నేను అబలను నా తండ్రి వరమువలన నాకు కాబోవు పతి బలవంతుడై దేవదానవులకు వంద్యుడగును.

ఇంద్రుడు:— దేవీ! నీ పతికి ఎటువంటి బలము ఉండగలదు?

స్త్రీ:— నా పతి, దేవ–దానవ–యక్ష–కిన్నర–ఉరగ–రాక్షసులను జయించు బలము గలవాడగును. నీతోపాటు ఉండి సర్వభూతములను జయించగలడు బ్రాహ్మణుల హితమును కోరుచు తనకీర్తిని పెంచుకొను వాడగును.

ఇంద్రుడు ఆ మాటలువిని 'ఈమెకోరిన గుణములు గలవాడు లేడుగదా యని దుఃఖించి చింతించెను. అంతట నింద్రుడు ఉదయించుచున్న సూర్యుని, అతనిలో ప్రవేశించుచున్న చంద్రుని చూచెను. అప్పుడు అమవాస్య ఆరంభించి యుండెను. అట్టి భయంకర ముహూర్తము నందు అతనికి ఉదయగిరి శిఖరము నందు దేవాసుర యుద్ధపు సూచనలు కనపడెను. ఎఱ్ఱని మేఘములతో గూడిన పూర్వ సంధ్యను ఎఱ్ఱని జలముతో ప్రకాశించుచున్న సముద్రమును చూసెను భృగువంశ మునులు, అంగిరసుని వంశపు మునులు వేరువేరుగా వేదమంత్రములను పఠించుచు సమర్పించిన హవిస్సును స్వీకరించి అగ్నిదేవుడు సూర్యునిలో ప్రవేశించుటను చూచెను అప్పుడు సూర్యుని సమీపమునందు ఇరువది నాల్గవ పర్వము ఉండెను అదిగా, తొలుత ఏ యమావాస్యాపర్వమునందు దేవదానవుల యుద్ధము జరిగియుండెనో. అప్పటినుండి పూర్తిగా ఒక సంవత్సరము తరువాత తిరిగి అట్టి సమయమే సంప్రాప్తమైయుండెను హోమము–సంధ్యావందనము ఇత్యాది ధర్మ కార్యములు చేయువేళలలో! అట్టి భయంకర ముహూర్తమాసన్నమైయుండెను. చంద్రుడు సూర్యరాశిలోనుండి యుండెను. అట్లు చంద్ర సూర్యులొక్కరాశిలోనేయుండు భయంకర ముహూర్తమునుచూచి యింద్రుడిట్లు తలచెను.

"అయ్యో! ఈ రాత్రి గడువులోపల భయంకర యుద్ధము తప్పక కలుగునని తోచుచున్నది. ఈ సింధునదిలోకూడ రక్తము ఎదురు ప్రవాహముగా పారుచున్నది నక్కలు నిప్పులుగ్రక్కుచు సూర్యునివైపుచూచి అరచుచున్నవి అగ్ని సూర్యునితో చంద్రుని సమాగము అతి రౌద్రముగా గోచరించుచున్నది. ఇప్పుడు చంద్రుడుగాని, అగ్నిగాని పుత్రుని కనినచో అట్టివాడీమెకు పతి కాదగును" అని తలచి యింద్రుడామెతో బ్రహ్మకడకుపోయి 'దేవా! ఈమెకు తగిన వీరుడగు పతిని చెప్పుడు' అని కోరెను. ఆ మాటకు బ్రహ్మదేవుడు 'ఇంద్రా! ఈ విషయమును నేనింతకు ముందే యోచించితిని. ఒక బలవంతుడగు వీరుడీమె కొరకు పుట్టబోవుచున్నాడు అతడు నీకు సేనాపతిగా నుండగలడు' అని చెప్పెను ఇంద్రుడు అది విని ఆమెను తోడ్కొని వసిష్ఠాది మునులున్న ఆశ్రమమునకు పోయెను

"అచ్చట బ్రహ్మర్షులుచేయు యాగములలో తమ హవిర్భాగములను తీసికొనుటకు అనేక దేవతలు వచ్చియుండిరి. మునీశ్వరులు వేదమంత్రములద్వారా 'అద్భుత' నామకాగ్నిదేవుని ఆహ్వానించుటతోడనే అతడు సూర్యమండలమునుండి ఆ యజ్ఞశాలకు వచ్చెను మునులిచ్చిన హవిస్సును దేవతలకు సమర్పించి తిరిగి పోవుచు, అచట బ్రహ్మర్షుల పత్నులు అతి రూపసౌందర్యవతులుండుటను చూచి వారిపై కామము నిలిపెను కాని అగ్నిదేవుడు వారి వలనను, వారి పతులవలనను భయపడి అప్పుడూరకుండెను కాని ఆ ఋషిపత్నులపై మోహమును వీడజాలక అగ్నిదేవుడు తాను 'గృహ్యాగ్ని'లో ప్రవేశించెను. గృహ్యాగ్ని సర్వదా

యిండ్లలోనుండునది గనుక ఆ రూపములోనుండి యెల్లప్పుడు ఆ మునిపత్నులను చూచుచు స్పృశించుచు నానందించవచ్చునని యట్లు చేసెను.

ఇట్లు గార్హపత్యాగ్ని'గ మారిన 'అద్భుతాగ్ని' ఆ ఋషిపత్నులను తన జ్వాలలతో స్పృశించుచు. చూచుచు నానందించెను. ఇట్లు చాలాకాలము గృహ్యాగ్నిలోనుండి యగ్నిదేవుడు కాముకుడయ్యెను. ఎంతకును ఆ స్త్రీలు గాని లభించక పోవుటచేత నిరాశచెంది యగ్ని తన శరీరత్యాగమును చేయుటకై వనమునకు పోయెను

దక్ష ప్రజాపతి కూతురగు 'స్వాహా' దేవి తొలుతనుండియే యగ్నిదేవుని కామించియుండెను. కాని యగ్నికి కామప్రవృత్తి గలిగినప్పుడుగాని తన యిష్టము నెరవేరదని అట్టి యవకాశమునకై ప్రతీక్షించుచుండెను ఇప్పుడగ్నిదేవుడు సప్తర్షుల భార్యలయెడల కామమోహితుడైన సంగతి కనిపెట్టి ఆ యవకాశమును పురస్కరించుకొని స్వాహాదేవి మునిపత్నుల రూపమును ధరించి యగ్ని కడకు పోయెను.

కుమారస్వామి జననము

"సప్తఋషులలో అంగిరసుని భార్య శివాదేవి. శీల–రూప–సౌందర్యములలో నితర ఋషిపత్నులకన్న మించినది కనుక స్వాహాదేవి తొలుత శివారూపమును ధరించి యగ్నికడకుపోయి యతనితో 'నేను కామబాధతో నున్నాను. నీ హృదయములో నాకు స్థానమిమ్ము. లేకున్నచో ప్రాణత్యాగము చేసెదను. నేను అంగిరసుని భార్యయగు శివాదేవిని. ఇతర ఋషిపత్నులు సలహాచేసి నీకడకు నన్ను పంపిరి' అనెను అది విని యగ్ని 'నేను ఋషిపత్నులయెడల కామభావమునోనున్నానని వారికెట్లు తెలిసెను?' అనెను ఆ మాటకు శివాదేవి 'అగ్నిదేవా! నీయెడల మాకు సర్వదా ప్రణయము ఉండెను. కాని నిన్నుజూచి భయపడుచుంటిమి. ఇప్పుడు నీ చేష్టలవలన నీ మనస్సులోని కామభావమును గుర్తించి నా యితర సఖులు నన్ను నీ కడకు పంపిరి స్వయముగావచ్చిన నాతో కామసుఖమును త్వరగా ననుభవించి నన్ను పంపుము నా సఖురాండ్రు నాకై యెదిరిచూచుచున్నారు. నేను శీఘ్రముగా తిరిగి పోవలెను' యనెను. తరువాతి కథ మార్కండేయ ముని ధర్మరాజునకిట్లు చెప్పదొడగెను:–

"రాజా! అప్పుడు అగ్నిదేవుడు ప్రేమపూర్వకముగా నామెను స్వీకరించెను శివారూపములోనున్న స్వాహాదేవి యతని యుపభోగ సుఖము ననుభవించి యతని వీర్యమును తనచేతిలోకి తీసుకొని యగ్నితో 'దేవా! నేనీ రూపములో తిరిగి పోయినచో దారిలో నన్ను చూచినవారు నాపై వ్యభిచార దోషమును ఆరోపించెదరు. కనుక ఈ రహస్యమును దాచుటకై గరుడ స్త్రీపక్షి రూపమును ధరించి పోయెదను' యనెను. యగ్ని అంగీకారముచేత స్వాహాదేవి గరుడపక్షి రూపమును ధరించి ఆ వనమును దాటిపోయి యెదుట రెల్లుగడ్డతో కప్పబడిన శ్వేతపర్వతమును చూచెను. ఆ పర్వతమును కన్నులలో విషమునింపికొని యేడుపడగలతోనున్న నాగరాజు రక్షించుచుండెను. ఆ పర్వతమునందనేక యక్ష–రాక్షస–మృగ–భూత–పక్షిగణములు భయంకరముగా నుండెను

"స్వాహాదేవి వెంటనే ఆ పర్వత శిఖరము పైకిపోయి ఒక బంగారు కడవలో తన చేతిలోని యగ్నివీర్యము వేసెను. తరువాత ఆమె అయిదుగురు ఋషిపత్నుల రూపములతో వేరు వేరుగా నగ్నితో సమాగమము చేయదలచెను కాని వసిష్ఠపత్ని యగు అరుంధతీదేవి యత్యంత తపశ్శాలిని. పాతివ్రత నిష్ఠ. ఆమె రూపమును స్వాహాదేవి ధరించజాలకుండెను. కనుక ఆర్గురి రూపములతో మాత్రము యగ్నిని ఆరుసార్లు కలిసి యతని వీర్యమును ఆరు పర్యాయములు బంగారు కడవలో వేసెను పాడ్యమి నాడు ఆమె వేసిన వీర్యము స్కందించి (తొణికి) క్రిందపడగా దానినుండి పుత్రుడుత్పన్నుడయ్యెను. స్కందితుడైనవాడు కనుక నతడు 'స్కంద' నామముతో ప్రసిద్ధుడయ్యెను ఆ బాలకునకు ఆరు శిరస్సులు, పన్నెండు చెవులు, పన్నెండు కన్నులు, పన్నెండు బాహువులు ఉండెను. కంఠము, కడుపు ఒక్కటే ఉండెను. విదియనాడు ప్రకటితుడయ్యెను తదియనాడు శిశువుగా కనపడెను. చవితినాడు స్కందుడు సర్వావయవములతో పరిపూర్ణుడయ్యెను. మెరపుతో కూడిన యెఱ్ఱని మేఘముతో కప్పబడియుండెను గనుక నాబాలకుడు ఎఱ్ఱని ఆకాశమునందు ఉదయించిన సూర్యునివలె ప్రకాశించుచుండెను. త్రిపురాసుర సంహారముచేసి పరమశివుడు విడచిపోయిన మహాధనస్సును స్కందుడు ధరించి బిగ్గరగా గర్జించెను. ఆ గర్జ ధ్వనితో నతడు త్రిలోకములను మూర్ఛిల్లజేయుచుండెను. ఆ ధ్వని విని అక్కడికి 'చిత్ర–ఐరావత' నామకులగు రెండు ఏనుగులు వచ్చెను. ఆరెంటిని రెండు చేతులతోను, మరియొక చేత శక్తి ఆయుధమును, వేరొక చేత మహాకాయముగల కోడిపుంజును ధరించి భయంకర సింహనాదము చేయుచు క్రీడించెను. మరి రెండు చేతులతో శంఖమును బట్టి ఊదెను. ఆ శంఖధ్వని సర్వప్రాణులకు భయము కలిగించుచుండెను. వేరు రెండు చేతులతో నాకాశమును కొట్టుచు నామహాసేనుడు మూడు లోకములను పానము చేయుచున్నాడా యనునట్లు కనపడెను. అట్లు పర్వతాగ్రముపైన గూర్చొని స్కందుడు భయంకరముగా బాలక్రీడలు సలుపుచుండగా సర్వప్రాణులు భీతిల్లి యతని శరణుజొచ్చెను.

"వారినతడు శాంతపరచి పర్వతాగ్రముపైన నిలచి బాణవర్షమును కురిపించెను. బాణములచే నా యగ్నిపుత్రుడు హిమవంతుని కొడుకగు క్రౌంచ పర్వతమునకు రంధ్రము చేసెను. ఆ రంధ్రమునుండి హంసలు, గ్రద్దలు మేరు పర్వతమునకు పోవుచుండును. ఆ దెబ్బకు తట్టుకొనజాలక క్రౌంచము ఆర్తనాదము చేయుచు క్రిందపడెను. అది చూచి యితర పర్వతములన్నియు భయపడుచు అరచెను. అది వినికూడ కుమారస్వామి యెంతమాత్రము చలించక శక్తి ఆయుధమును పైకెత్తి సింహనాదమును చేసెను. శక్తితో శ్వేతపర్వత శిఖరమును ఛేదించెను. ఆ భయముతో ఆ పర్వతము ఇతర పర్వతములతోబాటు భూమిని విడిచి ఆకాశమునకు ఎగిరిపోయెను. దానితో భూమి చీలిపోయి బాధితురాలై కార్తికేయుని శరణజొచ్చెను. అతని యనుగ్రహముచేత

తిరిగి బలముగలిగి భూమి శోభిల్లెను. పర్వతములుగూడ నతని శరణువేడి తిరిగి భూమిపైకి వచ్చెను. కనుక యుధిష్ఠిర మహారాజా! ఆనాటినుండి ప్రతి శుక్లపక్ష పంచమినాడు జనులు స్కంద పూజ చేసెదరు." అని చెప్పి మార్కండేయ మహాముని ధర్మరాజుతో తరువాతి కథ యిట్లు చెప్పదొడగెను:

కుమారస్వామి పోషణము

"మహాసేనుడు పుట్టగనే ఘోరములగు నుత్పాతములు చెలరేగెను. స్త్రీ పురుషుల స్వభావము విపరీతమయ్యెను శీతోష్ణ-సుఖదుఃఖాది ద్వంద్వములలో పరివర్తనము కలిగెను. దిక్కులు-ఆకాశము జ్వలించెను పృథివి గర్జించెను. ఇట్టి ఉత్పాతములను చూచి ఋషులు శాంతికర్మను చేసిరి 'చైత్రరథ' మనబడు నావనము నందలి ఋషులందరు 'అగ్ని, సప్తఋషుల భార్యలతో సంగమముచేసి లోకమునకు చాల అనర్థములను కలిగించెను.' అనిరి. మరికొందరు గరుడపక్షి రూపములోనున్న స్వాహాదేవిని 'నీవేయీ యనర్థమునకు కారణ' మని నిందించిరి. ఆమె 'ఇతడు నా పుత్రు' డని స్కందుని చేరదీసెను.

"ఈ సంగతి తెలిసి సప్తర్షులు తమ భార్యలను విడిచిరి. వసిష్ఠుడు మాత్రము అరుంధతిని విడువలేదు. ఋషు' లాబాలకుడు ఆరుగురి పుత్రు' డనిరి కాని స్వాహాదేవి మాత్రము 'తనకొడుకే' యనెను. విశ్వామిత్ర మహామునికి మాత్రమీరహస్యము తెలిసి యుండెను. అతడు కామపీడితుడైన అగ్ని వెనువెంటనే గుప్తముగా పోవుచు సమాచార మంతయు తెలిసికొని యుండెను. ఆముని బాలకునకు జాతకర్మాది కృత్యములను యథావిధిగా జరిపెను. కుమారస్వామి యొక్క సమస్త కార్యములను లోకహితమునకు ఆవశ్యకములని విశ్వామిత్రుడు చెప్పెను. అతడు ఆ కుమారునకు అత్యంత హితుడయ్యెను. 'స్వాహాదేవి ముని పత్నుల రూపము ధరించి అగ్నితో సంగమించెను. పత్నుల దోషమేమియు లేదు' అని విశ్వామిత్రుడెంత చెప్పినను సప్తర్షులు విశ్వసించక భార్యలను విడిచిరి.

"అప్పుడు దేవతలిందునితో 'స్కందుడు ఘోరమగు బలము గలవాడు సర్వలోకములను, నిన్ను, మమ్ము అందరని నశింపజేయును. కనుక నితనిని సంహరించుము' అని చెప్పిరి. 'ఈ బాలకుడు సామాన్యుడు. కాడు బ్రహ్మనుగూడ ఓడించగల పరాక్రమము గలవాడు. ఇతనిని నేను చంపజాలను, అని యింద్రు డనెను. అదివిని దేవతలిందునితో 'ఇక నీ బలపరాక్రమములు ఉడిగినవి. కనుక లోకమాతృకలందరు స్కందుని సంహరించుదురు గాక, యనిరి. వెంటనే ఆ మాతృకలు స్కందుని కడకుపోయి అతని తేజస్సు చూచి నిరుత్సాహము చెందిరి. అందరు స్కందుని సమీపించి 'బాలకా! నీకు మేము మాతలముగా నుండెదము. మా వద్దకు రమ్ము నిన్నుచూచి మా స్తనములందు పాలు స్రవించుచున్నవి. ఇవి త్రాగి మమ్ము ఆదరించుము! అని కోరిరి. స్కందుడు వారియెడల మాతృ ప్రేమగలవాడై వారి స్తన్యమును పానముచేయుటకు ఇచ్ఛగలవాడయ్యెను. అంతట స్కందుడు తన తండ్రియగు అగ్నిదేవుడచ్చటికి వచ్చుచుండుటను చూచెను. అతనికి ఆదర సత్కారపూర్వకముగా పూజచేసెను. అగ్నిదేవుడు మహాసేనుని ఆ మాతృకలతో కూడి సంరక్షించుచు నుండెను. ఆ మాతృకలందరి క్రోధము ఒకటిగా స్త్రీ రూపమును ధరించి త్రిశూలమును పట్టుకొని స్కందునకు 'దాది' యై అన్ని దిక్కులనుండి ఆ బాలకుని జాగ్రత్తగా కాపాడుచుండెను క్రూరస్వభావులు రక్తభోజనురాలునైన రక్త సముద్రపు బిడ్డ, మహాసేనుని పుత్రునివలె నొడిలోనుంచుకొని అన్ని విధముల రక్షించుచుండెను. అగ్ని దేవుడు గూడ మేక ముఖముగలవాడై, తన యితర సంతానముతో బాటు స్కందుని ఆ శైల శిఖరమునందు ఆడించుచు వినోదించుచుండెను

ఇంద్రాదులకు అభయదానము

"ఇట్లు అనేక గ్రహములు మాతృకలు, పార్షదులు రక్షించుచుండగా వినోదించుచున్న స్కందుని సందేహించి యింద్రుడు తన సైన్యసమేతుడై స్కందుని వజ్రాయుధముతో చంపుటకు వచ్చెను అప్పుడు కుమారస్వామి గూడ ప్రతి యుద్ధము చేయుటకు సంసిద్ధుడయ్యెను ఇరువురు యుద్ధసన్నద్ధులై సింహనాదము చేసిరి. ఆ ధ్వనికి గగ్గోలుపడి దేవసేన మూర్ఛిల్లెను. తనను సంహరించుటకు వచ్చుచున్న దేవసైనికులపై నగ్నిపుత్రుడగు స్కందుడు తన ముఖము నుండి నిప్పులు వారిపై ప్రసరింప జేయ జొచ్చెను. ఆ యగ్నితో సైనికులు సాయుధులుగా దహింపబడి క్రిందపడిరి. వారు చెదిరి పరుగెత్తిపోవుచు నాకాశమునందు నక్షత్రములు వలె బాసిల్లిరి. ఇట్లు దహింపబడుచున్న దేవతలు ఇంద్రుని యాశ్రయము వీడి స్కందుని శరణుజొచ్చి శాంతిల్లిరి. దేవతలు తనను విడిచిన తరువాత ఇంద్రుడు స్కందుని వజ్రాయుధముతో కొట్టెను. వజ్రాయుధము స్కందుని శరీరములో కుడివైపును ఛేదించెను వజ్రపుదెబ్బవలన స్కందుని కుడిపార్శ్వము నుండి యొకయువకుడగు వీరపురుషుడు పుట్టెను అతడు సువర్ణకవచము తొడిగికొని, చేత శక్తియాయుధమును ధరించి, చెవులలో దివ్యకుండలములను ధరించి వెలుగుచుండెను. వజ్రాయుధము ప్రవేశించుట (విశము) తో పుట్టినవాడు గనుక అతనికి 'విశాఖునామ' మేర్పడెను. అట్టిరెండవ వీరపురుషుని జూచి ఇంద్రుడు భయభ్రాంతుడై చేతులు జోడించి స్కందుని శరణు జొచ్చెను. అప్పుడు సత్పురుషుడగు స్కందదేవుడు దేవతలకు, ఇందునకు అభయ ప్రదానము చేసెను. ఇంద్రాది దేవతలప్పుడు హర్షించుచు వివిధ వాద్యవాదములతో వేడుకలు చేసికొనిరి.

స్కందుని పార్షదులు

"వజ్రపుదెబ్బతో స్కందునిపార్షదులుస్కందుని శరీరమునుండి అనేక కుమారులు పుట్టిరి, క్రూర స్వభావముగల ఆకుమారగ్రహములు గర్భస్థ శిశువులను, పురటిలోనున్న శిశువులను హరించుకొని పోవుదురు. వీరేకాక, అప్పుడు స్కందుని శరీరమునుండి బలశాలినులగు కన్యకలు గూడ పుట్టిరి. కుమారగ్రహములు స్కందుని తమతండ్రిగా భావించిరి. స్కందుడు ఈ యందరితోను కూడియుండి మేక ముఖము గలవాడై యుద్ధమునందు తన రక్షణము చేసికొను చుండెను. అతనికి 'భద్రశాఖ' కౌస యను మరిరెండు పేర్లు ఉండెను.

కుమారగ్రహముల తండ్రియని స్కందుని పిలుచుచుందురు. సంతానమును కోరువారు అగ్నిస్వరూపుడగు రుద్రుని, స్వాహా స్వరూపురాలగు ఉమాదేవిని కొలిచెదరు. అట్లు పుట్టిన కన్యకలు స్కందుని వద్దకు వచ్చి 'మాకేమి యాజ్ఞ యిచ్చెదవు. మేము సర్వజగత్తునకు మాతలము కాదలచితిమి. సర్వదా పూజ్యురాండ్రము కావలెనని యిదే మా యిచ్ఛ. దానిని మీరు పూర్తి చేయవలెను." అని వేడిరి ఆ మాట విని స్కందుడిట్లనెను:

"సరే-మంచిది మీరందరు పూజ్యమాతలగుదురు మీలో కొందరు 'శివా' నామముతోను, మరికొందరు 'అశివా' నామముతోను ప్రసిద్ధి వహించెదరు." అది విని యా మాతృకలు స్కందునిగూడ తమ పుత్రునిగా భావించి యచటినుండి వెడలిపోయిరి. 'కాకీ-హలిమా-మాలినీ-బృంహతా-ఆర్యా-పలాలా-వైమిత్రా, నామములగల యేడుగురు శిశుమాతృలు, అనబడుదురు. స్కందుని కృపవలన నీ యేడుగురికి 'శిశు' అను పేరుగల యొక పుత్రుడు పుట్టెను. అతడతిభయంకరముగా నెఱ్ఱని కన్నులతో దీపించుచుండెను. ఇతనితో కలిపి యేడుగురిని (మొత్తము ఎనమండుగురు) 'వీరాష్టకము' అని యందురు. వీరితో స్కందుని కలిపినచో 'వీరనవకము' అని వీరిపేరు ప్రసిద్ధిమయ్యెను. స్కందుని ఆరవముఖము మేక ముఖమే యగును. ఆ షణ్ముఖుని సర్వదామాతృగణము సేవించుచుండును. స్కందుని ఆరు ముఖములలో నారవదగు మేక ముఖమే ఉత్తమమైనది. శక్తిని ప్రయోగించుటచేత నతనికి 'భద్రశాఖ' నామము ప్రసిద్ధమయ్యెను. ఇట్లు శుక్లపంచమినాడు వివిధ పార్షదులు పుట్టిరి. షష్ఠినాడు భయంకర యుద్ధము జరిగెను.

స్కందునకు దేవసేనాధిపత్యము

మార్కండేయ మహాముని తరువాతి కథను ఇట్లు చెప్ప దొడగెను:- యుధిష్ఠిర మహారాజా! స్వర్ణమయమైన కవచము, మాలిక, కిరీటము ధరించి స్కందుడు కన్నులనుండి స్వర్ణకాంతులు వెదజల్లుచు ఆసనముపైన కూర్చొనియుండెను. మూడు లోకములకు అతడు ప్రియుడుగానుండెను. అట్లున్న ఆ కూరుని కమల శోభమూర్తి మతియై స్వయముగా వచ్చి అతనిని ఆశ్రయించెను. కార్తికేయుడు పద్మశోభతో విరాజిల్లుచు పున్నమ చంద్రునివలె శోభిల్లుచుండెను. అప్పుడతనిని అనేక బ్రాహ్మణులు పూజించిరి. అతనిని గూర్చి ఋషులీవిధముగా అనిరి:-

"కార్తికేయా! నీకు మంగళమగుగాక. లోకములకు సుఖకరుడవగుదువుగాక. నీవు పుట్టి ఆరుదినములు మాత్రమే అయినప్పటికిని అన్ని లోకములను నీ యధీనములోకి తెచ్చికొంటివి. అన్ని లోకములకు అభయమిచ్చితివి కనుక, నేటినుండి నీవే యింద్రుడవుగా నుండి త్రిలోకములను పాలింపుచుండుము." ఆ మాటలు విని స్కందుడు 'మునులారా! ఇంద్రుడు లోకములకెట్టి ఉపకారమును చేయును? అతడు సమస్త దేవతలను ఏ విధముగా రక్షించుచున్నాడు? చెప్పుడు" అని యడుగగా ఋషులిట్లనిరి:-

'ఇంద్రుడు సంతుష్టుడైనచో సమస్తప్రాణులకు బలము, తేజస్సు, సంతానము, సుఖము ఇచ్చును. ప్రాణుల కోరికలన్నియు పూరించును. ఇంద్రుడు దుష్టసంహారమును శిష్టరక్షణము చేయుచు ప్రాణులను స్వస్వకర్మ పరిణామునందు ఆదేశించును. అతడు సూర్య-చంద్ర-అగ్ని-వాయు-పృథివీ-జలముల స్వరూపమును ధరించి వారు లేనప్పుడు వారి కార్యములను నిర్వహించును కార్తికేయా! ఇంద్రునియొద్ద సమస్తమునకు అతి నిక్కు అమితమైన బలము ఉండును. నీవుకూడ అధిక బల సంపన్నుడవు కనుక నీవే మాకు ఇంద్రుడవు కమ్ము.' ఆ మాటలు విని యింద్రుడు, స్కందా! నీవే యింద్రుడవై మమ్మందరను సుఖపెట్టుము నీవే యింద్రపదవికి సర్వథాయోగ్యుడవు. కనుక నేడే నీవీ పదవియందు అభిషేకమును చేయించుకొనుము.' అని యనెను అదివిని స్కందుడు, 'ఇంద్రా! నీవే స్వస్థచిత్తుడవై యింద్రపదవియందు ఉండి మూడు లోకములను ఏలుము విజయమును సాధించుము. నేను నీకు సేవకుడనుగా నుండెదను. ఇంద్రుడగుటకు నాకు ఇష్టములేదు.' అనెను. అప్పుడాయిరువురకు నిట్లు సంవాదము జరిగెను.

ఇంద్రుడు:- వీరుడా! నీవు అద్భుతబలసంపన్నుడివు కనుక శత్రు సంహారమును నీవే చేయుము. నేను నీవు చూచుచుండగానే ఓడిపోయి బలహీనుడనయితిని గదా! నన్ను జనులు పరిహసించెదరు. నీవుండగా నేనా పదవికి అర్హుడను కాను. జనులు మనయిరువురకు ద్వేషము గూడ కల్పింప జూచెదరు. అప్పుడు నీవు నాతో వేరుపడినచో ప్రపంచ ప్రాణులుగూడ రెండు వర్గములుగా విడిపోవును. అప్పుడు ప్రపంచ జనుల నిర్ణయముగూడ రెండు విధములుగా చీలిపోవును. అప్పుడు మనలో మనకు యుద్ధము సంప్రాప్తమగును. ఆ యుద్ధములో నీవే గెలిచెదవని నా నమ్మకము. కనుక ఈ అనర్థములను నివారించుటకుగాను నీవే యింద్రుడవు కావలెను.

స్కందుడు:- ఇంద్రా! నీవే దేవరాజ్యాధిపత్యమును వహించుము. నీవే మూడు లోకములకు, నాకును ప్రభువైయుండుము. నీ యాజ్ఞను నెరవేర్చుచుండెదను. ఇంతమాత్రము దయ నాపై జూపుము.

ఇంద్రుడు:- వీరాగ్రేసరా! నీ మాట ప్రకారము నేనే యింద్రుడనుగా నుండెదను. కాని నిక్కముగా నీవు నాయాజ్ఞను నిర్వర్తించువాడవైన యెడల వెంటనే నీవు దేవసేనా పతిత్వమును వహించి సైన్యమును నడపుము. నిన్ను సేనాధిపతిగా అభిషేకించెదను.

స్కందుడు:- దానవుల నాశనము కొరకును, దేవతల కార్యసిద్ధి కొరకును గో-బ్రాహ్మణ హితము కొరకును నన్ను దేవ సేనాధిపత్యమునందు అభిషేకించుము.


(సశేషము)

కడపలో మార్కెటు యార్డుకు శంకుస్థాపన

మార్కెటింగ్ శాఖామంత్రి, శ్రీ డి. మునుస్వామి ఇటీవల కడపలో మార్కెటింగ్ యార్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తూ వాణిజ్యాన్ని మెరుగుపరచి, రైతుల పరిస్థితులను బాగుచేయడానికి మార్కెటు యార్డును నిర్మించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో మార్కెటింగ్ అభివృద్ధి పరచడానికి సంబంధించిన సమగ్రమైన పథకాలను రూపొందించి అంతర్జాతీయ అభివృద్ధి మండలికి, ప్రపంచబ్యాంకుకు సమర్పించడం జరిగిందనీ, రు. 45 కోట్ల మేరకు సహాయాన్ని కూడా కోరడం జరిగిందనీ వెల్లడించారు. వారినుండి సహాయం లభించిన తరువాత రాష్ట్రమంతటా మార్కెటు యార్డుల నిర్మాణం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఉత్సవానికి అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ వ్యాపారస్థులు, సన్నకారు రైతులు తమ ఉత్పత్తులను విక్రయించడంలో ఎదుర్కొంటున్న యిబ్బందులను గూర్చి వివరించారు.

పాల శీతల కేంద్రానికి ప్రారంభోత్సవం

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నరసారావుపేటలో రూ. 4.22 లక్షల ఖర్చుతో నిర్మించబడిన పాల శీతల కేంద్రానికి అక్టోబరు 3 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ సంగం జాగర్లమూడి దగ్గర రూ. 1.6 కోట్ల ఖర్చుతో రెండవ పాల ప్రాజెక్టు ఏర్పాటు చేయబడుతుందని చెప్పారు. నెల్లూరు, గుంటూరు జిల్లాలనుండి సేకరించిన పాలు యీ ప్రాజెక్టుకు సరఫరా చేయడం జరుగుతుంది. నరసారావుపేటకు 30 మైళ్ళ పరిధిలో ఉన్న గ్రామాలలో రైతుల వద్ద నుంచి 12,500 లీటర్ల పాలు సేకరించడం జరుగుతుందని కూడా ఆయన తెలిపారు. మంత్రి ఇంకా ఇలా అన్నారు. గురజాలలో ఒక పాల శీతల కేంద్రం, నరసారావుపేట ఒంగోలుల మధ్య మరొక పాల శీతల కేంద్రం త్వరలో ఏర్పాటు చేయబడతాయి. పాడి పశువుల కొనుగోలుకుగాను సమాజంలో బలహీన వర్గాలవారికి ఋణ సౌకర్యాలు కల్పించబడుతాయి. ప్రజలు తమ ఆర్థికాభ్యున్నతి కొరకు లాభసాటియైన పాడిపశువులను పెంచడం మంచిది. కృష్ణాజిల్లాలో బీదప్రజల శ్రేయస్సుకై ఆరంభించబడిన పాలసహకార సంఘాలు విజయవంతంగా పని చేస్తున్నాయి. గుంటూరు జిల్లాలో ఇటువంటి పాల సహకార సంఘాలను ఇంకా ఎక్కువ సంఖ్యలో నడపడం చాలా అవసరం అని ఆయన అన్నారు.



కేంద్ర యాత్రా విభాగాల, పౌర విమానయాన శాఖా మంత్రి శ్రీ కరణ్‌సింగ్ నవంబరు 7న తిరుపతిలో విమానాశ్రయానికి ప్రారంభోత్సవం చేశారు.


జిల్లా ప్రాంతంలో ఉన్న ప్రజలు పాడిపశువుల పోషణకు పూనుకొన్నందుకు మంత్రి ఆ ప్రాంతపు రైతులను అభినందించారు.

ముల్కీ నిబంధనను గురించి ప్రస్తావిస్తూ తెలంగాణా–ఆంధ్ర ప్రజల ప్రయోజనాలను కాపాడడానికి కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి ఒక పరిష్కార మార్గాన్ని పరిశీలిస్తున్నారని విద్యార్థులు, యువకులు, ఎన్.జి.వో.లు ప్రశాంతంగా ఉండాలని, రాష్ట్ర సమైక్యతకు ప్రశాంతకరమైన వాతావరణము నెలకొల్పాలని మంత్రి ఉద్బోధించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ వెంగళరెడ్డి యీ పాల శీతల కేంద్రం ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ పాల శీతల కేంద్రాలలో స్థానిక ప్రజలకు ఉద్యోగాలు కల్పించాలని, పాడిపశువుల అభివృద్ధికి గాను షెడ్యూలు బ్యాంకులు రైతులకు ఇంకా ఎక్కువ స్థాయిలో ఋణ సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

పాల కమీషనరు శ్రీ వి. సూర్యప్రకాశరావు ప్రసంగిస్తూ రైతులు శ్రేష్ఠమైన పాలు సరఫరా చేయాలని చెప్పారు, తెలంగాణా ప్రాంతములో ప్రస్తుతం 18 పాల శీతల కేంద్రాలు పనిచేస్తున్నాయని, త్వరలో మరికొన్ని కేంద్రాలు ఆరంభించబడుతాయని చెప్పారు.

శ్రీ ఎం. రామకృష్ణారెడ్డి సాంకేతిక నివేదిక సమర్పించారు.



వరంగల్లు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ బి. జనార్దనరెడ్డి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సభలో ప్రసంగించారు.



అవతరణ దినోత్సవ సందర్భంగా కుమారి వైజయంతిమాల (పైన) కుమారి శోభారాణి (క్రింద) నృత్యప్రదర్శనలు,



నవంబరు 13 వ తేదీన భారత నౌకాదళ ప్రధానాధిపతి అడ్మిరల్ ఎస్. ఎమ్. నందా విశాఖపట్నంలో డ్రైడాక్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.



గుంటూరులో రాష్ట్ర అవతరణ దినోత్సవం

గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారత రెడ్డి నవంబరు 1న గుంటూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సభను ప్రారంభోత్సవం చేస్తూ విశాలమైన ఆంధ్రప్రదేశ్‌లోనే తెలుగు ప్రజల అభ్యున్నతికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర సమైక్యతను, సమగ్రతను ప్రజలు తీవ్రంగా కృషిచేయాలని ఆయన పిలుపు చేశారు. రాష్ట్ర అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినదని చెబుతూ, ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్రంలో లభించే సహజ సిద్ధమైన వనరులన్నిటిని పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. వినుకొండ ప్రాంతాన్ని పారిశ్రామికంగా త్వరలోనే అభివృద్ధి చేయటం జరుగుతుందని చెప్పారు.

సభకు అధ్యక్షతవహించిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కోదండ రామయ్య ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్య సౌకర్యాలు మూడింతలు పెరిగాయని అన్నారు.

ఖమ్మంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

ఖమ్మంలోని జిల్లా సమాచార కేంద్రంలో నవంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించబడింది.



ఖమ్మంలో జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొనిన కవులు

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఆర్. భువన సుందరరెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ సమగ్రత, సమైక్యత కాపాడబడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కవి సమ్మేళనం జరిపారు. రాష్ట్ర సమైక్యతపై 18 మంది కవులు కావ్యగానం చేశారు. కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.

చిత్తూరులో రాష్ట్ర అవతరణ దినోత్సవం

చిత్తూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వి. రామస్వామి రెడ్డి అధ్యక్షతన చిత్తూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించబడింది. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ప్రసంగిస్తూ భాషారాష్ట్రాల ఏర్పాటుకు జరిగిన ఉద్యమ చరిత్రను వివరించారు.

మంగినపూడిలో యాత్రికుల విశ్రాంతి గృహం


కేంద్ర యాత్రిక, పౌరవిమాన యాన శాఖ స్టేట్ మంత్రి డా. సరోజినీ మహిషి నవంబరు 2వ తేదీ, మంగినపూడి బీచిలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధ యాత్రిక శాఖ ఏర్పాటుచేసిన యాత్రిక విశ్రాంతి గృహానికి ప్రారంభోత్సవం చేస్తూ దేశంలో విదేశీ మారక ద్రవ్యం సంపాదిస్తున్నవాటిలో టూరిజం ప్రధాన పాత్ర వహిస్తున్నదని గత సంవత్సరం సంపాదించిన రు. 60 కోట్ల విదేశీ మారక ద్రవ్యంలో టూరిజం ద్వారా రు. 40 కోట్లు సంపాదించబడిందని అన్నారు. విదేశీమారక ద్రవ్య సంపాదన నిమిత్తం 5-స్టార్ హోటల్స్ నిర్మాణానికి అధిక మొత్తాలను ఖర్చుచేయడం జరిగింది. టూరిజం పెంపుదల నిమిత్తం యాత్రిక హోటల్స్ నిర్మాణానికి 6½ శాతం వడ్డీపై ఋణాలు మంజూరు చేయడానికి రు. 100 కోట్లు కేటాయించడం జరిగిందని ఆమె అన్నారు. విదేశీయాత్రికులకు ఎక్కువగా స్వాగతం చెప్పడానికి ప్రాతిపదికగా స్వదేశీయాత్రికుల సంఖ్యను పెంపొందించడానికి కృషిచేయాలని డా. మహిషి అన్నారు. టూరిజం పై మన దృక్పథం పూర్తిగా మారాలని, దేశంలోని వివిధ ప్రాంతాలలో 20 యువజన హాస్టళ్లను నిర్మిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ ప్రాంతాన్ని యాత్రిక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి కృషిచేయబడుతున్నదనీ, రు. 11 లక్షల ఖర్చుతో 2 ఏర్ కండిషన్ లాంచీలను ఏర్పాటు చేస్తున్నారనీ మంత్రి అన్నారు.


సంస్కృతీ, వివాహాది సంప్రదాయాలను ప్రతిబింబించే కొండపల్లి బొమ్మలను మంత్రి శ్లాఘించారు. టూరిజం వ్యవహారాలలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని మంత్రి అభినందిస్తూ కాటేజీల నిర్మాణంలో ప్రైవేటు సంస్థలకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయం అందజేస్తుందని హామీ యిచ్చారు.

సమావేశానికి అధ్యక్షతవహించిన రాష్ట్ర టూరిజం శాఖా మంత్రి డా. దేవానందరావు ప్రసంగిస్తూ, రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర బడ్జెటులో రు. 6 లక్షలు మాత్రమే కేటాయించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం రు. 40 లక్షలు ఖర్చుకాగల వివిధ పథకాలను మంజూరు చేసిందని అన్నారు. తిరుపతిలో విమానాశ్రయాన్ని నిర్మించినందుకు కృతజ్ఞతలు తెల్పారు. ప్రకృతిసిద్ధమైన మంగినపూడి బీచి అభివృద్ధికి ఉదారంగా విరాళాలు అందజేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టరు, శ్రీ జి. కుమారస్వామిరెడ్డి ప్రసంగిస్తూ మంగినపూడి బీచి, అభివృద్ధికి లక్ష రూపాయాలు గ్రాంటు ఇచ్చినట్లు వెల్లడించారు.



ప్రొద్దుటూరులో ఇటీవల శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా. జగన్నాథరెడ్డి ప్రకాశం ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేశారు



ప్రదర్శనను తిలకించిన కడప జిల్లా కలెక్టరు, ఎం.ఎల్.ఏ. కె. సుబ్బారావు ప్రభృతులు

అంతకుముందు సమాచార శాఖ డైరెక్టరు శ్రీ పి. వామన రావు సభికులకు స్వాగతం చెబుతూ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి తీవ్రంగా కృషి జరుగుతున్నదని అన్నారు.

నల్లగొండలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

నల్లగొండలో నవంబరు 1 వ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఘనంగా జరిపారు. జిల్లా కలెక్టరు ఎల్. బుల్లయ్య యీ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. దినోత్సవం సందర్భంగా నిర్వహించబడిన ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలలో నెగ్గిన విజేతలకు బహుమతులు పంచి పెట్టారు

వరంగల్లులో మంచినీటి పథకాలు

వరంగల్లు జిల్లా కలెక్టరు శ్రీ కె. మాధవరావు నవంబరు 13 వ తేదీన వరంగల్లు పట్టణంలో పర్యటించి మంచినీటి సరఫరా మెరుగుపరచడానికి చేపట్టిన పనుల్ని పరిశీలించారు. వీరివెంట స్థానిక పాత్రికేయులు, అధికార్లు వున్నారు. వర్షాలు లేకపోవడం వల్ల యిక్కడ మంచినీటికి తీవ్రమైన కొరత ఏర్పడింది.

జిల్లా పరిపాలనా యంత్రాంగం రూ. 16 లక్షల ఖర్చుతో ఒక పథకాన్ని చేపట్టింది. దీని ప్రకారం 4 అంగుళాల గొట్టపు బావులు 120, 6 అంగుళాల గొట్టపు బావులు 16, లను మామూలు బావులు 11 వరంగల్లు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో త్రవ్వుతున్నారు

కరీంనగర్‌లో సంక్షేమ పథకాల సమీక్ష

గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ కె. భీమ్‌రావ్ నవంబరు 14 వ తేదీన కరీంనగర్‌ను సందర్శించి గిరిజన సంక్షేమం, సాంఘిక సంక్షేమం శాఖల క్రింద చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరు తెన్నులను గురించి అధికారులతోనూ, అనధికారులతోనూ చర్చలు జరిపారు

జిల్లాలో కరవు పరిస్థితులను ఎదుర్కొనడానికి చేపట్టిన పనులను గురించి జిల్లా కలెక్టరు శ్రీ వి. కె. శ్రీనివాసన్ మంత్రికి తెలియజేశారు. సామూహిక బావుల పథకం క్రింద గిరిజనులకు నిమిత్తం 400 బావులను త్రవ్వే పని చేపట్టబడిందని కలెక్టరు మంత్రికి తెలియజేశారు. ఈ జిల్లాలోని పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడానికి చర్యలు తీసుకోబడ్డాయని కూడా కలెక్టరు తెలియజేశారు.

నల్గొండ జిల్లాలో భూసార పరిరక్షణ పథకాలు

నల్గొండ జిల్లాలో చాలామంది సన్నకారు రైతులు, మధ్యరకం రైతులు ఎక్కువగా మెట్ట సేద్యం మీదనే ఆధారపడి వున్నారు. ఇప్పుడు కరువు పరిస్థితులు ఏర్పడడంవల్ల, నేలలో వున్న తడిని సాధ్యమైనంత ఎక్కువగా నిలవచేసి భూసారాన్ని పరిరక్షించి, తద్వారా దిగుబడిని పెంచడానికి భూసార పరిరక్షణ పనులు చేపట్టబడ్డాయి.

శ్రీయుతులు టి. ప్రభాకరరెడ్డి, నరసింహారెడ్డి, జనార్దన రెడ్డి వంటి కొందరు అభ్యుదయ కర్షకులు వ్యవసాయశాఖ వారిని యీ పథకం జిల్లా అంతటా విస్తరింపజేయాలని కోరారు. ప్రస్తుతం నల్గొండ తాలూకాలోని రసూల్‌పూర్ గ్రామంలోనూ, రామన్నపేట తాలూకాలోని వాడ గ్రామంలోనూ రెండు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.

వరదబాధితులకు ఆర్థిక సహాయం

తూర్పు గోదావరిజిల్లాలో మొన్నటి వరదల వల్ల యిళ్ళు దెబ్బతిన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసే నిమిత్తం రూ. 1,88,450 లు మంజూరు చేయబడినట్లు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు సయ్యద్ హైదర్ రజా తెలియజేశారు. కాకినాడ, పెద్దాపురం, తుని, అమలాపురం, రాజమండ్రి, పిఠాపురం తాలూకాలలో మొత్తం 3,769 యిళ్ళు దెబ్బతిన్నట్లు కలెక్టరు తెలియజేశారు. దెబ్బతిన్న యిళ్ళను తిరిగి మరమ్మతు చేసుకొనడానికి ఒక్కొక్క యింటికి రూ. 50 లు చొప్పున మంజూరు చేయబడింది.

డ్రైడాక్ ప్రాజెక్టు పనికి ప్రారంభోత్సవం

నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్. ఎమ్. నందా నవంబరు 10వ తేదీన విశాఖపట్టణంలో డ్రైడాక్ ప్రాజెక్టు పనికి ప్రారంభోత్సవం చేశారు. దీనికి రూ. 10.29 కోట్లు ఖర్చవుతుందని అంచనా. 1976 నాటికి దీని నిర్మాణం పూర్తికాగలదు. ఇదే మనదేశంలోకెల్లా పెద్ద డ్రైడాక్. ఈ డ్రైడాక్ నిర్మాణం పూర్తిగా మన సాంకేతిక వేత్తలు, ఇంజనీర్ల సహాయంతోనే జరుగుతుంది. 80 వేల డి డబ్ల్యు. టి బరువు ఓడలు మరమ్మతులు చేయడానికి యిక్కడ వీలవుతుంది.

కడప జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు

కడప జిల్లా కలెక్టరు శ్రీ వి చంద్రమౌళి నవంబరు 10 వ తేదీన పత్రికల వారితో మాట్లాడుతూ ఇటీవలి వర్షాలవల్ల జిల్లాలోని చాలా ప్రాంతాల్లో నీటి ఎద్దడి కొంత తగ్గిందని పేర్కొన్నారు. వర్తమాన ఆర్థిక సంవత్సరాంతం వరకు వ్యవసాయ కూలీలకు పనులు దొరికే అవకాశాలు అంతగా లేవని, అందువల్ల 1973 ఖరీఫ్ పంటకాలం ప్రారంభం అయ్యేవరకు కరువు నివారణ పథకాలను అమలు పరచవలసిన అవసరం వున్నదని తెలియ చేశారు. ఈ జిల్లాలో 600 గొట్టపుబావులను 100 సేద్యపు నీటి బావులను త్రవ్వడం జరిగిందని చెప్పారు. మరో 400 సేద్యపు నీటిబావుల్ని త్రవ్వడం జరుగుతున్నట్టు కూడా పేర్కొన్నారు.

జడ్చర్లలో సబ్ ట్రెజరీ

ఆర్థిక శాఖామంత్రి శ్రీ అనగాని భగవంతరావు నవంబరు 6 వ తేదీన జడ్చర్లలో సబ్ ట్రెజరీకి ప్రారంభోత్సవం చేశారు. ట్రెజరీ కార్యాలయాలు ప్రజలకు మరింత ఎక్కువగా తోడ్పడేందుకూ, కాలయాపన జరుగకుండా చర్యలు తీసుకోవడానికీ: బ్యాంకులలో మాదిరిగా శీఘ్రంగా పనులు జరిగేందుకు మార్గాలు తెలుసుకోవడానికి జిల్లా ట్రెజరీ ఆఫీసర్లు, అకౌంట్సు ఆఫీసర్లతో రాష్ట్ర స్థాయిలో ఒకసమావేశాన్ని డిసెంబరులో గాని జనవరిలో గాని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలియజేశారు

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు శ్రీ అసదుల్లా సయీద్ యీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ జిల్లాలో అనేక కరువు సహాయక పనులు చేపట్టడం జరిగిందనీ: బావులను లోతు చేసే పనులను సైతం చేపట్టారని, ఇక్కడ అమలు పరచే సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు కోరారు

సుల్తాన్‌పూర్‌లో హరిజన కాలనీ

పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ టి హయగ్రీవాచారి అక్టోబరు 30వ తేదీన మెదక్ జిల్లా ఆంధోల్ తాలూకా సుల్తాన్‌పూర్ గ్రామంలో హరిజన కాలనీకి శంకుస్థాపన చేస్తూ హరిజనులు, తదితర వెనుకబడిన కులాల ప్రజల జీవన పరిస్థితులను మెరుగు పరచడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తున్నదని పేర్కొన్నారు. బీద ప్రజల స్థితిగతులను మెరుగు పరచడానికి ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

గంగలూరు గ్రామానికి విద్యుచ్ఛక్తి

పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి అక్టోబరు 30వ తేదీన మెదక్ జిల్లా, ఆంధోల్ తాలూకాలోగల గంగలూరు గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు మీటనొక్కి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుచ్ఛక్తిని వ్యవసాయ పనులకు ఉపయోగించి ఉత్పత్తులను పెంచాలనీ, కుటీర పరిశ్రమలకు కూడా దీనిని ఉపయోగించాలనీ కోరారు.


ఈ సంచికలోని రచయితలు

శ్రీయుతులు............

పి. వి. నరసింహారావు, ముఖ్యమంత్రి
స్వామీ సత్యప్రకాశ్ ఉదాసీన్
బులుసు రాధాకృష్ణమూర్తి, గాంధీనగర్, కాకినాడ
సోమంచి యజ్ఞన్న శాస్త్రి, బొంబాయి
కర్లపాలెం కుటుంబశాస్త్రి, రామచంద్రపురం, హైదరాబాదు 32

కీ. శే. శనివారపు సుబ్బారావు, కాకినాడ
బెల్లంకొండ చంద్రమౌళి శాస్త్రి, వేంసూరు, ఖమ్మంజిల్లా
పి. రాజగోపాల నాయుడు, ఎం. ఎల్. సి. చిత్తూరు
ఎస్. నాగభూషణం, బి. ఎ., పి. ఆర్. ఒ., పెద్దాపురం
ఇల్లెందుల సరస్వతీదేవి, న్యూ నల్లకుంట, హైదరాబాదు
ముదిగొండ వీరభద్రమూర్తి, హైదరాబాదు
కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, ఆదర్శనగర్, హైదరాబాదు

పొగాకు కొనుగోలు మాత్రమే మా లక్ష్యమైనప్పుడు



పొగాకు కొనటం, అమ్మటం మా వ్యాపారం. కాని కొత్త ప్రదేశాలను పొగాకు పంట క్రిందకు తీసుకురావటానికి సహాయపడాము దేనికి? పొగాకు పరిశ్రమ అభివృద్ధికోసమై వేసిన దీర్ఘకాల పథకాలు అమలుపర్చుటకోసం భవిష్యత్తును గూర్చి ఆలోచించటం మా ప్రధాన కర్తవ్యంగా భావిస్తాము. నాగార్జునసాగర్ ఆనకట్టవలన ఆంధ్ర ప్రదేశ్‌లో పొగాకు పండిస్తున్న భూములలో కొంత భాగం యిక నీరుపెట్టి పండించే ఆహార ధాన్యాల పరము అవుతుంది. ఈ లోటును పూర్తి చేయటానికి పొగాకు పండించే యితర ప్రదేశాలను అన్వేషించాలి. విదేశీయ ఖాతాదారుల అభిరుచులలో యీ లోపల వచ్చిన మార్పుల దృష్ట్యా, వేరే రకమైన భూములలోను, వాతావరణ పరిస్థితులలోను పొగాకు పండించవలసి వస్తుంది. కొత్త ప్రదేశాలలో విస్తరణ చేస్తూ, సరికొత్త వ్యవసాయిక పద్ధతులను యీ పొగాకు పండించుటకై ప్రవేశపెట్టాలి. రైతులకు కొత్తదైన యీ పంటను పండించటం కోసం శిక్షణ యివ్వవలసి ఉంటుంది. ఈ ఎత్తులో జరిగే అభివృద్ధి పథకం కోసం ఎంతో మంది కర్మచారులు కావాలి. వీరు, హున్సూరులో మేము నిర్వహించే విద్యాలయములో తయారౌతారు. మేము యిప్పటిదాకా సాధించినది ఏమిటి? ఆంధ్ర ప్రదేశ్‌లోని తూర్పు, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాలలోను, మైసూరులో కొన్ని ప్రాంతములలోను సాధించగలిగినవి గణనీయమైనవి. ఎగుమతి చేయబడు రెండు రకాలు—ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా పొగాకు, వైటు బర్లీ, మరియు నాటు పొగాకు మేము అభివృద్ధి చేసిన రకాలలో ఉన్నాయి. సమస్యలను మొదలంట పరిశోధించువారు ఒకరు కావాలి మరి.

కొత్త ప్రదేశాలలో పొగాకు పండించటానికి మేము ఎందుకు ప్రోత్సహిస్తున్నాము?

ఐ ఎల్ టి డి

ఇండియన్
లీఫ్ టొబాకో
డెవలప్‌మెంట్
కంపెనీ లిమిటెడ్

ఐ ఎల్ టి డి—పొగాకు శాస్త్రీయ వ్యవసాయిక పద్ధతులకు మూలాధారము.

U-IL-C-9 TEL

PRINED BY THE DIRECTOR OF PRINTING. GOVT. OF ANDHRA PRADESH. AT THE GOVT. CENTRAL PRESS HYDERABAD
PUBLISHED BY THE DIRECTOR OF INFORMATION. PUBLIC RELATIONS ANDTOURISM ANDHRA PRADESH. HYDERBADA

స్వీయ చరిత్ర ఆధారంగా - బుజ్జాయి



Reg. No. H. 133

